

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 249 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం,డిసెంబర్, 11, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## అదానీ వ్యవహారంపై...
# చర్చ జరపాల్సిందే
## ఉభయ సభల్లో కాంగ్రెస్ ఎంపీల పట్టు...

### పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్ఠంభన

- ఉభయసభలు నేటికి వాయిదా
- విపక్షాల తీరుపై స్పీకర్ ఓంబిర్లా అసహనం
- రాజ్యసభలో ఛైర్మన్‌పై ఇండియా కూటమి అవిశ్వాసం
- పార్లమెంట్ సమావేశాలు మళ్లీ వాయిదా...



*న్యూఢిల్లీ,డిసెంబర్ 10: పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వాయిదాల పర్వం కొనసాగుతోం ది. నిన్న వాయిదా పడిన ఉభయ సభలు మంగ ళవారం తిరిగి ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. అయితే.. సభ ప్రారంభమైన నిమిషాల వ్యవధిలోనే లోక్‌సభ, రాజ్యసభ వాయి దా పడ్డాయి. అదానీ వ్యవహారంపై ప్రతిపక్ష ఎంపీల ఆందోళనతో ఉభయ సభలు మధ్యాహ్నం 12వర కు వాయిదా పడ్డాయి. మరోవైపు సమావేశాల ప్రాంభానికి ముందు కాంగ్రెస్ ఎంపీలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన పార్లమెంట్ అనెక్స్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో భేటీ అయ్యారు.*

సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. తమ పై వివక్షా వైఖరిని ప్రదర్శిస్తున్న రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు యోచిస్తున్నాయి. సంబం ధించినతీర్మానంపై 50మందిప్రతిపక్ష ఎంపీలుసం తకం చేసినట్టుఆవర్గాలు సోమవారం తెలిపాయి. రాజ్య సభ నుంచితాము తరచు వాకౌట్‌చేయాల్సిన పరిస్థితికి చైర్మ న్ ధన్‌ఖడ్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలుఆరో పిస్తు న్నారు. తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు చైర్మన్ తగినంత సమయాన్ని కేటాయించడం లేదని వారు భావిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి.

రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ పై అవిశ్వాస తీర్మా నానికి విపక్ష 'ఇండియా' కూటమి నోటీసు ఇవ్వడంపై కేంద్రపార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజి జుస్పందించారు. ఎన్డీయేకు రాజ్యసభలో అవసర మైన మెజారిటీ ఉందని చెప్పారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖ డ్‌ను తొలగించేందుకు విపక్షాలు నోటీసు ఇవ్వడం అ త్యంత దురదృష్టకరమని అన్నారు.

ధన్‌ఖడ్ పనితీరుకు కేంద్రం గర్విస్తోందన్నారు. రాజ్యసభ చైర్మన్‌గా ఉన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ వృత్తిపరంగా పూర్తినిబద్ధత, నిష్పా క్షితకలిగిన వ్యక్తి అని మీడియాతో మాట్లాడుతూ రిజిజు చెప్పారు. "కాంగ్రెస్ సహా సుమారు 60మంది సభ్యులు ఉపరాష్ట్రపతికి వ్యతిరేకంగా రాజ్యస భలోనోటీసు ఇచ్చారు. సభాధ్యక్షుని తప్పనిసరిగా గౌరవి ంచాల్సి ఉంటుంది. జగ్‌దీప్ ధన్‌ఖడ్‌ను మేము ఎంతగా నో గౌరవిస్తాం. ఉపాధ్యక్షుడికి వ్యతిరేకంగా 60 మంది ఎంపీలు నోటీసు ఇవ్వడం గర్హనీయం" అనిఅన్నారు. అయితే, తమచర్య పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి బలమైన సందేశం ఇచ్చినట్టుఅవుతుందని విపక్షసభ్యులు అంటున్నారు. కాం గ్రెస్‌తో సహాఆర్జేడీ, టీఎంసీ,సీపీఐ, సీపీఎం,జేఎంఎం, ఆప్,డీఎంకే,సమాజ్‌వాదీ పార్టీలకుచెం దిన60మందివి పక్ష ఎంపీలుఅవిశ్వాసతీర్మానం నోటీసు పై సంతకాలు చేసిదానిని రాజ్యసభ సెక్రటరీజనరల్ పీసీ మోదీకి మంగళవారంనాడు అందజేశారు.

### పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం..



న్యూఢిల్లీ,డిసెంబర్ 10: రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవే శపెట్టాయి. ఎగువ సభలో చైర్మన్ వ్యవహరిస్తున్న తీరు ఏకపక్షంగా ఉంటోందని ఎంపీలు ఆరోపి స్తున్న విషయం తెలిసిందే. రాజ్యసభ నుంచి తా ముతరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మ న్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆ రోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారంఉ దయం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానంప్రవేశపె ట్టా రు. ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే,ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎం పీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యస భ సెక్రటేరియట్‌కు సమర్పించారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి.రాజ్యసభలో ప్రతిపక్ష నాయ కు డుమాట్లాడేందుకు లేచి నిలబడినపుడుచైర్మ న్‌ఆ యనకు అవకాశం ఇవ్వాలని, కానికాంగ్రెస్ అధ్య క్షుడు,సభలోప్రతిపక్ష నాయకుడు మల్లికా ర్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్షఎంపీలు వాదిస్తు న్నారు.పా ర్లమెంటరీ నిబంధనలు,సాంప్రదాయా లప్రకారం సభ నడవాలని,కాని తాము ఫిర్యాదుచేసిన ప్రతిసా రి తమనుఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేం దుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నా రే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతి పక్ష నాయకుడు ఒకరు తెలిపారు.

### సైబర్ నేరాలు,డీప్ ఫేక్ పట్ల అప్రమత్తంగా ఉండాలి
#### - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



న్యూఢిల్లీ, డిసెంబర్, 10 :
సైబర్ నేరాలు,డీప్‌ఫేక్‌పట్ల అప్రమత్తంగా ఉండాల ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. 'మానవ హ క్కుల దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన కార్య క్రమంలో రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సవాళ్లు పొంచిఉన్నాయని చెప్పుకొ చ్చారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ త్వరగా వ్యాప్తి చెందుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలు,డీప్ ఫేక్, ప్రజల గోప్యతకు భంగం వంటి విషయాలు మనకు కొత్త ముప్పుగా మారా యన్నారు. వీటిని నివారించాలంటే ప్రజల హక్కుల ను, గౌరవాన్ని కాపాడే డిజిటల్ వాతావరణాన్ని కల్పి ంచడం చాలా ముఖ్యమని అన్నారు. భారత్ అభి వృద్ధి చెందిన దేశాల సరసన నిలిచేందుకు తీవ్రం గాకృషి చేస్తోందని అన్నారు. సైబర్ నేరాలతో పా టు వాతావరణంలో వచ్చే వివిధ రకాల మార్పులను ఎదుర్కొంటోందని ముర్ముఅన్నారు.

### తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష



హైదరాబాద్,డిసెంబర్,10,తెలంగాణ పత్రిక : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల పాటు తెలం గాణలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర రాష్ట్ర పతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సచివాలయంలో సమీక్షించా రు. పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముర్ము ఈ నెల 17 నుంచి (21 వరకు) ఐదు రోజుల పాటు తెలం గాణలో పర్యటించనున్నారని ఈ మేరకు హైదరా బాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ఆయన చేస్తారని సిఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, తగు రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని సిఎస్ ఆదేశిం చారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించా లని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని సిఎస్ సూచించారు.

### తాండూరు గిరిజన పాఠశాలలో
# ఫుడ్ పాయిజన్..
## 15 మంది విద్యార్థులకు అస్వస్థత..!



**హైదరాబాద్,డిసెంబర్,10,తెలంగాణ పత్రిక :** వికారాబాద్ జిల్లా తాండూరు గురుకుల పాఠశాల హాస్టల్‌లో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. క లుషిత ఆహారం తినడంతో దాదాపు 15 మంది వ రకు అస్వస్థతకు గురవగా.. వారిని వెంటనే ఆసుప త్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన సోమవారం రాత్రి జరిగినట్లు తెలుస్తున్నది. తాండూరు టౌన్‌లోని సాయిపూర్‌లో బాలిక గురు కుల హాస్టల్ కొనసాగుతున్నది. అయితే,గత కొద్ది రోజు లుగా వసతిగృహంలో అందిస్తున్న భోజనం నాణ్యత సరిగా లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అన్నంలో పురుగులు వస్తున్నాయని.. మెత్తగాఉం డడంతో పాటు నీళ్ల చారు వడ్డిస్తున్నారన్నారు. ఈనె ల9నరాత్రి భోజనం తిన్న 15 మందివిద్యార్థులు అ స్వస్థతకు గురయ్యారు. ఘటన తర్వాత తాండూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల గత కొంతకాలంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తిని విద్యా ర్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

### 'అఫ్స్పా' చట్టాన్ని రద్దు చేయాలి..
# మణిపూర్‌లో భారీ ర్యాలీ




**న్యూఢిల్లీ,డిసెంబర్ 10:**సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టంని రద్దు చేయాలని కోరుతూ మణిపూర్ రాజధాని ఇంఫాలలో ప్రజలు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంఫాల్ వెస్ట్‌లోని థౌ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఐదు కిలోమీటర్ల మేర కొనసాగి ఖుమాన్ లంపాక్ స్టేడియం వద్ద ముగిసింది. వేలాది మంది ప్రజలు ఈ కార్యక్రమానికి హాజర య్యారు. మణిపూర్‌ని నాశనం చేయొద్దని రాష్ట్రంలో అఫ్స్పాను తొలగించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఆల్ మణిపూర్ యునైటెడ్ క్లబ్స్ ఆర్గనైజేషన్, పొయిరే లిమరోల్ మీరా పైబీ అపుంబ మణిపూర్, ఆల్ మణి పూర్ ఉమెన్స్ వాలంటరీ అసోసియే షన్, హ్యూ మన్ రైట్స్ కమిటీ, మణి పూర్ స్టూడెంట్స్ ఫెడరేషన్ సంయు క్తంగా ఈ ర్యాలీ నిర్వహించాయి. అఫ్స్పా చట్టాన్ని వెంటనే తొలగించాలని లేదంటే ఆందో ళనలు ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ ఇంటర్నెట్ సేవలపై నిషేధాన్ని ఎత్తేసిన మరుసటి రోజే నిరసన చెలరే గడంతో ఆందోళన నెలకొంది. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జర గకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇంఫాల్‌లో భారీగా బలగాలను మోహరించారు. 'మేము అఫ్స్పాకి వ్యతిరేకం. కుకీ మిలిటెంట్లు ఆరుగురు అమాయక మహిళలు, పిల్లలను చంపడాన్ని ఖండిస్తున్నాం' అని ఓ నిరసనకారుడు తెలిపారు.

### ఆర్టీసీ బస్సులో భారీగా
# డ్రగ్స్ లభ్యం...




*హైదరాబాద్,డిసెంబర్,10, తెలంగాణ పత్రిక : మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. 600 గ్రాముల డ్రగ్స్‌తో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ స్వాధీనం చేసుకొని.. నిందితుడిని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా.. డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులుఉక్కుపాదం మోపుతు న్నారు. డ్రగ్స్‌ను పూర్తిస్థాయిలో కట్టడి చేసేం దుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అంతే కాదు రాష్ట్రంలో డ్రగ్స్ మాటే వినపడొద్దని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాటలను పోలీ సులు సీరియస్‌గా తీసుకున్నారు. అందుకే నిత్యం అప్రమత్తంగా ఉంటూ డ్రగ్స్‌పై ఉక్కుపా దం మోపుతున్నారు. అంతేకాదు.. డ్రగ్స్ కట్టడి కోసం ప్రభుత్వం నార్కోటిక్ బ్యూరోని ఏర్పా టు చేసింది. దీనికి డీజీ స్థాయి అధికా రుల ను నియమించింది. పెద్ద ఎత్తున నిధుల తో పాటు సిబ్బందిని కేటాయించింది.*



## రూ.10 లక్షల జీవిత బీమా..
## కూతురి పెళ్లికి రూ. లక్ష సాయం
### - ఆటో డ్రైవర్లపై కేజ్రీవాల్ వరాల జల్లు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 10:** త్వరలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలుజరగనున్నాయి. ఇలాంటి సమయంలోనే అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఇప్పటికే రెండు విడతల్లో 31మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా..

ఇప్పుడు ఆటోడ్రైవ ర్లపై హామీల వర్షం కురిపించింది. ఓ ఆటో డ్రైవర్ నివాసంలో భోజనానికి వెళ్లిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆ తర్వాత ఆటో డ్రైవర్లకు వరాల జల్లు కురిపించారు. వారి కోసం ఐదు హామీలు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్ కూతురి పెళ్లికి రూ.లక్ష సాయం ఇస్తామని తెలిపారు.

### ఉస్మానియా ఆసుపత్రి వద్ద
# ఉద్రిక్తత
## గాయపడ్డ ఆశా వర్కర్‌ను పరామర్శించిన కేటీఆర్..

**హైదరాబాద్,డిసెంబర్,10,తెలంగాణ పత్రిక :** కోఠి డీఎంఈ ఆఫీస్ ముందు నిరసనలో నిన్న గాయపడిన ఆశా వర్కర్లను బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఉస్మాని యాఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆశా వర్క ర్‌ను మంగళవారం బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, సబితా ఇంద్రా రెడ్డి, జగదీష్ రెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పలువురు నేతలు పరామ ర్శించారు.ఆశా వర్కర్‌కు కేటీఆర్ భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని, ఆశ వర్కర్ల తరఫున కొట్లాడుతానని ధైర్యం చెప్పా రు.బీఆర్ఎస్ నేతలు ఉస్మానియా ఆసుపత్రికి రావడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కేటీఆర్ తో పాటు కొంతమందిని మాత్రమే ఆసుపత్రి లోపలికి పోలీసులు అనుమతించడం తో బీఆర్ఎస్ శ్రేణులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు.పోలీస్ జులుం నశించాలి అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. మరోవైపు అదే సమయంలో అక్కడికి వచ్చిన ఆశా వర్కర్లను ఉస్మానియా ఆసుపత్రి లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ ఘర్షణలో అస్వస్థతకు గురై మరో మహిళా ఆశా వర్కర్ స్పృహతప్పి పడిపోయింది.



### ఆశా వర్కర్లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా
#### పోలీసులకు కేటీఆర్ వార్నింగ్

తమ ఉద్యోగ భద్రత, వేతనాలు పెంచాలని ఆశా వర్కర్లు అడిగారని అన్నారు. ఎన్నికల. సమయం లో ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.నిన్న నిరసన చేస్తే ఆశా వర్కర్లపై దాడి చేశారని అన్నారు. మగ పోలీసులు మహిళలను కొట్టారని తెలిపారు. ఏసీపీ ఇగో దెబ్బతిందో ఏంటో తెలియ దన్నారు. హెూంశాఖ కూడా సీఎం రేవంత్‌రెడ్డి చేతిలోనే ఉందని అన్నారు.

## క్రీడాకారులు అత్యుత్తమ క్రీడా ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదగాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):** క్రీడాకారులు పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం సిఎం కప్-2024 పోటీలలో భాగంగా జిల్లాలోని నస్పూర్ మండలంలో గల ప్రాణహిత స్టేడియంలో నిర్వహించిన మున్సిపల్ స్థాయి క్రీడా పోటీలకు జిల్లా యువజన క్రీడా అధికారికీర్తి రాజ్వీరు, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఎల్ వి సూర్యనారాయణ లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య,క్రీడా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్రీడల కోటా క్రింద అన్ని ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడం జరుగుతుందని తెలిపారు. సిఎం కప్ పోటీలలో భాగంగా ఈ నెల 7, 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి ఈనెల 12వ తేదీ వరకు జరుగనున్న మండల, మున్సిపాలిటీల స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈపోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 16నుండి21వ తేదీ వరకు జరుగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని,రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన అందించిన వారికి తగు శిక్షణ అందించి అంతర్రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం జరుగుతుందని, క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనతో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అధికారులు, పిఈటిలు,పిడిలు,సీనియర్ క్రీడాకారులతో ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో కృషి చేసి క్రీడాపోటీలు సమర్థవంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని, చేసే పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, కలిసి పని చేయడం, స్నేహభావం,గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవడం తెలుస్తుందని తెలిపారు. యువత మాదక ద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు లోను కాకుండా పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్, నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్, చైర్పర్సన్ వేణు, మండల విద్యాధికారి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ జిల్లాప్రతినిధి: డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాములలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు) భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టర్ ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు భద్రత ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల భద్రత నిర్వహణకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూముల భద్రత చర్యలలో భాగంగా ఏర్పాటు చేసినసీసీ కెమెరాల పనితీరునుకలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. భద్రపరిచిన ఈవీఎంలను గురించిన వివరాలను కలెక్టర్ అడిగి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత చర్యలు పటిష్టంగా ఉండాలని, నిరంతరం సీసీ కెమెరాలు నిఘాలో పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి

### - మేకపోతుల వెంకటరమణ, కెజికెఎస్‌రాష్ట్ర అధ్యక్షులు




**కేసముద్రంప్రతినిధి, డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక):** వృత్తిలో ప్రమాదాలు నివారణకు కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతులవెంకటరమణ అన్నారు. జిల్లాఅధ్యక్షులు యమగాని వెంకన్న అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో మంగళవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా వారు హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును జూలై 14వ తేదీన లస్కర్ గూడలోగీతకార్మికులతో సభ నిర్వహించి విడుదల చేశారన్నారు. ఈ ఐదు నెలల కాలంలో పదివేల మందికి మాత్రమే ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి ఈ రక్షణ కవచం పంపిణీ చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 50 వేల మంది ఉన్నారు. సభ్యత్వం లేకుండావృత్తి చేసే వాళ్ళు కూడా పెద్దసంఖ్యలో ఉన్నారు.
కొన్ని గ్రామాలవారికి ఇంకా రాలేదు. వచ్చిన గ్రామాలలో రెండుమూడు మాత్రమే ఇచ్చారు. మిగతా వాళ్లంతా ఎప్పుడు ఇస్తారా అని ఎదురుచూస్తున్నా రన్నారన్నారు. పెండింగ్ ఎక్స్ గ్రేషియా7కోట్ల 90లక్షలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరాప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8కోట్ల బడ్జెట్ కేటాయించింది. బిల్డింగ్‌నిర్మాణం పూర్తయింది. అందుకు సంబంధించిన మిషనరీ ఏర్పాటు చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు పడావు పడి ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే దీన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో ఉన్నగీత కార్మికులందరికీ సభ్యత్వం,పెన్షన్,సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని అన్నారు.
ఇటీవల జరిగిన మహబూబాబాద్ జిల్లా సదస్సును జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈసమావేశంలో... గునిగంటి మోహన్ మోడంవెంకటేశ్వర్లు బబ్బురి ఉప్పలయ్య పానుగంటి వీరస్వామి మొగుళ్ళ యాకన్నా శీలంసత్యనారాయణ రెడ్డి మల్ల శ్రీనివాస్ గుదే వెంకన్న గునగంటి మల్లయ్య ఆనపురం రవికొయ్యడి యాకన్న గిరగానిశ్రీనివాస్ దోమటి సోమయ్య ముంజల వీరస్వామి రాగిపెల్లి వెంకటేశ్వర్లు గుర్తురు రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి



**నస్పూర్,డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎరుకల కులస్తుల జాతి మొత్తం అభివృద్ధికి నోచుకోకుండా సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలని జిల్లా అధ్యక్షులు ఉండ్రాల ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెంసారం తిరుపతి ఆధ్వర్యంలో వచ్చే మంగళవారంహైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగే రాష్ట్ర ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని కరపత్రం విడుదల చేశారు. తెలంగాణలో ఉన్నఎరుకల కులస్తులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని, పందుల పెంపకందారుల కోసం ఐదు గుంటల స్థలం కేటాయించాలని కోరారు. అదేవిధంగా బ్యాంకులతో సంబంధం లేకుండా ఎరుకల కులస్తులకు రూ.10 లక్షల రుణాలను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాదులో జరిగే సభలో ఎరుకల కులస్తుల సమస్యలపై చర్చించి తీర్మానించడం జరుగుతుందని, కావున తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ప్రతినిధులు జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చి హైదరాబాద్‌లో జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా నాయకులు, మహిళలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వజన హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం లభిస్తుంది

### ఉస్మానియా జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్

### కాలం చెల్లిన చీకటి చట్టాలను రద్దు చేయాలి

### హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజీ



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 10 : సర్వజన హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం లభిస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్ మరియు హైకోర్టు న్యాయవాదిఇస్లావత్ బాలాజీ నాయక్‌లు పేర్కొన్నారు. డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు హుజూర్నగర్ లో ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధారా మనోహర్ అధ్యక్షతన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమగాని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మనిషి మనిషిగాజీవించడానికి హక్కులు అత్యవసరం కానీ అవిఅనేక సందర్భాలలో ఉల్లంఘనలకు గురవుతున్నాయనీ,కులం ఆధారంగా మనుషులపై వివక్షత చూపడం భారతదేశంలో అనేక దశాబ్దాలుగా కొనసాగిందన్నారు. బాలికలు, స్త్రీలు మరియు వృద్ధులపై హింస పెరుగుతుందని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో పేర్కొనడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటీవల జైల్లో కూడా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన వారిని మరుగుదొడ్లు శుభ్రం చేయించడం మరియు నీటి ట్యాంకులను కడిగించడంవంటి విషయాలను భారత సర్వోన్నత న్యాయస్థానం కూడా తప్పు పట్టిందన్నారు. కాలం చెల్లిన చీకటి చట్టాలను, సెక్షన్లను రద్దు చేయాలని,భారత్ లో మానవ హక్కుల కమిషన్ ను మరింత బలోపేతం చేయాలనీ అంతేకా కుండా అన్ని విషయాలలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి ప్రజాస్వామిక వాతావరణాన్ని ఏర్పరచినప్పుడే మానవ హక్కులు రక్షించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం మండల అధ్యక్షుడు పందిరి ఎల్లారెడ్డి, సామాజిక కార్యకర్త లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్‌ల సమస్యల పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



**వీర్నపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 10:** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం ఆశ వర్కర్ల సమస్యల కోసం చలో హైదరాబాద్‌కు వెళ్తున్న జిల్లా ఆశ వర్కర్స్ అక్రమ అరెస్టు ఖండిస్తూ మండలంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఆశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 18వేల ఫిక్స్ వేతన ఇవ్వాలని నూతన తెలంగాణ తల్లి ఆవిష్కరణ చేసిన రోజేకోటిలో ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లుగా పని చేస్తున్న తల్లులపై దాడి చేయడానికి ఖండించమన్నారు ఆశ వర్కర్స్‌కు మద్దతుగా సిపిఎం మద్దతు ఆశసమస్యల పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తాం అని అన్నారు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ రిమాండ్ తరలింపు.

## పేద ప్రజల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి

### మండల కేంద్రంలో ప్రారంభమైన ధర్మసమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు..




**చిగురుమామిడి,డిసెంబర్10 (తెలంగాణ పత్రిక):** పేద ప్రజల న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.విద్య వైద్య ఉపాధి ఇల్లు భూమి డిమాండ్ల సాధనకై ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబిసి పేద ప్రజలందరికీ విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి డిమాండ్ల సాధనకై గత నెల నవంబర్ 20 తారీకు నాడు చిగురుమామిడి తహసిల్దార్ కి వినతిపత్రం అందించామని అన్నారు.రోజులు గడుస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదన్నారు.స్పందన రాని కారణంగా నిరాహార దీక్షలు చేపట్టినట్టు తెలిపారు.ప్రతి గ్రామంలో అత్యధిక సౌకర్యాలతో స్కూలు కాలేజీ, ఆస్పత్రి నిర్మించాలి.యువతకు ఉపాధి కల్పించాలి.అర్హులైన వారందరికీ నీటి వస్తున్న ఎకరం భూమి ఇవ్వాలి.200 గజాల్లో నాలుగు గదుల ఇల్లు నిర్మించాలి.ఈ ఐదుడిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించేంతవరకు ప్రజల్ని చేస్తూ పోరాటం చేస్తామని తెలిపారు.రిలే నిరాహార దీక్షలకు నాయి బ్రాహ్మణ సంఘం మండల కోశాధికారి నీలికొండ బిక్షపతి,పలువురు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాళ్ల నరేష్,చిగురుమామిడి మండలం నాయకులు జిల్లాల నవీన్,జిల్లాల సురేష్,ఏనగందుల అనిల్ కుమార్, మాతంగి అనిల్,మేకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల నుండి విడుదలయ్యే బూడిదను నివారించాలి

### విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర వ్యవస్థాపకురాలు చికూరి లీలావతి



**తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 10:** హుజునగర్ నియోజకవర్గ కేంద్రంలో రైస్ మిల్లులు నుండి విడుదలయ్యే బూడిద వలన రోడ్డు మీద ప్రయాణించే ప్రయాణికులకు కళ్ళలో బూడిదపడి బైకుల మీద వెళ్లే వారికి కనపడక ప్రమాదాల గురయ్యే అవకాశం ఉందని త్వరగాకళ్ళు కరాబ్ అయ్యే అవకాశం ఉందని రైస్ మిల్లు వాళ్ళ స్వార్థం కోసం పబ్లిక్ ఆరోగ్యంనీ విస్మరిస్తున్నారు.పక్కనే బీసీ హాస్టల్ కూడా ఉంది.ప్రతి రోజు బూడిద వ్యర్థమైన వాసన రావడంతో వాళ్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని కాలుష్యన్న ఢిల్లీ లాగా భవిష్యత్తులో హుజూర్నగర్ కూడా అలాంటి పరిస్థితి వచ్చే విధంగా ఉందని రైతులు ఒడ్లు కొనాలంటే ఒక రోజులో సిండికేట్ అయి రేటు తగ్గించే వారు పబ్లిక్ ఆరోగ్యన్ని పట్టించుకోవట్లేదు. రైస్ మిల్లర్లకి బూడిద రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు చీకురి లీలావతి డిమాండ్ చేశారు.

## సర్పంచ్ దివంగత కొర్ల సంగారెడ్డి కూతురు అంత్యక్రియల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్





**బాన్సువాడ ఆర్‌సి,డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మాజీ సర్పంచ్ దివంగత కొర్ల సంగారెడ్డి కూతురు శ్రీమతి కంచర్ల లక్ష్మి,మనుమడు కంచర్ల అక్షయ్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్రఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,పోచారంసురేందర్ రెడ్డిఈనెల 8వ తేదీన బిక్నూర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బాన్సువాడ మాజీ సర్పంచ్ దివంగత కొర్లసంగారెడ్డి కూతురు శ్రీమతి కంచర్ల లక్ష్మి,మనవడు కంచర్ల అక్షయ్ రెడ్డి మరణించారు. ఈరోజు బాన్సువాడలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని పార్థివదేహాలకి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం ఉన్నారు.

# సంపాదకీయం

## కాలుష్య.. కోరలు..

ప్రపంచంలోనే అధికంగా ఢిల్లీ ఆవరణం విషం చిమ్ముతోంది. ప్రజల ప్రాణాలపై ముప్పును కమ్ముతోంది. అడుగు బయట పెడదామన్నా హడలిపోవాల్సి వస్తోంది. చలిపులి దీన్ని మరింత ప్రమాదంలోకి నెట్టివేసింది. వారం రోజుల్లోనే పరిస్థితి పీక్‌స్టేజ్‌కు వెళ్లింది. వాయువే ప్రజల ఆయువు తగ్గిస్తోంది. తీవ్రమైన కేటగిరి నుంచి కాలుష్య స్థాయి ప్రమాదకర స్థాయికి నెట్టిబడింది. ఊపిరి పీల్చేందుకే జనాలు అల్లాడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గాలి నాణ్యత సూచి ఏకంగా 500 చేరుకుంది. దీంతో ప్రజలు ఎయిర్ ప్యూరిఫైయర్లు, మాస్క్‌లను ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇంతలా ఢిల్లీ నగరం కాలుష్యపు కోరల్లో చిక్కుకుంది. 'గాలిలో దుమ్ము, ధూళి పెరుగుతుంటే, కాలుష్యం ఇంతటి ప్రమాదకర స్థాయికి చేరుకుంటుంటే ఏం చేస్తున్నారు. గాలి నాణ్యత సూచి 300 ఉన్నప్పుడే చర్యలెందుకు తీసుకోలేదు, తక్షణమే కాలు ష్యాన్ని తగ్గించడానికి గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్(గ్రాప్)-4 కింద ఆంక్షలు విధించండి' అని జాతీయ రాజధాని సరిహద్దులోని అన్ని రాష్ట్రాలను సుప్రీం కోర్టు ఆదేశించింది. దీంతో ఢిల్లీ ప్రభుత్వం కండ్లు తెరిచింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భౌతిక తరగతులు నిలిపేసి ఆన్‌లైన్‌లో నిర్వహిం చాలని ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సీఎన్‌జీ, ఎలక్ట్రికల్ వాహనాలు మినహా మిగిలిన వాటిపై ఆంక్షలు విధించింది. ఢిల్లీ అంటే దేశ పాలనా కేంద్రం. కోట్లాది ప్రజల ఉపాధికి గమ్యస్థానం. అలాంటి ప్రదేశం ఇప్పుడు అత్యంత కాలుష్య నగరంగా మారిపోయింది. సందట్లో సడేమియా అన్నట్టు 'ఇలాంటి నగరాన్ని దేశ రాజధానిగా కొనసాగించాలా' అంటూ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ చేసిన వ్యాఖ్యలు అనాలోచితం. ఢిల్లీలోని గాలిని పీల్చడమంటే ప్రతిరోజు 30 నుంచి 40 సిగరెట్లు తాగడంతో సమానం అని అనేక నివేదికలు చెబుతున్నాయి. ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ ప్రకారం కాలుష్యం కారణంగా గత కొన్నేండ్లుగా ఢిల్లీ ప్రజల జీవిత కాలం పదేండ్లు తగ్గుతోంది. కాలుష్య ధాటికి ప్రజలు కండ్ల మంటలతో అల్లాడిపోతున్నారు. శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారు. చర్మ వ్యాధులు చిరాకు తెప్పిస్తున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ప్రతి ఏడాది చలికాలంలో ఢిల్లీలో ఇలాంటి స్థితి ఎదురవుతూనే ఉంది. ఏడాదికేడాది నగరంలో వాయు కాలుష్యం పెరుగుతూనే ఉంది. కానీ ఈ ఏడాది పరిస్థితి మరింత తీవ్రమయ్యింది. దట్టంగా కమ్మేసిన పొగ మంచు. సమీప వాహనాలు కూడా కనబడని దుస్థితి. దీని ప్రభావం రైళ్లు, విమానాల రాకపోకలపైనా పడింది. దీపావళి తర్వాత బాణాసంచా ప్రభావం కూడా ఢిల్లీ పొల్యూషన్‌ను మరింత పెరిగేలా చేసింది. బాణాసంచాపై ఆంక్షలున్నా వాటిని అధికారులు పటిష్టంగా అమలు చేయలేకపోయారు. దీన్ని కూడా సుప్రీం తీవ్రంగా పరిగణించింది. గత రెండేండ్ల కంటే ఈ ఏడాది దీపావళి నాటికి నగరంలో వేడి, కాలుష్యం అధికంగా ఉన్నాయన్న సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికను అత్యున్నత న్యాయస్థానం ఈ సందర్భంగా ప్రస్తావించింది. కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారో వెంటనే చెప్పాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని నిలదీసింది. ప్రపంచ పర్యావరణ సంస్థ గ్రీన్ పీస్ ప్రపంచ నగరాల్లో కాలుష్యంపై 2018లో ఓ అధ్యయనం నిర్వహించింది. దీని ప్రకారం ప్రపంచంలోని 30 నగరాలను అత్యంత కాలుష్య ప్రాంతాలుగా గుర్తించగా అందులో 22 నగరాలు ఒక్క భారతదేశంలోనే ఉన్నట్టు తేలింది. ఆ నగరాలన్నీ ఢిల్లీకి 80 కిలోమీటర్ల సమీపంలో ఉన్నాయి. ఇక స్విస్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం వాతావరణ కాలుష్యంలో ఢిల్లీ ప్రపంచంలోనే తొలి స్థానం లో ఉందని తేల్చి చెప్పింది. ఇది తీవ్ర ఆందోళనకు గురిచేసే అంశం. అయితే కాలుష్యానికి ప్రధాన కారణం రైతులు పంట వ్యర్థాలను తగల బెట్టడం అంటూ ప్రభుత్వాలు చెబుతు న్నాయి. అయితే పంట వ్యర్థాల కంటే ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పరిశ్రమలు వదిలే పొగ, వ్యర్థాలు ప్రధాన కారణంగా ఉన్నాయనేది వాస్తవం. అలాగే అక్కడ కాలుష్యానికి మరో కారణం వాహనాల పొగ. నగరంలో రోజుకు సుమారు 30 లక్షల వాహనాలు రోడ్డెక్కుతున్నాయని ఢిల్లీ ప్రభుత్వం చెబుతోంది. కేంద్ర పాలిత ప్రాంతం, దేశ రాజధాని అయిన ఢిల్లీ రక్షణ బాధ్యత కేంద్రంపైనే ఉంటుందని మోడీ ప్రభుత్వం గుర్తించాలి. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడంపై పెట్టే ఆసక్తిలో కొంతైనా వారి ఆరోగ్యంపై పెట్టాలి. కాలుష్య కోరల నుండి ఢిల్లీ నగరాన్ని కాపాడాలి. వాహనాల రద్దీని నియంత్రించాలి. చలికాలం రాకముందే ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఓ పక్కా ప్రణాళిక రూపొందించాలి. వ్యక్తిగత వాహనాలు తగ్గించి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ పెంచే విధంగా చర్యలు చేపట్టాలి. అలాగే పరిశ్రమలు వెదజల్లే వ్యర్థాలను నియంత్రించే దిశగా ఆలోచించాలి. కేంద్రం వెంటనే వీటిపై దృష్టిపెట్టకపోతే అతి త్వరలోనే లక్షలాది మంది ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది.

## భూ తగాదాల నేపథ్యంలో
# ఒకరి హత్య...



### ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు. ఒకరికి 5 సంవత్సరాల జైలు శిక్ష..

**జగిత్యాల జిల్లా డిసెంబర్ 10(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని యమాపూర్ గ్రామానికి చెందిన చెదుల రాజేందర్ వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి కాస సంజీవ్‌కి మధ్యలో వ్యవసాయ భూమికి సంబంధించినటువంటి తగదలు జరుగుతుండేవి. వీటిని మనుసులో పెట్టుకొని చెదుల రాజేందర్ ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో తేది 13-01-2022 రోజున పొలంలో పనిచేస్తు ఒంటరిగాఉన్న రాజేందర్‌ను గమనించిన కాస సంజీవ్ మరో నిందితుడైన గోదురు గ్రామానికి చెందినా తైదపల్లి రజినీకాంత్‌తో కలిసి తమ వెంట తెచ్చుకున్న కత్తితో రాజేందర్ మెడ పై, కడుపులో,కుడిచేతి పై విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన రాజేందర్ అక్కడికక్కడే మరణించాడు. ఆ తర్వాత ఈ ఇద్దరు నిందితులు రాయికల్ మండల భూపతిపూర్ క్రమానికి చెందినా మూడవ నిందితుడు మంగలారపు లక్ష్మీనారాయణతో కలిసి కేసు కు సంబందిచిన సాక్ష్యదారాలను నాశనం చేసినారు. మృతుని భార్య లత ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కేసునమోదు చేయడం జరిగినది. కేసునమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిదితులు అయిన కాస సంజీవ్, తైదపల్లి రజినీకాంత్, మంగలారపు లక్ష్మీనారాయణలను కోర్టులో హాజరుగా. కేస్‌ను విచారించిన న్యాయమూర్తి నారాయణ నిదితులు అయిన కాససంజీవ్, రజినీకాంత్‌లకు జీవితఖైదు,ఒక్కొక్కరికి 10000 జరిమానా, మంగలారపూ లక్ష్మీనారాయణకు 5సంవత్సరాల జైలు శిక్షతో పాటు 5000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పువెల్లడించారు. ఈ సందర్బంగాఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.

ఈ యొక్క కేస్‌లో పీపీ గా మల్లేశం,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్‌గా ఇన్స్పెక్టర్ శ్రీను, ఎస్.ఐ ఉమాసాగర్,సీఎంసి ఎస్ ఐ రాజునాయక్,కానిస్టేబుల్ కిరణ్ కుమార్ మరియు కోర్టు కానిస్టేబుల్ రంజిత్ నిందితుల కి శిక్ష పడడంలో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్‌లో నిందితులకు శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

# అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**పోతంగల్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 10:** పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామ శివారులో మంజీర నది నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను అదుపులో తీసుకొని తగు చర్యల నిమిత్తం మైనింగ్ అధికారులకు పంపించడం జరిగిందని కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. అనుమతి లేని ఇసుకను తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు




కొడిమ్యాల డిసెంబర్ 10.(తెలంగాణ పత్రిక): కొడిమ్యాల మండలం కేంద్రంలో ని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం ఆర్ బి ఎస్ కే కార్యక్రమంలోభాగంగా వైద్య బృందం మంగళవారం ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు .జాతీయ అందత్వా నివారణ కార్యక్రమంలో భాగంగా హాజరైన ప్రతి ఒక్క విద్యార్థికి కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపంఉన్న 21 విద్యార్థులకుఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందనీ వైద్య బృందం తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ మహేష్, డా.సుష్మ, నె త్రాధికారి తిరుపతి ఫార్మసిస్ట్ ప్రియ, ఏ ఎన్ ఎం సరిత ఉపాధ్యాయులు వెంకటరమణ ,రాజేశం,విజయ కుమార్, మల్లేశం, సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

# మలి దశ ఉద్యమ కారుల సమావేశం

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక: కామారెడ్డి జిల్లా బాన్సువాడ మలి దశ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఆరవ గ్యారంటీలో భాగంగా మలి దశ ఉద్యమ కారులకు 250గజాల స్థలం మరియు నిర్మాణానికి ఆర్థిక సహాయం ప్రకటించడం జరిగింది కావున మలి దశ ఉద్యమ కారుల ఆశయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీని తొందరలోనే నెరవేర్చగలరని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో ఉడుత గంగాధర్,ఎర్రవట్టి సాయిబాబా,గంజివార్



చందు,దండు విజయ్,భీమా నాయక్,కృష్ణ,భాస్కర్ గౌడ్,సాయికుమార్, బురిగారిమహేష్,మారుతి,సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అమ్మవారి కృప కలిగి ఉండాలి: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**చిన్న శంకరంపేట డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక:** అమ్మవారి కృప కలిగి ఉంటే గ్రామమంతా సుఖశాంతులతో కలిగి ఉంటుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు మంగళవారం చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో పెద్దమ్మతల్లి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతికి నిలయాలని దైవభక్తి కలిగి ఉన్నప్పుడే మానవ జన్మ సార్థకమని తెలిపారు.

అలాగే చిన్న శంకంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఎం కప్పు ఆట పోటీలను ప్రారంభించారు ఈ ఆట పోటీలలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ క్రీడాకాలతో పాల్గొని ఆడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఇస్తాయని తెలిపారు ఓడిపోయామని నిరాశ చెందకుండా మళ్లీమళ్లీ ప్రయత్నిస్తే విజేతగా నిలుస్తారని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చలో హైదరాబాద్ విజయవంతం చేయండి



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక: కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం సిడిపిఓ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనాలు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని 12 తేదీన శీతాకాల సమావేశాల అసెంబ్లీలో జరుగుతున్నాయి అందుకుగాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బాన్సువాడ ప్రాజెక్టులో ఉన్న అంగన్వాడి

టీచర్లు ఆయాలు అందరూ కలిసి 12 తేదీన హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తా ఉన్నాము కార్యక్రమానికి టీచర్లు అందరూ వచ్చి విజయవంతం చేయాలని కోరుతా ఉన్నాను ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు మహాదేవి అంగన్వాడీ లీడర్లు అరుణ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కాశెట్టి పద్మ డాక్టరెట్ పొందడం గర్వించదగ్గ విషయం

### సుధాకర్ రెడ్డి లైబ్రరియన్ సైనిక్ పాఠశాల రుక్మాపూర్





చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 10 కరీంనగర్ టీ జి ఎస్ డబ్ల్యూ ఆర్ సెంట్రల్ అఫ్ ఎక్సలెన్స్ అల్గునూర్‌లో సహా ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించిన కాశెట్టి పద్మ ఉస్మానియా యూని వర్సిటీ నుండి తెలుగులో డాక్టరెట్ పట్టా గ్రహించడం గర్వించదగ్గ విషయ మని సైనిక్ పాఠశాల రుక్మాపూర్ లో లైబ్రరియన్ గా విధులు నిర్వర్తిస్తున్న సుధాకర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ లో తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల సెంట్రల్ అఫ్ ఎక్సలెన్స్ అల్గునూర్ లో పని చేసి ఇటీవల పదోన్నతి పొంది జగిత్యాల కళాశాలలో తెలుగు ఆచార్యులుగా విధులు నిర్వర్తిస్తున్న పద్మ డాక్టరెట్ పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సుధాకర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## మహాత్మ హెల్పింగ్ హాండ్స్
# సేవలు మరువలేనివి



**పాలకుర్తిడిసెంబర్ 10(తెలంగాణ పత్రిక):** పాలకుర్తి మండల కేంద్రములో నిరుపేద,అంధుడైన విశ్వబ్రాహ్మణ కుటుంబం మారోజు శంకరాచారి సునీత దంపతుల కూతురు వివాహానికి మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ 50 కేజీల బియ్యం అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. మహత్మ హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవలు ఎందరో అభాగ్యులకు, నిరుపేదలకు ఉపయుక్తంగా ఉన్నాయి. వారి సేవలను అందరూ కోని యాడు తున్నారు. ఈ సందర్భంగా శంకరాచారి దంపతులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 10:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదే శాల మేరకు మంగళవా రం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరా ములు ఆధ్వర్యం లో రాజన్న సిరిసిల్లా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు విద్యార్థుల ఫీజురైంబర్స్‌మెంట్, బకాయిలు పెంచాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,జిల్లా కార్యదర్శి సిలు వేణి మల్లేశం,వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి అరుణ్ తేజ చారి,జిల్లా సోషల్ మీడియాకో ఆర్డినేటర్ సంబు ఎలందర్ ,తంగళ్లపల్లి మండల అధ్యక్షులు ఎగుర్ల కర్ణాకర్,బోయిని పెల్లి మండల అధ్యక్షులు పెంచల మహేష్ పటే ల్,ఎల్లారెడ్డి పేట మండల అధ్యక్షులు పెద్దోళ్ల బాలయ్య, రుద్రంగి మండల అధ్యక్షులు మీసాల మల్లేష్ పటేల్,గంబీరావుపేట మండల అధ్యక్షులుకాల్వ ప్రసాద్, సామల రమేష్, కాసార్ల అరుణ్ , మొగు లోజి నర్సయ్య తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు ఇచ్చిన
# హామీ అమలు చేయాలి



**నస్పూర్,డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వంఆశ వర్క ర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆశవర్కర్లు డిమాండ్ చేశారు. మంగళవారం నస్పూర్ పిహెచ్సీలోనల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ లో నిర్వహించిన నిరసనను పోలీసు లు అడ్డుకోని అక్రమంగా అరెస్టులు చేశారని, మహిళలు అని చూడకుం డా అసభ్యకరంగా ప్రవర్తించడం దారుణమన్నారు. గతంలో కాంగ్రెస్ లీడర్లుఇచ్చిన హామీనే అమలు చేయమంటున్నామని తెలిపారు. హైదరా బాద్ లో జరిగిన నిరసన సందర్భంగా మంగళవారం ఆశ ఎటువంటి కార్యక్రమం చేయకుండా కొంత మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నా రని తెలిపారు. ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీనే అమలు చేయమంటున్నా తప్ప వేరెలేదన్నారు. మాకు ఇచ్చిన హామీలు అమలుచేయకుంటే పోరాటలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అకుల వాణి, పిఎచ్సీ లీడర్స్ సట్ల సధ్యారాణి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 10 నుండి 12 వరకు
# సీఎం కప్పు క్రీడోత్సవాలు




**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబరు 10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలిగొండలో వలిగొండ మండలం స్థాయి క్రీడోత్సవాలు 12 తారీకు డిసెంబర్ 2024 వరకు క్రీడోత్సవాలు జరుగుతాయని ఇన్చార్జి స్వామి సారు మీడియా ద్వారామాట్లాడుతూ. ఇలాంటి క్రీడోత్సవ ఉత్సవాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించాలని ప్రోత్సహించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం పిడి పిఈటిస్ . స్వామి రాజు చండీదాసు మల్లేశం జయరాని మహేష్ రాంప్రసాద్ ఐలయ్య మాధవి పాల్గొన్నారు..

# ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నర్సంపేట డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోనీ జయముకి ఇంజనీరింగ్ కళాశాలలో 43వ ఏబీవీపీ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ప్రాంత కార్యసమితి సభ్యులు వేల్పుల రాజ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత 75 ఏళ్లుగా ఈ దేశ సంస్కృతిని కాపాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తూ విద్యార్థులను జాతీయవాదులుగా తీర్చిదిద్దుతూ నిత్యం సామాజిక సేవలో ముందుంటూ జాతీయ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తుందని విద్యార్థులంతా కలిసి జరుపుకునే పండుగ ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు అని కాబట్టి ఈ రాష్ట్ర మహాసభలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కన్వీనర్ గజ్జల దేవేందర్ నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్, కలశాల ప్రెసిడెంట్ శ్రీకాంత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లపై పోలీసుల లాఠీచార్జి అమానుషం

**- ఘటనకు కారకులైన పోలీస్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలి**
**- ఆశ వర్కర్లకు అండగా ఉంటా**
**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



నర్సంపేట డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశా వర్కర్లకి నెలకు 18 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ తమ న్యాయమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి నిన్న ఆశ వర్కర్లు మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసులు ఆడపిల్లలు అని కూడా చూడకుండా వారిపై లాఠీచార్జి చేసి అమానుషంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు..గత కెసిఆర్ ప్రభుత్వం ఆశ వర్కర్లను గుర్తించి 1500 రూపాయలు ఉన్న వేతనాన్ని 10 వేల రూపాయలకు తీసుకెళ్లిందని వారికి సమూచిత స్థానం కల్పించి గౌరవప్రదంగా ఉండటానికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి పి ఆర్ సి లో జీతం పెరిగే విధంగా కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే రేవంత్ ప్రభుత్వం వారితో సర్వేల పేరుతో వెట్టి చాకిరి చేపించుకుంటూ డబ్బులు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు ఎవరు అధైర్య పడద్దని వారికి బి ఆర్ ఎస్ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇచ్చారు.

# మాసాయిపేట్ మండల సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి మండలం డిసెంబర్ 10తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే విధంగా గ్రామీణ, మండల, జిల్లాస్థాయి క్రీడా పోటీలను ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల పై దృష్టి సారించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీర దారుద్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. క్రీడాకారులు శ్రద్ధతో పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధిరాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి ఎంపీడీవో ఉమాదేవి తాసిల్దార్ జ్ఞానజ్యోతి సొసైటీ డైరెక్టర్ నర్సింలు ఎంపీ ఓ విగ్నేశ్వర్ మాజీ ఉపసర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# శ్రీకాలభైరవ ఆలయ బ్రహ్మోత్సవాలు...

**- కొండా సురేఖ గారిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక)ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్‌లోని శ్రీ స్వయంభు కాలభైరవ దేవాలయం బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ మంత్రివర్యులు కొండ సురేఖ ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి వజ్రేష్ యాదవ్ దేవాలయ కమిటీ తో కలిసి ఆహ్వానించారు డిసెంబరు 22, 23 తేదీలలో ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కర పత్రాన్ని మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు మంత్రి కి అందచేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు కన్నయ్యా,దేవాలయ కమిటీ సభ్యులు



కంచమీద శివయ్య , పూజల లక్ష్మణ్ ఈగ సంతోష్ ,నిదానకవి సుధాకర్ ,శామీర్పేట్ వినోద్ రెడ్డి, యం రమాకాంతరెడ్డి పొట్లూరి ఉపేందర్ ,పూజల ప్రభాకర్ లింగంపల్లి రామకృష్ణ పాల్గొన్నారు,

# అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని- ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్

తెలంగాణ పత్రిక దిశంబర్ 10,(ములుగు జిల్లా ప్రతినిధి ) బీదవారు నిరుపేదలు గత 20 30 సంవత్సరాలుగా కిరాయి ఇంటిలో నివసిస్తున్నారని కనీసం ఇంటి అద్దె కట్టే పరిస్థితిలో లేరని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు అర్హులైన నిరుపేదలకు కనీసం ఇంటి స్థలం ఇచ్చినచో కనీసం గుడిసె అయిన వేసుకొని జీవనం కొనసాగిస్తారని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ కలెక్టర్ కార్యాలయం ముందు మాట్లాడుతూ ఆయన అన్నారు 121 చదరపు గజాలు ఇంటి స్థలం ఇస్తే సరిపోతుందని ఆయన అన్నారు సామాన్య బీద ప్రజలకు గొంతెమ్మ కోరికలు ఏమి లేవని ప్రభుత్వ భూమి చూపించిన ములుగు పట్టణంలో అర్హులైన నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తారని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు కనీసం ఉండడానికి ఇంటి స్థలం ఇల్లు ఉండాలని ప్రభుత్వం కల్పించాలని బిక్షపతి అన్నారు గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలను మోసం చేసినది అని ఈ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు న్యాయం



చేస్తుందని ఆయన అన్నారు మంత్రివర్యులు సీతక్క అర్హులైన నిరుపేదలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఝాన్సీ గద్దల లక్ష్మి మున్ని సరోజన తదితర మహిళా నాయకురాలు పాల్గొన్నారు,

# రైతులకు అవగాహన సదస్సు...

సారంగపూర్ మండల(తెలంగాణ దినపత్రిక) డిసెంబర్ 10 పెంబట్ల గ్రామంలో తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు . ఈ సందర్భంగా సీడ్స్ ఆఫీసర్ శ్రీకాంత్ మాట్లాడుతు రైతులకు తెలంగాణా సీడ్ వారి వరి విత్తనాలు వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ ఆంజనేయులు రైతులు పాల్గోన్నారు.



# ప్రభుత్వ నిర్మాణ, స్థానిక అవసరాలకు ఇసుక రీచ్ లు గుర్తించాలి

**- డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ మీటింగ్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల, డిసెంబర్10.( తెలంగాణ పత్రిక):ప్రభుత్వ నిర్మాణ, స్థానిక, వాణిజ్య అవసరాలకు ఇసుక రీచ్ లు గుర్తించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ శ్యాండ్ కమిటీ మీటింగ్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఓ నెంబర్ 3, టీజీ ఎం.డీ.సీ లక్ష్యం తదితర అంశాలపై సమీక్షించారు.జిల్లాలో ఎన్ని ఇసుక రీచ్ లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ప్రస్తుతం క్యూబిక్ మీటర్ ఇసుకకు రూ. 100 ఉండగా, రూ.160 కి పెంచాలని కమిటీ ప్రతిపాదనలు చేశారు. చెక్ డ్యాంల నిర్మాణాలకు ఇబ్బంది కాకుండా ఇసుక తీయాలని ఆదేశించారు. పీ.సీ.బీ ఇతర శాఖల సమన్వయంతో ఇసుక తరలించాలని సూచించారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, డీ.టీ.ఓ. లక్ష్మణ్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ జానకి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తల్లి విగ్రహంకు పాలాభిషేకం...

ఏటూరునాగారం డిసెంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి గ నూతి కృష్ణమూర్తి మాట్లాడుతూరేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆంక్షలు విరుద్ధంగా ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు 2007 లో తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ కెసిఆర్ ఈ రాష్ట్ర మేధావులతో అందరితో చర్చించి రూపకల్పన చేసినటువంటి తల్లి తెలంగాణ తల్లి ఆ విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం తో కూడిన తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసి దీనినే తెలంగాణ తల్లి అని అనాలని లేదంటే ప్రజలను జైలుకు పంపిస్తానని తుగ్లక్ మాటలు మాట్లాడుతున్నాడు ఇలాంటి వ్యక్తి వల్ల ఈ రాష్ట్రానికి కాదు చివరికి కాంగ్రెస్ పార్టీకి కూడా నష్టం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా గురవుతున్నారని రేవంత్ రెడ్డి తన పద్ధతులుమార్చుకోకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని వారు హెచ్చరించారు. ఎన్నికల హామీలలో మీరు చెప్పినటువంటి హామీలు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పేదలకు ఇస్తానని చెప్పిన ఇల్లు,మహిళలకు గృహలక్ష్మి కింద ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు, మరియు స్కూటీలు, రైతు భరోసా,పెన్షన్లు డబుల్,చేస్తాం అని చెప్పిన వాగ్దానాలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటూ నీవు చెప్పనటువంటి ఎన్నికల హామీలలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తానని, గాని మూసి



ప్రక్షాళన చేస్తానని గాని,పేదల ఇల్లు కూలుస్తానని గాని, ఏ ఎన్నికల సభలోనైనా చెప్పారా హామీలకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి అని నిలదీశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సప్పిడి రామ్ నరసయ్య, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నరసయ్య,కాళ్ల రామకృష్ణ,ఖలీల్ ,ఈసం స్వరూప, లొట్టా పెట్టెల రాజేష్, కాత యాదగిరి,వావిలాల రాంబాబు, వావిలాల ముత్తయ్య, బట్టు రమేష్,చిప్ప నాగరాజు,మందపల్లి చంద్రం,వావిలాల కిషోర్, దడిగల లక్ష్మణ్ ,నార ప్రశాంత్, మాదరి రాంబాబు,పాలకుర్తి విజయ్,తాళ్ల పెల్లి మోహన్, మెరుగు రఘు, గడ్డం ప్రసాద్, తాళ్ల పెల్లి కుమార్, ఎండి షఫీ, జాడి హరిబాబు, మామిడి కొమరయ్య, సైరాని బాబా, నరేష్,జూపాక నవీన్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఈ నెల 15వ తేదీలోగా సీఎంఆర్ ఇవ్వాలి

**- రైస్ మిల్లర్లతో సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల, డిసెంబర్10.( తెలంగాణ పత్రిక):ఈ నెల 15 వ తేదీలోగా పెండింగ్ సీఎంఆర్ ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఖరీఫ్, రబీ 2023-2024 సీజన్ సీఎంఆర్ ఇవ్వడం, ఖరీఫ్ 2024-2025 సీజన్ ధాన్యానికి సంబంధించి బ్యాంక్ గ్యారంటీ అందజేయడంపై జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని కొందరు బాయిల్డ్, రా రైస్ మిల్లర్ల నుంచి గత ఖరీఫ్, రబీ 2023-2024 సీజన్ సీఎంఆర్ ఇంకా పెండింగ్ ఉందని తెలిపారు. ఆయా రైస్ మిల్లర్లు ఈ నెల 15 వ తేదీలోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పెంచమని తెలిపారు. ఖరీఫ్ 2024-2025 సీజన్ ధాన్యాన్ని తమ మిల్లుల్లో దించుకున్న యజమానులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు



అనుగుణంగా బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఏ రైస్ మిల్ యజమాని ఎంత ఇవ్వాలో అధికారులు తెలిపారు.ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక- తెలంగాణ తల్లి విగ్రహం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీశారు.- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మార్చాలనుకోవటం మూర?త్వం. .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ప్రజలను అవమాన పరిచే విధంగా ఉందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహానికి నిరసనగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట మున్సిపల్ కార్పొరేషన్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి క్షమాపణ చెపుతు క్షిరాభిషేకం చేశారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతిసేల విగ్రహంలో మార్పులు చేశారాని, తెలంగాణ తల్లి విగ్రహం పోరాటంతో నెలకొల్పబడిన రూపమని అది తెలంగాణ కోసం పోరాడి తెచ్చుకున్న వారికే ఆ మమకారం తెలుస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల వెంటే ఉంటామని పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ సామలబుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు లేతాకుల రఘూపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి,మీసాల కృష్ణ,చక్రపాణి గౌడ్,ఉప్పరి విజయ్,యాసారం శ్రీనివాస్, జోగిరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పట్టణంలో స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ

సిరిసిల్ల, డిసెంబర్10.( తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం వసంతరావు ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ ఉపవైద్యాధికారి డాక్టర్. అంజలినా ఆల్ఫ్రెడ్ పి ఓ ఎన్ హెచ్ ఎన్ ఎన్జీవో చింతోజ్ భాస్కర్, లీగల్ అడ్వైజర్ శాంతి ప్రకాష్ శుక్ల, డిప్యూటీ డెమో రాజ్ కుమార్, హెచ్ ఈ బాలయ్య పర్యవేక్షణ కమిటీ రాజన్న సిరిసిల్ల పట్టణంలో స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను స్కానింగ్ మిషన్లను పరివేక్షించినారు పి సి పి ఎన్ డి టి యాక్ట్ నిబంధనల ప్రకారం గర్భస్థ పూర్వ పిండ స్కానింగ్ పరీక్షలు రేడియాలజిస్ట్ గైనకాలజిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో నిబంధనలు అనుసరించి పరీక్షలు నిర్వహించాల్సిందిగా పి సి పి ఎన్డిటి బోర్డులను, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను గోడలపై ప్రదర్శించవలసిందిగా సూచిస్తూ లింగ నిర్ధారణ చేసినట్లు రుజువైతే వెయ్యి రూపాయలు జరిమానా తో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందన డాక్టర్ అంజలి



ఆల్ఫ్రెడ్ సందర్భంగా స్కానింగ్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ శాంతి ప్రకాష్ శుక్ల , చింతూజు భాస్కర్ డిప్యూటీ డెమో రాజ్ కుమార్ హెల్త్ ఎడ్యుకేటర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటితరంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు జీఓ అమలు చేయాలి



**- కనీస వేతనాలు రూ.26,000 వేలు ఇవ్వాలి**

కొండపాక, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):కార్మికులందరికీ కనీస వేతనాల జీవోను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద మండల కమిటీ సమావేశం జాలిగామ ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాలనర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో అసంఘటితరంగ కార్మికులకు స్కీం వర్కర్లకు సమగ్ర చట్టం చేసి కనీస వేతనం రూ.26,000 అమలు చేసి, జీవో గజిట్ విడుదల చేసి అమలు పరచాలని కోరారు. రాష్ట్రంలో కార్మికుల ప్రయోజనాలను కాపాడతామని ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పి అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. సంవత్సరం పూర్తి చేసుకున్న ఇప్పటికీ అమలు కాలేదని, అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అసంఘటితరంగ కార్మికులైన హమాలి, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఇతర కార్మికులకు వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల జిల్లా నాయకుడు బర్మా కొమురయ్య, కనకయ్య, గొడుగు నారాయణ, ఆరుట్ల నర్సింలు, రాగుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన ప్రజలు

**- కేసీఆర్ పాలనకు రేవంత్ రెడ్డి పాలనకు పోలికలా.!?**
**- రాష్ట్రంలో మరో తెలంగాణ ఉద్యమం**
**- కౌన్సిలర్ బబ్బురి రజితగౌడ్**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధాల హామీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి రాష్ట్ర ప్రజలు మోసపోయారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆరో వార్డు కౌన్సిలర్ బబ్బురి రజితగౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో కౌన్సిలర్ బబ్బురి రజితగౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు లక్షల రైతు రుణమాఫీ, అర కొర బస్సులతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ పథకం, 500 గ్యాస్ సిలిండర్, ఆసరా పెన్షన్ లు, కల్యాణలక్ష్మి లాంటి పథకాలు అమలు కావడం లేదని బబ్బురి రజితగౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ మహిళలను అవమాన పరుస్తూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు కేసీఆర్ పాలనను రేవంత్ రెడ్డి పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల్లో కేసీఆర్ ను మరిచిపోయే విధంగా రేవంత్ రెడ్డి నియంతలాగా వ్యవహరిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని, గజ్వేల్ లో కొంతమంది కాంగ్రెస్ నేతలు రాజకీయ సేవ కంటే ప్రజల సొమ్మును దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, రాష్ట్రంలో మరో తెలంగాణ ఉద్యమం ప్రారంభం కాబోతుందని కౌన్సిలర్ బబ్బురి రజితగౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వపై ఘాటుగా విమర్శలు చేశారు.

# పంచాయతీ కారోబార్లను "కరుణించి"..! "క్రమబద్ధీకరించండి"..!

**- కార్యక్రమం ఏదైనా కారోబారే దిక్కాయేనా..!?**
**- పదేళ్ల కేసీఆర్ పాలనలో "సవతి తల్లి" ప్రేమ..!? రేవంత్ సర్కారు "ప్రేమ చూపేనా"..!?**
**- ఎన్నోఏండ్ల "నిరీక్షణ" కు దారి దొరికేనా..!?**
**- 51జీవోతో "చితికిన" జీవితాలు..!?**
**- అత్తెసరు "జీతం" తో బతుకు భారమేనా..!?**




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 10,(తెలంగాణ పత్రిక):గ్రామం ఏది అయినా మొదలు గుర్తుకువచ్చేది గ్రామ పంచాయతీ కార్యాలయం. గ్రామంలో ప్రజలకు ఏ పని జరగాలన్న మొదటగా కలవాల్సింది కారోబార్ అనే వ్యక్తిని. పంచాయతీలో ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, గ్రామంలో పారిశుద్ధ్య పనుల నుండి మొదలు కొని ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇచ్చేవరకు అన్ని వ్యవహారాలలో వీళ్ళ పాత్ర కీలకం. గ్రామంలో ఏ మూలన ఏముంది అణువణువు, అడుగడుగు వీళ్లకు పూర్తి అవగాహన ఉంటుంది. అధికారి ఎవరు వచ్చిన గ్రామంలో ఉన్న పరిస్థితిని వారికి వివరించి గ్రామంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలో వీరి పాత్ర చాలా కీలకం. ఒకరకంగా చెప్పాలంటే అమాత్యుడు అభివృద్ధి పనులకు ముగ్గు పోయడానికి గ్రామానికి వస్తున్నాడంటే వారు వచ్చే మార్గంలో వాళ్ళకంటే ముందే ఆ ప్రదేశంలో ముగ్గు పోయడంలో కూడా వీళ్ళ పాత్రే కీలకం. కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తున్న కారోబార్ల వ్యవస్థ తీవ్ర నిరాదరణకు గురవుతుంది. ప్రత్యేక రాష్ట్రంలో అయినా తమ బతుకులు బాగుపడతాయన్న వీళ్ళ కోరిక కోరికగానే మిగిలిపోయింది. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ సర్కారు అయినా తమ గోడును వింటుందని ఆశతో ఉన్న కారోబార్ల సమస్యకు పరిష్కారం దొరుకుతుందో లేదో చూడాలి మరి.

## కార్యక్రమం ఏదైనా కారోబారే "దిక్కు"..!?

గ్రామంలో ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమం అయినా ముందుకు పోవాలి అంటే కారోబార్ ఉండాల్సిందే. ప్రభుత్వానికి, అధికారులకు, ఇటు ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ గ్రామ అభివృద్ధిలో వీరు పాలుపంచుకుంటున్నారు. ప్రజలకు ఏ పని ఉన్న మొదటగా కలవాల్సింది కారోబార్నే. గ్రామ పంచాయతీలో నల్లా కలెక్షన్ లు, పారిశుధ్య పనులు, ఇంటిపన్నులు వసూలు, కొత్త ఇండ్ల నిర్మాణనికి అనుమతులు, మరణ, జనన ధ్రువీకరణ పత్రాలు, కూరగాయల సంత, తైబజారు వసూలు, ఇలా చెప్పుకుంటే పోతే వంద ఒకటి పనులు వీరు చేయవల్సినవి ఉంటాయి. పేరుకు ప్రజల్లో గుర్తింపే తప్ప కడుపు నింపే చర్యలను ఏ ప్రభుత్వాలు చేయకపోవడం గమనార్హం. తెలంగాణ ప్రాంతంలో ఒక నానుడి ఉంది "బయట బడాయి.. ఇంట్లో లడాయి".. అన్న చందంగా మారాయి ఈ కారోబార్ల జీవితాలు.

## పదేళ్ల స్వరాష్ట్ర పాలనలో "సవతి తల్లి ప్రేమ"..!? రేవంత్ సర్కారు "ప్రేమ చూపేనా"..!?

నీళ్లు, నిధులు, నియామకాలకోసం జరిగిన పోరాటంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. రాష్ట్రం ఫలించాక అయినా తమ బతుకుల్లో వెలుగులు వస్తాయి అనుకున్న వీళ్ళ ఆశ నిరాశగానే మిగిలింది. కన్న తల్లి పాత్ర పోషించవల్సిన ప్రభుత్వం వీళ్ళను పట్టించుకున్న పాపాన పోనేలేదు. రాష్ట్రం వచ్చాక అభివృద్ధి కార్యక్రమాలు పెరిగాయి. పారిశుధ్యం వంటి అంశాల్లో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి వీరితో పని చేయించింది. వీరి శ్రమ దోపిడి జరిగింది తప్ప జీతాభత్యాల విషయంలో గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. ఉద్యోగ భద్రత కలిపించే విషయంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రభుత్వం తలుచుకుంటే కాదన్నది ఏది ఉండదు. రాష్ట్రం ఏర్పడ్డాక ఏ వర్గానికి కూడా అన్యాయం జరగకుండా చూస్తామన్నా నాయకులు అధికారంలోకి వచ్చాక వీళ్ళ సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేయలేదు. తమ యొక్క వినతులు, విజ్ఞాపన పత్రాలు పట్టుకొని మంత్రులు, అధికారుల వద్దకు తిరిగిన కారోబార్ల సంఘాలకు, కారోబార్లకు వాళ్ళు రాసుకున్న విజ్ఞాపన పత్రాలు మిగిలాయే తప్ప, సమస్యలకు పరిష్కారం మాత్రం లభించలేదు. గత ప్రభుత్వం హయాంలో నిరాధరణకు గురైన కారోబార్ల వ్యవస్థను రేవంత్ సర్కారు ఏదో ఒక పరిష్కారం చూపే అవకాశం లేకపోలేదు అన్న ఆశతో కారోబార్లు కాలం వెళ్ళదీస్తున్నారు.

## - ఎన్నోఏండ్ల నిరీక్షణకు దారి దొరికేనా..!? 51జీవోతో "చితికిన "బతుకులు..!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఒక ప్రభుత్వం హయాంలో కారోబార్లకు పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్ లు ఇచ్చింది. కాలక్రమేణా ప్రభుత్వాలు ఆ జీవోనో రద్దు చేసాయి. పంచాయతీ వ్యవస్థ పుట్టినప్పటి నుండి ఉన్న ఈ కారోబార్ల వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యంకు గురైంది. తెలంగాణ వచ్చాక గత ప్రభుత్వం పేపర్, పెన్ను పట్టి మాత్రమే పని చేసే కారోబార్లకు అలాంటి నిబంధనలు సడలించి, నైపుణ్యంలేని అన్ని పనులు చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చి వాళ్ళ బతుకులు చితికి పోయేలా చేసింది. గ్రామ పంచాయతీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ పనులు చేసేందుకు ఒక వ్యక్తిని కేటాయించేవారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పనులను కూడా కారోబార్లతోనే చేయించడం గమనార్హం. అలా నైపుణ్యంలేని పనులు చేయడంవల్ల కొంతమంది కారోబార్లు కరెంటు షాక్ లు తగిలి మృత్యువాడిలోకి జారుకున్న సంఘటనలు చోటుచేసుకున్నాయి. వాళ్ళ



కుటుంబాలను కలిచివేసి, వారి జీవితాల్లో చీకటిని నింపాయి. గతంలో ఉన్న విఆర్వో, విఆర్ఏ వ్యవస్థలను గత ప్రభుత్వం రద్దు చేయడంతో విఆర్ఎలు చేయవల్సిన పనులు ఇప్పుడు కారోబార్లే చేస్తున్నారు. ఇలా పని భారం పెరగడమే కానీ జీత భత్యాల పెంపు అంశం పట్టించు కొనే నాథుడే లేడని కారోబార్లు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వాలు జీవోలు మార్చడం కాదు తమ బతుకులను మార్చే రకంగా ఆలోచన చేయాలనీ వాళ్ళు వేడుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీళ్ళ జీవితాల్లో వెలుగులు నింపే దిశగా ఎలాంటి జీవోను తెస్తారో అన్న విషయం అంతటా ఆసక్తి నెలకొంది.

## అత్తెసరు "జీతంతో" బతుకు భారం..!?

ప్రభుత్వం గ్రామ పంచాయతీ కారోబార్లకు గ్రామ పంచాయతీల ఆదాయాన్ని బట్టి వారికి జీతం చెల్లిస్తుంది. అతి ఎక్కువ జీతం 9500 రూపాయలు చెల్లిస్తూ వస్తుంది. పెరిగిన ధరలు, మారుతున్న ప్రజల జీవన విధానాల వల్ల ప్రభుత్వం చెల్లించే వేతనం వాళ్ళ కనీస అవసరాలను తీర్చలేకపోతుంది. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాయి. సమాజంలో రోజు రోజుకు అన్ని పెరుగుతే వస్తున్నాయి. మా వేతనాలు పెరిగే రోజు ఎప్పుడు వచ్చునో అని కారోబార్లు కన్నీళ్లు కార్చేంత ప్రయత్నం చేస్తున్నారు. 51జీవో రాకముందు రాష్ట్రంలో సుమారు నాలుగు వేయిల మంది కారోబార్లు పంచాయతీ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కారోబార్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి తమ బాధలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తమ పార్టీ అధికారంలోకి వచ్చాక కారోబార్ల సమస్యకు పూర్తి పరిష్కారం చూపుతామని మెనిఫెస్టోలో ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వ పరిశీలనలో ఉన్న సుధీర్ఘ కాల కారోబార్ల సమస్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి పరిష్కారం చూపుతారో అని కారోబార్లు వేయికన్నులతో ఎదురుచూస్తున్నారు.

## ప్రభుత్వం అంటే అన్ని వర్గాలను సమానంగా చూడాలి.! మేకల శ్రీధర్ యాదవ్, కారోబార్ల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..

గ్రామాల అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న కారోబార్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కారోబార్ల కుటుంబాల కన్నీళ్లను తుడిచే అణువంతు ప్రయత్నం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేసినా ఏదో ఒకరోజు తాము కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించబడతామనే కారోబార్ల నిరీక్షణ కల "సుఖాంతం" అయినట్టేనని కారోబార్లలో ఉంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధుల్లో కూడా వ్యక్తం అవుతుంది. చూడాలి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీస్కుంటారో.

# ఆదివాసీ నాయక పోడ్ హక్కుల పోరాట సమితి నాయక పోడ్ దెబ్బ

**- ములుగు జిల్లా వెంకటాపురం (నుగూర్) కొత్త కొండపూరం నాయకపోడ్ లందరు ఆదివాసీలే,50 యేండ్లు గా ఆదివాసీ నాయక పోడ్ తెగ గుర్తించి జారీచేసిన ఎస్టీ తెగ కులం సర్టిఫికెట్ లను యధాతధంగా కొనసాగించాలి,.**

తెలంగాణ పత్రిక దిశంబర్ 10,(ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు జిల్లా కేంద్రం లో అనాదిగా కొత్త కొండాపురం లో వెలిసిన నాయక పోడ్ దేవర గుడార అభివృద్ధికి కు నిధులు కేటాయించాలి.ఐఏఎస్ అధికారులను తప్పుదోవ పట్టించే తప్పుడు నివేదికలను సమర్పించే అధికారులను 5వ షెడ్యూల్/పెసా భూభాగం నుండి తరమండి. ఆదివాసి సంఘాలకు నాయక పోడ్ దెబ్బపిలుపు.జిల్లా కలెక్టర్ టి యస్ దివాకర ని సన్మానించిన నాయక పోడ్ దెబ్బవర్కింగ్ కమిటీ.జాతీయ కమిటీ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలోని వెంకటాపురం (నుగూరు) మండలం కొత్త కొండాపురం లోని నాయక పోడ్ కుటుంబాలు అందరు ఆదివాసీలే.ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ నిజా నిర్ధారణ కమిటీ ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ ని కలవడం జరిగింది. నాయకపోడ్ దెబ్బ యువసేన విభాగం ములుగు జిల్లా కార్యదర్శి, బనారి సమ్మయ్యనాయకపోడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాయక పోడ్ దెబ్బ వర్కింగ్ కమిటీ సభ్యులు బొల్లెం సారయ్యనాయకపోడ్ మాట్లాడుతూ.ఐదవ షెడ్యూల్ భూభాగంతో పాటు మెజార్టీ గా అదివాసి నాయకపోడ్ ప్రజలు మైదానప్రాంతంలోబ్రతుకుదెరువు లో నివసిస్తున్నారని వారి ఆచార సంప్రదాయాలు గత ఐదు, ఆరు తరాల నుండి వివాహ సంబంధాలపైన క్షుణ్ణంగా పరిశీలన చేసి కొత్త కొండాపురం గ్రామంలో ఉన్న నాయకపోడ్ కుటుంబాలన్నీ ఆదివాసీ లేనని నిజానిర్ధారణ కమిటీ. ములుగు జిల్లా కలెక్టర్ టి. ఎస్ దివాకర కి విజ్ఞాపన పత్రం అందించడం జరిగింది. కొత్త కొండాపురం గ్రామంలో నాయకపోడ్ లు దాదాపుగా 50 సంవత్సరాలుగా ఈ కుటుంబాలకు కులం సర్టిఫికెట్లు ఏజెన్సీ (అటవీ భూభాగ) సర్టిఫికెట్లు జారీచేసిన ఎమ్మార్వో లు ఈ కుటుంబాలకు ఉండబడిన కొద్దిపాటి భూముల పట్టాధార్ పాస్ బుక్ లలో కులం నమోదు తో పాటుదృవీకరణ గత ఎమ్మార్వో లు సామాజిక ఆర్థిక స్థితిగతుల తో పాటు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయ ఆచార వ్యవహారాల ప్రకారం అప్పటి పెద్ద మనుషుల ఒప్పంద పంచనామ ప్రకారం గా నాయకపోడ్ లుగా గుర్తించబడి అప్పటి నుండి నేటి వరకు ప్రభుత్వ సర్వేలలో కూడా నాయకపోడ్ లుగా నమోదు చేసిన నకల్ కాపీలను గౌరవ ములుగు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది గత 50 సంవత్సరాలుగా కొత్త కొండపూరం గ్రామంలోని నాయకపోడ్ లందరికీ ఎమ్మార్వోలు 50 సం రాలుగా షెడ్యూలు తెగలుగా గుర్తిస్తూ నాయక పోడ్ తెగ లో కులం సర్టిఫికెట్లను జారి చేసిన ఎమ్మార్వోలు,



కొత్త కొండాపురం నాయకపోడ్.కుటుంబాలందరికి యధాతథముగా నాయకపోడ్ తెగ కులం సర్టిఫికెట్లనుకొనసాగించాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేయడంజరిగింది.కార్యక్రమంలోదళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ,నాయకపోడ్ దెబ్బఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ గాలి సమ్మయ్యనాయకపోడ్, భద్రాచలం నియోజక వర్గ ఇంచార్జ్ పూజారి లక్ష్మన్ నాయకపోడ్ నాయకపోడ్ దెబ్బవిద్యార్థి విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇండ్ల సమ్మయ్య నాయకపోడ్,నాయకపోడ్ దెబ్బ యువసేన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ గోనే లక్ష్మన్ నాయకపోడ్, ములుగు జిల్లా కో చైర్మన్ గుర్రపు రామన్ననాయకపోడ్, నాయకపోడ్ దెబ్బ మహిళా విభాగం ఏటూర్ నాగారం సబ్ డివిజన్ కార్యదర్శి, చిలక రాణీనాయకపోడ్,పాల్గొన్నారు,

# మల్లాపూర్ డివిజన్ లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 10 ( తెలంగాణ పత్రిక) బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మల్లాపూర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం , పంచామృత అభిషేకం చేసి అనంతరం పూల మాల వేసిన ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డి , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , హౌసింగ్ బోర్డు , మీర్పెట్ కార్పొరేటర్ జెర్రీపోతుల ప్రభుదాస్.కార్యక్రమం లో వారు మాట్లాడుతూ..రేవంత్ ప్రభుత్వం అరాచకాలకు నిలయం అని అన్నారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన తెలంగాణ తల్లి నీ మార్చడం పెద్ద తప్పుగా తెలంగాణ సమాజం భావిస్తుంది అని అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు , కార్యకర్తలు , శ్రేణులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం...

**-ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి**

పాలకుర్తి డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ రాజకీయానికి నిరసనగా ఈరోజు భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు శాంతియుత నిరసన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు .తెలంగాణ తల్లి పేరు చెప్పి కాంగ్రెస్ తల్లి పేరుతో ఈ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా మంగళవారం రోజు దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఈ సందర్భంగా ఉద్యమకారులను సన్మా నించారు వారిలో ఆవుల వీరన్న, బస్వా రమేష్, బాశిపాక కొండయ్య ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి, తన మోసపూరిత హామీలతో అధికారం లోకి వచ్చాక కూడా తన ప్రవర్తన మారటం లేదు. నాడు సోనియా గాంధీని బలి దేవత అని నేడు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు చేయడానికి సిగ్గు అనిపిస్తలేదా? ఒకపక్క ఆశా వర్కర్లను పోలీసులతో అరెస్టులు చేస్తూ లాఠీచార్జీలు చేస్తూ, తెలంగాణ తల్లి విగ్రహం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీస్తూ, మహిళాభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మా ప్రభుత్వం అనడానికి నీకు నోరేలా వచ్చింది? తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకో వాటిని మార్చి చరిత్ర ని మార్చాలనుకోవటం ని మూర?త్వం. ఆనాడు ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ పెట్టి దేశాన్ని ఎలా పాలించిందో, నేడు ని పాలన అదే తీరు తలపిస్తుంది.నీకు ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న ని ప్రవర్తన



మార్చుకో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకు అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా, మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

## కాండం తొలుచు తల్లి రెక్కల పురుగు ఉధృతిపై రైతులు తెలుసులోవాలి



**- వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున**

తొగుట, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):తొగుట మండల పరిధిలోని బండారుపల్లి గ్రామంలో రైతు కోక సుధాకర్ రెడ్డి వరి నాటు వేయడంతో చుట్టుపక్కల వరి పొలాలు లేకపోవడం వలన కాండం తొలుచు తల్లి రెక్కల పురుగు ఉధృతి అధికంగా ఉందని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున గమనించారు. దీపపు ఎరా (సోలార్ లైట్ ట్రాప్) వరి పొలాల్లో పెట్టుకోవాలని సూచించారు. వరి కాండం తొలుచు పురుగు మొక్క కాండం భాగాన్ని తీనివేసినందున మొక్కకు సరిపడ పోషక పదార్థాలు అందక తెల్లకంకిగా మారి తాలు గింజలు ఏర్పడతాయని తెలిపారు. పిలక దశ కంటే కంకి దశలో ఈ పురుగు నష్టం అధికంగా ఉంటుందని, కాండం తొలుచు పురుగు పంట యొక్క ప్రారంభ దశలో కనిపిస్తుందని, వరిలో నష్టం కలిగించే కాండం తొలుచు పురుగుని దీపపు ఎరా (సోలార్ లైట్ ట్రాప్) ద్వారా తల్లి రెక్కల పురుగును కట్టడి చేయవచ్చునని, ఉధృతిని గమనించవచ్చని, ఉధృతిని బట్టి పురుగుల మందు పిచికారి చేసుకోవాలని సూచించారు. తల్లి రెక్కల పురుగును కట్టడి చేయడం ద్వారా గుడ్ల ఉత్పత్తిని ఆపవచ్చుని, తద్వారా ప్రారంభ దశలోనే కాండం తొలుచు పురుగు వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సింలు, మల్లయ్య, సత్యలింగం, పందరి పాల్గొన్నారు.

## తెలంగాణా తల్లి విగ్రహాలకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం



**- బి ఆర్ ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్**

నర్సంపేట డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రాష్ట్ర బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టీ రామారావు మరియు నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం..మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సచివాలయం ఎదుట కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణను నిరసిస్తూ నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లిలో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకంతో శుద్ధిచేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది..ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ... ఆరు గ్యారంటీలు అనే మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అనాలోచిత నిర్ణయాలతో ఉద్యమ చరిత్ర కలిగిన కేసీఆర్ గుర్తులను చెరిపేయలనుకోవడం తెలివి తక్కువ తనమన్నారు..ముఖ్యమంత్రి నిర్ణయాలతో తెలంగాణ సమాజం సిగ్గుపడుతుందన్నారు.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు..ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురలీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జి మామి%శీ%డ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు చీకటి ప్రకాష్, దేవేందర్, బొట్ల ఎల్లస్వామి, గుగులోతు రాము, సారయ్య, పాలేపు రవీందర్, బొల్ల శ్రీలత రమేష్, మండల నాయకులు గొనె రాంబాబు, బొట్ల పవన్, భట్టు సాంబయ్య, తిప్పని రవీందర్, మోహన్, సురేష్, బత్తిని కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాము, చాంద్ పాషా, పులి రమేష్, గుంపుల రాజు తదితరులు పాల్గొన్నారు

## చిలకనగర్ లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మరియు టిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడం సిఎం మూర్కత్వానికి పరాకాష్ట

**- అసలైన తెలంగాణ తల్లికి అన్యాయం చేసిన రేవంత్ రెడ్డి**

**- గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం సీఎం మూర?త్వానికి పరాకాష్ట అని, తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి అసలైన తెలంగాణ తల్లికి సీఎం రేవంత్ రెడ్డి అన్యాయం చేశారని గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని మారుస్తూ కాంగ్రెస్ హస్తం గుర్తు తల్లిని సెక్రటేరియట్లో పెట్టిన సందర్భంగా అసలైన తెలంగాణ తల్లికి అన్యాయం జరిగిందని ప్రతాపరెడ్డి మంగళవారం గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకంచేసి పూలమాలవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు అసత్యపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తలరాతను మారుస్తానని చెప్పి అసలైన తెలంగాణ తల్లి రూపాన్ని మార్చారని వంటేరు ప్రతాపరెడ్డి మండిపడ్డారు. తెలంగాణ అస్తిత్వాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలోని బాసులకు తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లిని మార్చడం తెలంగాణ నేల అస్తిత్వం ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. రాజసం ఉట్టిపడే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి ధనికంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బదులుగా హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్లో ప్రతిష్టించడం సిగ్గుచేటని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 14 సంవత్సరాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రాజీలేని పోరాటం చేసి చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రం అంటే బతుకమ్మకు ప్రతీకగా, తెలంగాణ రాష్ట్రం అంటే పాడి పంటలకు ప్రతీకగా, తెలంగాణ రాష్ట్రం అంటే రాణి రుద్రమదేవి పోరాటం గుర్తుకు వచ్చేలా, తెలంగాణ తల్లి రూపాన్ని ఆరోజు కేసీఆర్ తెలంగాణ భవన్లో ప్రతిష్టించారని ప్రతాపరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను కాలరాసేలా ఉన్నాయని ప్రతాపరెడ్డి రేవంత్ రెడ్డి సర్కారుపై ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ మూర?త్వపు ఆలోచనలు మార్చుకోవాలని, కాంగ్రెస్ తల్లిని తీసివేసి అసలైన తెలంగాణ తల్లిని సచివాలయంలో తిరిగి ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నువ్వు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఇచ్చిన గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, వివిధ మండల పార్టీల అధ్యక్షులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, పిఎసిఎస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొడిమ్యాల మండల స్థాయి సీఎం కప్ - 2024 పోటీలు

**- పల్లె నుండి ప్రపంచ స్థాయికి ఎదిగేందుకే సీఎం కప్ పోటీల నిర్వహణ- తాసిల్దార్ రమేష్**

కొడిమ్యాల డిసెంబర్ 10.(తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల కేంద్రంలోని కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఆవరణలో పల్లె నుండి ప్రపంచ స్థాయికి ఎదిగేందుకే ముఖ్యమంత్రి కప్ పోటీల నిర్వహణ. స్థాయి క్రీడల నిర్వహణకు తోడ్పాటునందిస్తాం- ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి కబడ్డీ విజేత సూరంపేట కబడ్డీ సూరంపేట .కోకో విజేత కొడిమ్యాల వాలీబాల్ విజేత హిమ్మత్రావుపేట్ .కొడిమ్యాల మండల స్థాయి సీఎం కప్ 2024 పోటీలను తాసిల్దార్ రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు కొడిమ్యాల మండల స్థాయి సీఎం కఫ్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి .జూనియర్స్ బాలుర విభాగంలో వాలీబాల్ సీనియర్స్ పురుషుల విభాగంలో కబడ్డీ కోకో క్రీడాంశాలలో పోటీలు నిర్వహించినట్లు ఎంపీడీవో స్వరూప ఎం.ఈ.ఓ శ్రీనివాసులు తెలిపారు .వాలీబాల్ పోటీలకు కొడిమ్యాల, తిమ్మాయి పల్లె, పూడూరు, హిమ్మత్రావుపేట ,తిప్పాయపల్లి, నాచుపల్లి దమ్మాయ్య పేట, నమిలికొండ ,తిరుమలపూర్ గ్రామాల జట్లు పాల్గొన్నాయి. కోకో పోటీలలో కొడిమ్యాల, నాచుపల్లి దమ్మాయిపేట, తిరుమలపూర్ తిమ్మాయి పల్లె ,తిమ్మాయి పల్లె గ్రామాల జట్లు పాల్గొన్నాయి. పోటీలకు కొడిమ్యాల గంగారం తండా, దమ్మయపేట తిప్పాయపల్లె తిరుమలపూర్ తిమ్మాయి పల్లె సూరంపేట గ్రామ జట్లు హాజరయ్యాయి .అంతకు



ముందు కొడిమ్యాల మండల స్థాయి సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాకారులు పల్లె నుండి ప్రపంచ స్థాయిలో రాణించేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొడిమ్యాల మండల స్థాయిలో పాల్గొంటున్న వివిధ గ్రామాల జట్లను వీరు అభినందించారు పోటీలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకొని భవిష్యత్తులో రాణించాలని వారు కోరారు .అనంతరం వాలీబాల్ కబడ్డీ కోకో క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించి క్రీడా పోటీలను తహసిల్దార్ రమేష్, ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డిలు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి బహుమతులు అందిస్తున్నందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్



,ఏంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ఎంపీడీవో స్వరూప ,ఎంఈవో అయిత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు ఆచి విజయేంద్ర ,ఎస్జీఎఫ్ కార్యదర్శి బూట్ల రాజ మల్లయ్య, కొడిమ్యాల గ్రామ కార్యదర్శి వంశీ వర్ధన్, సీనియర్ ప్లేయర్లు.కృష్ణంరాజు ,పోచమల్లు, శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య, శివకృష్ణ, అనుప రెడ్డి, ప్రదీప్ ఉపాధ్యాయులు మన్మధ రెడ్డి ,గాలేటి తిరుపతిరెడ్డి, అంజయ్య ,విమల, రమాదేవి, విజయలక్ష్మి తదితరులతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.విజేతల వివరాలు.సీనియర్ పురుషుల కోకో విభాగంలో కొడిమ్యాల జట్టు ప్రథమ స్థానం దమ్మాయిపేట జట్టు ద్వితీయ స్థానం సాధించారు. పురుషుల కబడ్డీ విభాగంలో సూరంపేట గ్రామ జట్టు ప్రథమ స్థానం, గంగారం తండా ద్వితీయ స్థానం సాధించారు. వాలీబాల్ జూనియర్ బాలుర విభాగంలో హిమాయత్రావుపేట ప్రథమ, నమిలికొండ ద్వితీయ స్థానాలు సాధించారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ డా. కడియం కావ్య..

**-మామునూరు ఎయిర్పోర్ట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ**

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక)కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని న్యూఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ పనుల ప్రారంభం గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్ అవసరాల కొరకు రెండేళ్లలో ఎయిర్ పోర్ట్



పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవలని కోరారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన 863 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం 205 కోట్లతో భూసేకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఎంపీ కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# కమిషన్ల కక్కుర్తితో ఆలస్యం అవుతున్న రిజర్వాయర్ల పనులు

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు డా. ఆరుట్ల దశమంత్ రెడ్డి**

పాలకుర్తి, డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక):స్థానిక శాసనసభ్యురాలు అసెంబ్లీలో చెప్పినట్టుగా జివిస్టీ కి అనుగుణంగా నిధులు పెంచాలనే డిమాండ్ లక్ష్యమే చెన్నూరు పాలకుర్తి రిజర్వాయర్ లను ఏటీఎం లు గా మార్చుకునే ప్రక్రియలో భాగమేనని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు డా. ఆరుట్ల దశమంత్ రెడ్డి ఆరోపించారు. పాలకుర్తి మండలం చెన్నూరు రిజర్వాయర్ ను బిజెపి ప్రతినిధుల బృందం పర్యటించి నిలిచిపోయిన పనులను నిర్మాణ స్థితిగతులను పరిశీలించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా లోని చెన్నూరు, పాలకుర్తి, ఉప్పుగల్లు రిజర్వాయర్ లకు మొదట 370 కోట్లు కేటాయించినప్పటికి రి డిజైన్ పేరుతో 420 కోట్లకు పెంచారని అన్నారు. అయినప్పటికీ నేటికీ పనులు పూర్తికాకపోవడం శోచనీయమని అన్నారు. అసెంబ్లీ లో రిజర్వాయర్ ల ప్రస్తావన తీసుకొచ్చిన శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పెరిగిన జి ఎస్ టి సాకుగా చూపుతూ 620 కోట్లకు వ్యయాన్ని పెంచాలని డిమాండ్ చేయడం రిజర్వాయర్ ను అడ్డుపెట్టుకొని సంపాదన కోసం వేంపర్లాడడమే అని అన్నారు. 0.5 టిఎమ్ సి చెన్నూరు, 0.25 టి ఎమ్ సి పాలకుర్తి రిజర్వాయర్ లు పూర్తయితే 32వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ప్రచారం చేసిన గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పనులు జాప్యం చేస్తూ కాసులకు కక్కుర్తి పడి ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు. నిర్మాణం లో భాగస్వామ్యం అయి మొదట్లో ఎస్.డబ్ల్యూ క్రాంతి కన్ స్ట్రక్షన్స్ పనులను మధ్యలో వదిలేసిన కంపెనీ తో



పాటు ప్రస్తుతం పనులు నిర్వహిస్తున్న జివి ఆర్ కన్ స్ట్రక్షన్స్ కంపెనీ ల స్థితిగతులపై విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అనుకున్న సమయంలో రిజర్వాయర్ లు పూర్తి చేయకపోతే బిజెపి ఆధ్వర్యంలో ప్రజల భాగస్వామ్యంతో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రిజర్వాయర్ పర్యటన పరిశీలన కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడ రమేష్, శోభనబోయిన శివరాజ్, పాలకుర్తి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కొటేశ్వర్ జిల్లా కార్యదర్శి మోడేపల్లి సోమన్న, జిల్లా అధికారప్రతినిధి కదుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కామ్మగాని శ్రీకాంత్, పాలకుర్తి, కొడకండ్ల తొర్రూరు మండలాల అధ్యక్షులు దుంపల సంపత్, పులిగిల్ల ఉపేందర్, పల్లె కుమార్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఐర్నేని రామరావు మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్,ఎస్టీ



మోర్చా అసెంబ్లీ కన్వీనర్ దారావత్ శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ దేవరాజ్, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎల్లయ్య పట్టణ అధ్యక్షుడు పబ్బ సంపత్ బిజెవైఎమ్ జిల్లా కార్యదర్శులు రాణాప్రతాప్, నూకల నవీన్, మహేష్ నాయకులుసమ్మయ్య చారి ఆంజనేయులు రవి నాయక్,ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జిదారులకి న్యాయం చేయాలి



**- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక): ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను సత్వరమే పరిష్కరించి ఆర్జిదారులకి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లా అదికారులను ఆదేశించారు. మంగళవారం వారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ప్రజావాణి అర్జిదారుల నుండి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో పిర్యాదులు తీసుకోవడమే కాకుండా సత్వరమే పరిష్కరించి ఆర్జీ దారునికి న్యాయం చేయాలని సూచించారు. అధికారులు వారం లోపు పరిష్కరించిన అర్జీలకు నివేదిక అందించాలన్నారు. బాధితులు ఎంతో ఆశతో అర్జిలు పెట్టుకోవడానికి కార్యాలయంకి వస్తున్నారని వారికి తగిన సేవ అందించడమే మన ముఖ్యమైన విధిగా భావించి పని చేయ్యాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, ఆసరా పింఛన్లు మరియు ఇతరత్రా మొత్తం కలిపి 36 పిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరు...

ఇల్లంతకుంట – డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నెరం నర్సయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సొల్లు శాంత అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేలు నిర్ణయించి అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ధర్నా కార్యక్రమానికి మండలం నుండి వెళ్తున్న ఆశా వర్కర్లను ఎక్కడికి అక్కడ పోలీసులు నిర్బంధించి అక్రమంగా అరెస్టులు చేయడం హెయమైనా చర్య అని, అలాగే ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ఆరోగ్య తెలంగాణ కోసం వైద్య ఆరోగ్యశాఖలో అహర్నిశలు కష్టపడి అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశాలకు సంవత్సర కాలంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఆశా వర్కర్లు, ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గ్లోబల్ హెల్త్ లీడర్స్ గా ప్రకటించింది, కానీ ఈ ప్రభుత్వాలు మాత్రం వారి సేవలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 23 మంది ఆశలను ముందస్తు అరెస్టు చెయ్యటం జరిగిందని, ఇంక 21 మంది ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ వర్కర్లు చేస్తున్న సేవలను గుర్తించి ఎన్నికల సందర్భంగా వారికి ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసే విధంగా వెంటనే సంబంధిత శాఖ మంత్రులు , అధికారులతో మాట్లాడి ఆశా వర్కర్ల సమస్యలు , డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రభుత్వం ఆశా వర్కర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని సొల్లు శాంత, గన్నెరం నర్సయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు



మంద అనిల్ ఆశావర్కర్ల యూనియన్ మండల ఉపాధ్యక్షులు కట్కూరి కస్తూరి నాయకురాలు గొర్రె లక్ష్మి, పద్మ, మల్లవరపు రేణుక, మమత, రేణుక,భారతి, లావణ్య సీఐటీయూ నాయకులు అబ్బసాని రవి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట లో సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**- క్రీడాకారులలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు పోటీలు .ఎంపీడీవో జయరాం నాయక్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి 11 మహబూబ్నగర్ జిల్లా. నవాబుపేట మండల కేంద్రంలోఅట్టహాసంగా సీఎం కప్ 2024 క్రీడలను నిర్వహించిన మండల అధికారులు. క్రీడాకారులలోని నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పోటీలుఉపయోగపడతాయని నవాబుపేట ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ప్రభుత్వ బాలికల కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రాంగణంలో సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. క్రీడాకారులనైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కప్ పోటీలు గ్రామీణ జిల్లా రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే 7 ,8 తేదీలలో గ్రామస్థాయి క్రీడాకారుల కు పోటీలని,రశాంచి నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి ప్రస్తుతం మండల స్థాయిలో క్రీడలలో ఆడించడం జరుగుతుందని 10, 11,తేదీలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలు జరుగుతాయని ఇందులో వాలీబాల్ కబడ్డీ ఖోకో షార్ట్ పుట్ డిస్క్ త్రో జవలింతో తదితర క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయి సీఎం క పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఆటలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు.మండల విద్యాధికారి,నాగ్య నాయక్ మాట్లాడుతూ 150 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఒలంపిక్స్ లో పథకాలు చాలా తక్కువగా వచ్చాయని ఆ లోటును తొలగించడానికి గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ క్రీడలు ఏర్పాటు చేశారని ఈ క్రీడలను ఉపయోగించుకొని తమ నైపుణ్యాలను క్రీడాకారులు వెలికి తీసి విజయాలు సాధించాలని సూచించారు. ఆటలు మానసిక ఉల్లాసాన్ని శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని మండల తాసిల్దార్ శ్రీనివాసులు తెలియజేశారు. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పంచాయతీరాజ్ మరియు పోలీస్ అధికారి ఎస్ఐ విక్రమ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హర లింగం వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ గ్రామ ప్రజా ప్రతినిధులు మండలంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడాకారులు విద్యార్థులు పీఈటీలు పీడీలు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు విపత్కర పరిస్థితుల్లో ఉపయోగ పడుతుంది

**- రాజగోపాల్ పేట పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు కదారి తిరుపతి రెడ్డి**

నంగునూరు, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):పొదుపు చేస్తే విపత్కర పరిస్థితుల్లో ఉపయోగ పడుతుందని రాజగోపాల్ పేట పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు కదారి తిరుపతి రెడ్డి, సి డి ఎఫ్ అధికారి జి. రేణుక అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామ పురుషుల పొదుపు సంఘంలో వడ్లకొండ రాజు అనే సభ్యుడు ఇటీవల మరణించినందున అతనికి చెల్లించాల్సిన అభయనిధి (విపత్తు సహాయం) పది వేలు, సామూహిక నిధి క్షేం మిప్పై వేలు, పొదుపులు, బోనస్ లు మొత్తం కలిపి రూ. 49,830=00 నర్మెట పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు బాలయ్య, ఉపాధ్యక్షుడు పర్శరాములు ఆధ్వర్యంలో రాజు తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో సభ్యులుగా చేరి పొదుపు చేయడం వల్ల ఆపద సమయంలో



కుటుంబం మీద ఆర్థిక భారం పడకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం కనకయ్య, రాజేందర్, ధన్ రాజు, మల్లేశం, చారి, కుమార్, సంఘ గణకుడు రఘురాములు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్పు క్రీడలను ప్రారంభించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి





కొండపాక, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని వేద ఇంటర్నేషనల్ పాఠశాల ఆవరణలో వెంకటేశ్వర్లు తహసిల్దార్, దిలీప్ నాయక్, మల్లికార్జున్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరెడ్డి, సత్తయ్యల ఆధ్వర్యంలో మండల సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కుకునూరుపల్లి, కొండపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వాసరి లింగారావులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అట్ట హాసంగా ప్రారంభించారు. అనంతరం అధికారులు వర్కెస్ ప్రజా ప్రతినిధులుగా విద్యార్థుల్లో మమేకమై ఆటలాడారు. వాళ్ళ చిన్నతనాన్ని గుర్తు చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి పేదవాడికి చేదోడు వాదోడుగా ఉండేందుకు అనేక గ్యారెంటీలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు చదువుతో పాటు క్రీడాలలోను ప్రోత్సహిస్తుందన్నారు. పీడీలు భాస్కర్ రెడ్డి, ఉప్పలయ్య, రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఉమ్మడి మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు కబడ్డీ పోటీలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆటలలో పాల్గొని గెలుపొందిన వారికి కప్పు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి రూపం మార్చడం పై నిరసన వ్యక్తం చేసిన బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక ): తెలంగాణ తల్లి రూపం మార్చడం పై సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఎంజి రోడ్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో మరియు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత పదేళ్ల పాటు ప్రజల చే తల్లిగా పూజలు అందుకున్న తెలంగాణ తల్లి రూపం మార్చవలసిన అవసరం ఎందుకు వచ్చిందని అన్నారు. ఎక్కడైనా తల్లి రూపం మారుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ను లేకుండా నూతన విగ్రహం రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భిక్షం, శోభ, శారద, నాగమ్మ, స్వాతి, వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, గోపగాని పాపయ్య, తండు కృష్ణ, పోతు సాగర్, లతీఫ్, పొన్నాల



ముత్తా రెడ్డి, కుక్కడపు రాములు, అనిల్, జ్యోతుల రూపేష్, మేకలప్రశాంత్, ఉల్లి రామాచారి, సిద్దిరాల భూపతి కుమార్, సందీప్, కోసల శ్రీనివాస్, పెప్పి శివన్న, కళ్యాణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్ : ఎమ్మెల్యే బండారి

**- అభివృద్ధిలో నంబర్ వన్ చిల్కానగర్ డివిజన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో సుమారు 20 లక్షల వ్యయంతో పలు వీధుల్లో నూతన సివరేజ్ పైప్ లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గారితో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ సారధ్యంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రశంసిస్తూ వారు ఎప్పుడూ ప్రజలతో మమేకమై ప్రజల మధ్య ఉంటూ, డివిజన్లోని సమస్యలను ఓ ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకుంటూ మరియు పార్టీ నాయకులను అందరిని కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారని కొనియాడారు.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో చిల్కానగర్ డివిజన్లో సుమారు 80 కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు, ఈరోజు సుమారు 20 లక్షల వ్యయంతో సివరేజ్ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలుపుతూ చిల్కానగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిధుల సేకరణలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి డివిజన్ ప్రజల తరఫున మరియు మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో హెచ్ఎమ్ డబ్ల్యు ఎస్ అధికారులు %+వీ% సంతోష్ కుమార్ , %ఈ+వీ% రజనీకాంత్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆశా వర్కర్లకు లెప్రసీ,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే ఇవ్వాలి

**- సయ్యద్ రన్ మియా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 10ఆశ వర్కర్లకు లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఆశా వర్కర్లతో కలిసి మఠంపల్లి.ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పిహెచ్సి డాక్టర్ సుధాకర్ నాయక్.వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఆ సందర్భంగా సయ్యద్ రన్ మియా.మాట్లాడుతూ గతంలో సర్వే చేసిన లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆషాలతో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా పెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో చేసిన సర్వేల పైసలు ఇవ్వకుంటే ఇప్పుడు చేయాల్సిన లెప్రసి సర్వేచేయమని చెప్పడం జరిగిందన్నారు.ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు గత 30 సంవత్సరాల నుండి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గత 20 సంవత్సరాల నుండి ఆశలు ఎన్ హెచ్ ఎం స్కీములో భాగంగా పనిచేస్తున్నారు. కరోనా లాంటి మహమ్మారి కాలంలోకూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించారు. డబ్ల్యూహెచ్ఓ సంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్



హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించింది. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ఆశాలను నేటికీ గుర్తించడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి, లెప్రసి సర్వే డబ్బులను వెంటనే చెల్లించి, పనికి తగ్గ పారితోషకం కాకుండా కనీస వేతనాలు అమలు చేసి నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుర్రి వినోదతో పాటు బి ఝాన్సీ ఎం భవాని ఫాతిమా స్వరాజ్యలక్ష్మి పి నాగమణి టి ఉమా సునీత రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బి.ఐ. ఎ.టి.ఎం.ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 10, తెలంగాణ పత్రిక జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.టి.ఎం. ను సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు,మంగళవారం బ్యాంక్ రీజనల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్తాతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏ.టి.ఎం.ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన ఏ.టి.ఎం. ఉద్యోగులకు, అధికారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, జిల్లా కలెక్టరేట్ కు వచ్చే వారికి, ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ విజయ్ భాస్కర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, బ్యాంకు మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 12 లోపు పోలింగ్ కేంద్రాలపై సమర్పించాలి

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
### -డిసెంబర్ 17న తుది పోలింగ్ కేంద్రాల ప్రచురణ



గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల, డిసెంబర్10.( తెలంగాణ పత్రిక):గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం గుర్తించిన పోలింగ్ కేంద్రాల పై ఉన్న అభ్యంతరాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిసెంబర్ 12 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 260 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 260 గ్రామాలలోని 2268 వార్డులలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలను గుర్తించి డ్రాఫ్ట్ జాబితా విడుదల చేశామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ జాబితాను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 12 లోపుతెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 200 ఓటర్ల వరకు 1734 పోలింగ్ కేంద్రాలు , 400 ఓటర్ల వరకు 468 పోలింగ్ కేంద్రాలు ,650 ఓటర్ల వరకు 76 పోలింగ్ కేంద్రాలు, మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఈ వివరాలను పార్టీల కార్యకర్తలకు అందజేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు సందేహాలు ఉంటే డిసెంబర్ 12 లోపు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 13న అభ్యంతరాల పై సంబంధిత మండలాల ఎంపీడీఓ అధికారులు స్క్రూటినీ ని పూర్తి చేసి నివేదిక అందించాలని, డిసెంబర్ 16 లోపు జిల్లా కలెక్టర్ ఆమోదంతో తుది నిర్ణయం తీసుకొని డిసెంబర్ 17న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎంపీడీఓల ద్వారా తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డి.పి.ఓ. శేషాద్రి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సి.హెచ్ ప్రకాష్, టిఆర్ఎస్ ప్రతినిధి రాజన్న, భాజపా ప్రతినిధి గోపి, సిపిఎం ప్రతినిధి రాజశేఖర్, టిడిపి ప్రతినిధి , వివిధ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలి

### -అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల వినతి



డిసెంబర్, 10గద్వాల టౌన్తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల జిల్లా గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు అనేక పత్రికలలో వార్తలు వస్తున్న విషయం పట్ల స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మార్కెట్ యార్డ్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వి. నరసింహులు కి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కాపాడాలని వినతిపత్రం అందజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవేళ అదే జరిగితే రైతల పక్షణ కబ్జాదారుల మీద ఎంతటి పోరాటం చేయడానికి సరితమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని కబ్జాదారులను హెచ్చరిస్తున్నామని గద్వాల వ్యవసాయ మార్కెట్ రైతులకు గుండెకాయ లాంటిది అలాంటి ఆక్రమణదారులు ఎంతటి వారైనా రైతుల పక్షాన యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్నట్టు గత పది సంవత్సరాల నుండి ఈ తతంగం నడుస్తూనే ఉన్నది జిల్లా నడిబొడ్డున ఇంత తతంగం నడుస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు ఈ ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నది ఎవరు వారికి ముట్టిన వాటా ఎంత ఇవన్నీ గద్వాల రైతులకు తెలియాలి వ్యవసాయ మార్కెట్ కాంపౌండ్ కూలగొట్టిన ఇంతవరకు చర్యలు లేవంటే సంబంధిత అధికారులకు వాటా ముట్టిందేమోననిపిస్తుంది మార్కెట్ అధికారులు స్పందించకపోతే రైతుల పక్షాన సరితమ్మ నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి గోనుపాడు శ్రీనివాస్ గౌడ్ అల్వాల రాజశేఖరరెడ్డి భాస్కర్ యాదవ్ డి.ఆర్.శ్రీధర్ ఖలీం కృష్ణమూర్తి, కపట్రాల వెంకట్రాములు నందిన్నె రాజశేఖర్ నారాయణ వడ్డే కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఇండ్లు యాప్ సర్వే ను పరిశీలించిన ఖమ్మం ఆర్డీవో



తెలంగాణ పత్రిక ప్రతినిధి, /ఖమ్మంఈరోజు తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు, గ్రామాల్లో , జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లు యాప్ సర్వే ను ఖమ్మం ఆర్డిఓ పరిశీలిస్తూ కొన్ని సూచన,సలహాలు అధికారులకు ఇచ్చారు. సర్వే తోరగా, జాగ్రత్తగా పూర్తి చేయాలిని ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో తో పాటు తహసీల్దార్ , కూడా పాల్గొన్నారు

# స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ డి ఆర్ డి ఏ



హనుమకొండ జిల్లాప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక)హ్యూమన్ రైట్ డే లో భాగంగా నవంబర్ 19 నుంచి వెళ్లి డిసెంబర్ 10 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా హనుమకొండ డి ఆర్ డి ఎ, డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో 100% మరుగు దొడ్లు ఉపయోగించినటువంటి బెనిఫిసర్ని గుర్తించి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను మాట్లాడుతూ స్వచ్ఛత అనేది నిరంతర ప్రక్రియ మరుగు దొడ్లు మరియు తడి చెత్త పొడి చెత్తపైన ప్రజల అవగాహన కలిగి సక్రమంగా ఉండాలని స్వచ్ఛత వైపు హనుమకొండ జిల్లాను తీసుకువెళ్లాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ, ఏఓ, కార్యాలను సూపర్డెంట్లు, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్, సిబ్బంది, బెన్ఫిషరీస్ పాల్గొనడం జరిగింది.

# రేపు ఎల్లుండి వైజ్ఞానిక మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శన..

### -విధ్యార్థులను సంసిద్ధులను చేయండి జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్

తెలంగాణ పత్రిక ప్రతినిధి.11 మహబూబ్నగర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ అన్ని మేనేజ్మెంట్ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లకు, ప్రిన్సిపాల్స్, జిల్లా స్థాయి రాజ్యస్థరియా బాల్ వైజ్ఞానిక ప్రదర్శని,జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ మరియు ప్రాజెక్ట్ కాంపిటీషన్ 2023-24 ఈ రెండు విజ్ఞాన ప్రదర్శనలు ఈనెల 12 13వ తేదీలలో ఫాతిమా విద్యాలయం, క్రిస్టియన్ పల్లి మహబూబ్నగర్ నందు నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి ఏ. ప్రవీణ్ కుమార్ తెలియజేశారుజిల్లా స్థాయి రాజ్యస్థరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శని (ఆర్ఎస్బీవీపీ ) 2024-25 లో పాల్గొనుటకు విధివిధానాలు సంబంధిత అధికారులతో ఉంటాయని తెలియజేశారు.ఇన్స్పైర్ అవార్డులు 2023-24 సంవత్సరానికి మంజూరైన %×చీఽూ×=జు% అవార్డులు,జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ మరియు ప్రాజెక్ట్ కాంపిటీషన్ 2023-24 ఈ రెండు విజ్ఞాన ప్రదర్శనలు ఈనెల 12, 13 వ తేదీలలో నిర్వహించనున్నామని, దీనిలో జిల్లాలోని ప్రతి ప్రాథమికోన్నత మరియు ప్రతి ఉన్నత పాఠశాల కచ్చితంగా పాల్గొనవలసిందిగా ఆదేశించడం అయినది . వీటికి విద్యార్థులను సంసిద్ధం చేసి అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఏ,ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాసులుని 8897155001 సంప్రదించాలని తెలిపారు.

# ఆశా వర్కర్ ల ముందస్తు అరెస్టులు..



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 10 తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాల నుండి చలో అసెంబ్లీకి తరలి వెళ్తున్న ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల నెలసరి జీతాలు 9000 రూపాయలు మాత్రమే ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో భాగంగా అధికారం రాగానే ఆశా వర్కర్ల జీతాలను 18000 రూపాయలు పెంచుతూ ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనే వాటిని అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మమ్మల్ని అరెస్టు చేయడం కరెక్ట్ కాదని వాపోయారు. ఇట్టి అరెస్టులో ఆశా వర్కర్లు హెప్సీ, భూలక్ష్మి, రుచిత, మానస, హఫీజ్, లావణ్య, పద్మ, కమల, స్వప్న, మంగ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ గట్టు మండల కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

### -బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్



డిసెంబర్, 10గద్వాల/గట్టుతెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో బి.ఆర్.యస్ జిల్లా నాయకులు బండారి సునంద్ మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రతి నీయోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ గట్టు మండల కేంద్రంలోని ఏర్పాటు చేయాలి అని అన్నారు ఎందుకు అంటే ఆసియా ఖండంలోనే విద్యలో వెనుకబడింది అని అందరికి తెలుసు కాబట్టి విద్యలో గట్టు మండలలోని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలి అంటే స్థానికంగా ఉండాలి అని డిమాండ్ చేశారు కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం స్వలాభం కోసం కాంట్రాక్టు లో కమిషన్ ల కోసం వేరే మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి అని కంకణం కట్టుకున్నారు రోడ్డు రవాణా లేని అస్సలు అటవీ ప్రాంతంలో ఉన్న దగ్గర ఇంటిగ్రెట్ రెసిడెన్షియల్ స్కూల్ పెడితే విద్యార్థులు ఎలా వెళ్ళాలి అని అన్నారు అన్ని విధాలుగా రవాణా సౌకర్యం కలిగిన గట్టు మండలములో నిర్మించాలి కాబట్టి వేంటనే గట్టు మండల కేంద్రంలో ఏర్పాటు చేసి గట్టు మండల రుణం తీర్చుకోవాలి అని డిమాండ్ చేశారు గట్టు మండల కేంద్రంలోని విద్యార్థులు ఎదుగుదల కొందరి ప్రజా ప్రతినిధులకు జీర్ణించుకోలేని నాయకులు ఎందుకు అసెంబ్లీలో ఉన్నట్టు కాబట్టి వేంటనే గట్టు మండలలోని ఏర్పాటు చేయాలి అని బండారి సునంద్ డిమాండ్ చేశారు మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్ట వలసి వస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రేమరాజు మోజీష్ తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం.

### -గ్రామీణ క్రీడాకారులలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు సీఎం క పోటీలు . ఎంపీడీవో జయరాం నాయక



తెలంగాణ పత్రిక ప్రతినిధి 11 మహబూబ్నగర్ జిల్లా. నవాబుపేట మండల కేంద్రంలోఅట్టహాసంగా సీఎం కప్ 2024 క్రీడలను నిర్వహించిన మండల అధికారులు. గ్రామీణ క్రీడాకారులలోని నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పోటీలుఉపయోగపడతాయని నవాబుపేట ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ప్రభుత్వ బాలికల కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రాంగణంలో సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయాలని ఉద్దేశంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కప్ పోటీలు గ్రామీణ జిల్లా రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే 7 ,8 తేదీలలో గ్రామస్థాయి క్రీడాకారుల కు పోటీలని,ర్వహించి నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి ప్రస్తుతం మండల స్థాయిలో క్రీడలలో ఆడించడం జరుగుతుందని 10, 11, 12 తేదీలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలు జరుగుతాయని ఇందులో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయి సీఎం క పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.ఆటలలో గెలుపు ఓటములు సహజమని ఓడినంతమాత్రాన బాధపడకూడదని ఓటమితోనే పాఠాలు నేర్చుకొని గెలుపుకు సోపానాలుగా చేసుకోవాలని రాయిని సుత్తితో కొడుతూ ఉలితో చెక్కినప్పుడు ఎన్నో దెబ్బలకు ఓర్చి చివరగా మంచి శిల్పంగా తయారవుతుంది అలానే క్రీడాకారులు కూడా గెలుపు ఓటములను తమ విజయంగా మలుచుకోవాలని అన్నారు. మండల విద్యాధికారి,నాగ్య నాయక్ మాట్లాడుతూ 150 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఒలంపిక్స్ లో పథకాలు చాలా తక్కువగా వచ్చాయని ఆ లోటును తొలగించడానికి గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ క్రీడలు ఏర్పాటు చేశారని ఈ క్రీడలను ఉపయోగించుకొని తమ నైపుణ్యాలను క్రీడాకారులు వెలికి తీసి విజయాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక ఆరోగ్యాన్ని ఇస్తాయని క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి కూడా వేదికగా క్రీడా పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. మండల తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో సీఎం క పోటీలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పంచాయతీరాజ్ పోలీస్ అధికారి ఎస్ఐ విక్రమ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరి లింగం తులసి రామ్ నాయక్ గ్రామ ప్రజా ప్రతినిధులు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల క్రీడాకారులు విద్యార్థులు పీఈటీలు పీడీలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కులే మానవ హక్కులు...

### -డిబిఎఫ్ రాష్ట్ర
### -ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్.




హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక)సమాజంలో మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన మానవ సమాజంలో దళితులకు హక్కులను ప్రసాధించిన మహాను భావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని దళితుల హక్కులే మానవ హక్కులని, వివక్షత లేని మానవ సమాజ నిర్మాణమే అసలైన లక్ష్యమని ఉద్యమించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అన్నారు.మంగళవారం హసన్పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిబిఎఫ్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ డిసెంబరు 10 1948 లో ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రకతించిందని, భారత రాజ్యాంగం రచించి డెబ్బై అయిదు సంవత్సరాలు గడుస్తున్న నేటికి దళితులపై దాడులు దౌర్జన్యాలు, హత్యలు అత్యాచారాలు పరంపరంగా కొనసాగు తున్నాయన్నారు. భారత రాజ్యాంగం రూపంలో దళితులకు హక్కులను ప్రసాదించక పోయుంటే ఈ మనువాధుల కుట్రలకు దళిత జాతి బలై పోయేదని, స్వేచ్ఛ, సమానత్వం కోసం గళం ఎత్తి నినదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, డిబిఎఫ్ నాయకులు ఇసంపల్లి కిరణ్, చుంచు కృష్ణ, క్రాంతి, సందెల పౌలు,అరే సంతోష్, రాజయ్య, చంటి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి.

### -రాజకీయ పార్టీలను కోరిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం డిసెంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డి పి ఓ దేవ్ రాజ్ లతో కలసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 174 గ్రామ పంచాయతీలు, 1556 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 1451తో పాటు అదనంగా 26 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదాజాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో రక్తదానం చేయడం అభినందనీయం

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా ట్రెజరీ శాఖ అధికారులు, సిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపద సమయంలో మరొకరికి రక్తం అవసరమని, అలాంటి రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారని అన్నారు. ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ కోరారు. జిల్లా కోశాధికారి కార్యాలయం సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఎం.రాజన్న, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, టీ.ఎన్.జి.ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎస్.టీ.ఒ. సాయిరెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ దేవేందర్, డాక్టర్ పి.వి.నరసింహం, ట్రెజరీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తల్లి వద్దు.. తెలంగాణ తల్లి ముద్దు..





-చొప్పదండి తాజా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్.
-నమిలికొండ 'లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం..

కొడిమ్యాల డిసెంబర్ 10. (తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండలంలోని నమిలి కొండ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పాలాభిషేకం చేశారు.అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలోనే కెసిఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భరతమాత ఏ విధంగా భారతదేశానికి ఉందో అలాగే తెలంగాణకు కూడా తెలంగాణ తల్లి ఉండాలని కవులు కళాకారులు మేధావులతో మేథో మధనం చేసి తెలంగాణ ప్రజల బతుకులో భాగమైన బతుకమ్మ ను, అనేక రకాల అంశాలనుజోడించితెలంగాణతల్లినిఏర్పాటుచేసుకున్నాం..ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి కేసిఆర్ ఆనవాళ్లను లేకుండా చేయాలనే దుర్మార్గపు ఆలోచన చేసి తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ తల్లి గా ఏర్పాటుచేసి మన బతుకులు భాగమైన బతుకమ్మను తొలగించి ఇలా చేయడం సరికాదన్నారు.రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆంక్షలు విరుద్ధంగా ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు 2007 లో తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ కెసిఆర్ ఈ రాష్ట్ర మేధావులతో అందరితో చర్చించి రూపకల్పన చేసినటువంటి తల్లి తెలంగాణ తల్లి. ఎన్నికల హామీలలో మీరు చెప్పినటువంటి హామీలు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పేదలకు ఇస్తానని చెప్పిన ఇల్లు,మహిళలకు గృహలక్ష్మి కింద ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు, మరియు స్కూటీలు, రైతు భరోసా,పెన్షన్లు డబుల్,చేస్తాం అని చెప్పిన వాగ్దానాలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటూ.కెసిఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నాడు.కెసిఆర్ ను తెలంగాణను వేరువేరుగా చూడలేమన్నారు.కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి ముద్దు అని.. జై తెలంగాణ జై కేసీఆర్ అని నాయకులు కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ ఒల్లాల లింగాగౌడ్, నాయకులు మల్యాల నరేష్, చింతపండు ఆదయ్య,మల్యాల లింగయ్య,పరదేశి, కొత్తూరి, స్వామి, అంజన్ కుమార్, చాంద్ పాషా,ప్యాట అంజి,రోడ్డ శరత్, మొగిలిపాలెం రమేష్,స్రవంతి, రాచకొండ చందు,అఖిల్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవాబుపేట మార్కెట్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ చూసుకుంటాం...

-దాతలు సహకరిస్తే మార్కెట్ కు వచ్చే రైతులకు ఉచిత మధ్యాహ్న భోజనం



తెలంగాణ పత్రిక ప్రతినిధి.11మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మాపై ఉందని, నూతన మార్కెట్ చైర్మన్ హరి లింగం తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి మార్కెట్ కు వచ్చే రైతులకు మరుగుదొడ్లు లేక ముఖ్యంగా మహిళలకు చాలా ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన చైర్మన్ హర లింగం త్వరలో ఆ సమస్యకు పరిష్కారం చూపుతానని అలాగే మార్కెట్ యార్డు ముందుగల కమర్షియల్ షాప్స్ నుండి చెత్తాచెదారం మార్కెట్ యార్డుకు ప్రహరీ గోడ లేనందున రోడ్డుపై నుండి వచ్చే చెత్త మొత్తం మార్కెట్లోకి కొట్టుకు వచ్చి రైతులకు ఇబ్బంది కలుగజేస్తున్నాయని తెలియజేశారు. అలాగే త్వరలో ప్రహరీ గోడ నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని అలాగే రైతులు ధాన్యాన్ని నిలువచేసే షెడ్లు కూడా శిథిలావస్థలో ఉన్నాయని మార్కెట్ చివరలో గల పాత కొనుగోలుదారుల ఆఫీసులు కూడా శిథిలావస్థలో పెచ్చులూడి కింద పడి ప్రమాద స్థాయిలో ఉన్నాయని వాటిని కూడా దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన మాటల్లో ప్రజలు నాయకులు రైతులు సహకరిస్తే వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని రైతులకు మధ్యాహ్న భోజనం విషయంలో దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.

# కొడిమ్యాలలో 108 అంబులెన్స్ ప్రారంభం...

-అత్యవసర సేవలు వినియోగించుకోవాలి
-ఆరోగ్య సేవలను మరింత అందుబాటులోకి తేవడమే కాంగ్రెస్ లక్ష్యం : మేడిపల్లి సత్యం



కొడిమ్యాల డిసెంబర్ 10. (తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల ప్రజల ఎన్నో సంవత్సరాల కోరిక ప్రత్యేక 108.అంబులెన్సు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో కొత్త అంబులెన్సు వాహనం కొడిమ్యాల ప్రజలకు అందుబాటులోకి మంగళవారం నుండి అందుబాటులోకి రానుంది ప్రభుత్వం కేటాయించిన నూతన అంబులెన్సు వాహనాన్ని పూడూర్ లోని బస్టాండ్ ముందు చౌరస్తా వద్ద (ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని గతంలో ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే జగిత్యాల నుండి మల్యాల నుండి వచ్చేవరకు క్షతగాత్రులు ఎదురుచూసే పరిస్థితి ఉంటుండే అది దృష్టిలో ఉంచుకొని కొడిమ్యాల మండలానికి ప్రత్యేక అంబులెన్సు వాహనం అందుబాటులోకి తిసుకరావడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ప్యాక్స్ చైర్మెన్ మెన్నేని రాజానర్సింగరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,పి సి సి సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి,మల్లిఖార్జున్ రెడ్డి,కడారి మల్లేశం,భూషణ్ రెడ్డి, పిడుగు ప్రభాకర్రెడ్డి,చంద్రమోహన్రెడ్డి,ముత్యంశంకర్,అయిలయ్య,జితేందర్ రెడ్డి,జామల్పూరి రాజేందర్,అనుమల్ల అజయ్,కవ్వం మధు, అబ్బిడి లక్ష్మారెడ్డి, మ్యాక రమేష్,మహేష్,వెంకట్ రెడ్డి, దుమాల నర్సయ్య, రాజమల్లు,శాదుల్లా సంతోష్, లడ్డు. ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల వ్యవధిలో 9 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు...



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక)ఏఐఫ్డిఎస్ గ్రేటర్ హైదరాబాద్ కమిటి ఆధ్వర్యంలో కార్పొరేట్ కళాశాలల దోపిడీ విద్యార్థుల ఆత్మహత్యలు అనే అంశంపై తాండ్ర రామచంద్రయ్య భవన్ మియాపూర్ లో రౌండ్ టేబుల్ సమావేశం కామ్రేడ్ యం.శ్రీకాంత్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఫ్డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురలి, ఎన్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్, ఏఐఎస్ఎఫ్ శేర్లింగంపల్లి మండల కార్యదర్శి ధర్మ తేజ, ఏఐడిఎస్ఓ రాష్ట్ర నాయకులు నాగరాజు పలు సంఘాల విద్యార్థి నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పల్లె మురళి,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 49 మంది ఇంటర్ విద్యార్థులు మృతి చెందిన ప్రభుత్వం నిమ్మకు నిరచినట్టు ఉండడం సిగ్గుచేటు ఈ రెండు నెలల వ్యవధిలో సుమారు 9 మంది విద్యార్థులు మాదాపూర్ కొండాపూర్ మియాపూర్ బాచుపల్లి నిజాంపేట్ లాంటి జంట నగరాల్లో ఆత్మహత్యలకు పాల్పడ్డ సంబంధించిన అధికారులు ఎందుకు ఈ ఆత్మహత్యలు చూసి స్పందించడం లేదు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ కూడా ప్రయత్నం చేస్తుంది కాబట్టే విచ్చలవిడిగా ప్రైవేటు కళాశాలలకు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. ఫలితంగా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర కార్పొరేట్ కళాశాలలో నడ్డి విరిచి ఫీజులు వసూలు చేస్తున్నారు వసూలు చేసిన ఫీజులకు కనీస వసతులు కూడా ప్రైవేటు కళాశాలలో ఉండటం లేదు ప్రతి ప్రైవేట్ రెసిడెన్షియల్ హాస్టల్లో పిల్లలు చర్మ వ్యాధులు ప్రబలి ఇబ్బందులు పడుతున్నారు. సరైన లెక్చరర్లను యాజమాన్యం ఏర్పాటు చేయక క్లాసులు అర్థం కాక ఇబ్బందుల పాలవుతున్నారు పైగా ఫీజుల వేధింపులు మార్కుల ఒత్తిడి కారణంగానే విద్యార్థులు మరణిస్తున్నారు.ఏఐడిఎస్ఓనాగరాజు, మాట్లాడుతూ నగరంలో కార్పొరేట్ విద్యా వ్యవస్థ కుటుంబ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తుందని ఫీజు నియంత్రణ లేకపోతే ఈ కార్పొరేట్ కళాశాలలో జలగల తల్లిదండ్రుల రక్తాన్ని పీల్చడానికి ఎద్దేవా చేశాడు. ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పవన్, మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మహత్యలకు కాలేజీ యజమాన్యం తో పాటు ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలి సంబంధించిన అధికారులు సరిగా పనిచేయకపోవడం వల్లనే యజమాన్యం విద్యార్థులపై ఫీజుల ఒత్తిడి మార్కుల ఒత్తిడి గురి చేయడం ములనే విద్యార్థులు మరణిస్తున్నారు అని అన్నారు.ఏఐఎస్ఎఫ్ ధర్మ తేజ, మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మహత్యలు ఆగాలి అంటే యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆత్మహత్య జరిగిన మృతదేహాలకు వెలకడుతున్న కార్పొరేట్ మాఫియాని వామపక్ష ఉద్యమాల ద్వారానే ఎండగట్టగలుగుతాం అన్నారు.సమావేశం అధ్యక్షులు యం. శ్రీకాంత్,మాట్లాడుతూకార్పొరేట్ కాలేజీలు తమ వైఖరిలో మార్చుకోకపోతే ఉమ్మడి కార్యక్రమాల ద్వారా బుద్ధి చెప్తామని విద్యార్థులకు అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేట్ కాలేజీలకు సమావేశం పక్షాన హెచ్చరించారు..

# నెలాఖరు లోగా రబీ 2022-23 టెండర్ ధాన్యాన్ని బిడ్డరుకు అప్పగించాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-10 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 31లోగా రబీ 2022-23 సీజన్ కు సంబంధించి పెండింగ్ టెండర్ ధాన్యాన్ని తప్పని సరిగా బిడ్డరుకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న ఆక్షన్ ధాన్యం పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రబీ సీజన్ 2022-23 కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 60% ఆక్షన్ ధాన్యం లిఫ్ట్ చెయ్యడం జరిగింది, పెండింగ్ ఉన్న 40% నిర్దేశిత గడువు డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు వారికి కేటాయించిన టెండర్ ధాన్యాన్ని వెంటనే బిడ్డరుకు అప్పగించాలని, ఆలస్యం చేస్తున్న రైస్ మిల్లులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.టెండర్ ప్యాడి గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలోజిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ బి ఆర్ యస్ ముఖ్య నాయకులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహానికి నిరసనగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు 1వ డివిజన్ ఎర్రగట్టు గుట్ట సెంటర్ లో బి ఆర్ యస్ పార్టీ తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట బి ఆర్ యస్ పార్టీ ముఖ్య నాయకులు సంగాల విక్టరీబాబు మాట్లాడుతూతెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని తన మోస పూరిత హామీలతో అధికారం లోకి వచ్చాక కూడా తన ప్రవర్తన మారటం లేదు అని మండిపడ్డారు. నాడు సోనియా గాంధీని బలి దేవత అని నేడు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు చేయడానికి సిగ్గు అనిపిస్తలేదా అని ప్రశ్నించారు...? తెలంగాణ తల్లి విగ్రహం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనో భావాలను దెబ్బతీస్తూ, మహిళాభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మా ప్రభుత్వం అనడానికి నీకు నోరేలా వచ్చింది? తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకో వాటిని మార్చి చరిత్ర ని మార్చాలనుకోవటం నీ మూర?త్వం. నీకు ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న మీ ప్రవర్తన మార్చు కోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ మాజీ జిల్లా అత్మ ఛైర్మన్ కందుకూరి చంద్ర మోహన్, హాసన్ పర్తి బి ఆర్ యస్ మండలం అధ్యక్షులు బండి రజినికుమార్, చల్లా వెంకటేశ్వర రెడ్డి, 55 వ డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్, 65 వ డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు, సూరం వాసుదేవరెడ్డి, చుంచు విజేందర్, చుంచు రవి, బి ఆర్ యస్ యూ జెట్టి రాజేందర్, ఎర్రగట్టు గుట్ట అధ్యక్షులు మూల దేవేందర్, తోట నాగరాజు, గరిగే మురళి, బి అర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

–వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) చాలా కాలంగా కోర్టులో పెండింగ్ లో వున్న కేసులు పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షిదారులు అంగీకార యోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని మరిన్ని వివరాలను కొసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ.ఎస్.పి మనాన్ భట్, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు, శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

# సమీకృత గర్భాదారణ నియమాలపై శిక్షణ..

ఏటూరునాగారం డిసెంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మిషన్ కుటుంబ సంక్షేమం యూనిసెఫ్ మరియు ఆర్మాన్ నాన్ –గవర్నమెంట్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలపై ఒకరోజు శిక్షణ శిబిరం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం మీటింగ్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ శిబిరానికి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, జ్ఞానం మరియు నైపుణ్యాలను మెరుగుపరచుకునే సామర్థ్యం పెంపొందడానికి శిక్షణ ఉపయోగపడుతుందని దీనితోపాటు గర్భిని స్త్రీ ల ప్రమాదకర లక్షణాలను ముందస్తు గుర్తించి తగిన సేవలు అందించడానికి తగిన సమయంలో రెఫెర్ చేసి సుఖ ప్రసవాలు జరగడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రణాళిక బద్ధంగా గర్భిణీ స్త్రీలకు సేవలందించి, ప్రభుత్వ సేవల పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆరోగ్య కార్యకర్తలను జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ కోరారు. శిక్షణ శిబిరంలో జిల్లా తల్లి ఆరోగ్యము మరియు పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, అసంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. పవన్ కుమార్ జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్. రణధీర్, రాష్ట్రం నుంచి విచ్చేసిన మాస్టర్ ట్రైనిస్ పాల్గొన్నారు. మొదలు గర్భిణీ స్త్రీ హిస్టరీ తెలుసుకొనుట , రక్తహీనత, అధిక రక్తపోటు, ప్రసవపూర్వ రక్తస్రావం, మధుమేహం ,మూర్ఛ రోగం, కామెర్లు ,గుండెజబ్బు, క్షయ, మానసిక ఆరోగ్యం, గత సిజేరియన్ సెక్షన్, థైరాయిడ్ మొదలగు ప్రమాదకర లక్షణాలు మరియు వాటి నివారణ చర్యలు గురించి , ఒక్కరోజు శిక్షణ శిబిరంలో డాక్టర్. సంతోషిని డాక్టర్. స్రవంతి డాక్టర్ .సౌజన్య , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు వివరంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, డెమో ఇన్చార్జ్ సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దుర్గారావు పూర్ణ సంపత్ రావు, తల్లి ఆరోగ్యం పోషకాహార మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి డీడియం ప్రవీణ్ డిఇఓ సతీష్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ ప్రత్యేక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10: కామారెడ్డి అర్బన్ మండల స్థాయి సీఎం కప్ పోటీలను నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునిపల్లి మైదానంలో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ పోటీలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పల్లెల నుంచి క్రీడాకారులను ప్రోత్సహించి వివిధ రంగాలలో నైపుణ్యాలను సాధించుట కొరకు'చదువుతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి దోహదపడతాయని వారు విద్యార్థులకు సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు.స్నేహభావంతో క్రీడలను విజయవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలోపాఠశాల హెడ్మాస్టర్ గంగాకిషన్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ హీరాలాల్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభులింగం, లక్ష్మణ్,ఉపాధ్యాయులు జంగం శ్రీశైలం,నవీన్ కుమార్,అశోక్,సునీల్,రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు విద్యార్థుల సమస్యల పై వినతి పత్రం

### -పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్



సుల్తానాబాద్, డిసెంబర్-10 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా జాయింట్ కలెక్టర్ దాసరి వేణు కు విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లుల చెల్లింపు,విద్యార్థుల సమస్యల పై వినతి పత్రం ఇచ్చి కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో అన్ని కలెక్టర్ కార్యాలయాల ముట్టడి లో భాగంగా పలు డిమాండ్ల పైన పెండింగ్ లో ఉన్న విద్యార్థుల రెండు ఏళ్ల ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు 4000 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, తక్షణమే అన్ని బీసీ,ఎస్సీ,మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలని నిర్మించాలని అన్నారు.కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి 20,000 స్కాలర్షిప్ మంజూరు చేయాలని అన్నారు.విదేశీ విద్యకి అన్ని దేశాలకు 20 లక్షల స్టైఫండ్ వెళ్లే వారికి అమలు చేయాలని, ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి కూడా ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థుల స్కాలర్షిప్ 1800 నుండి 15 వేలకు పెంచాలని, బీసీ స్టడీ సర్కిల్ బడ్జెట్ ని 200 కోట్లకు పెంచాలని, ప్రభుత్వమే అన్ని ఉద్యోగ పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్లు తెరవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి సరోజ సత్యనారాయణ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు నోమురి శ్రీధర్,రామగుండం నియోజకవర్గ కన్వీనర్ వింజమూరి సురేష్, పలు మండలాల అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, బీసీ సంఘాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టి అధ్వర్యంలో తెలంగాణ తల్లి కీ పాలాభిషేకం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అధ్యక్షతన మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు కొమ్మెనబోయిన వేణు మాట్లాడుతూ.. తెలంగాణ తల్లీ చేతిలోఉన్న బతుకమ్మ ను, కిరీటాన్ని, కాళ్ల కడియలను ఆబరనాలను తీసివేసి, తెలంగాణ తల్లినీ అవమానపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా కాలగర్భంలో కలిసిపోతాడని, ఆయన చేసే వెకిలి చేష్టలు నిజాలు కావని హెచ్చరించారు. తెలంగాణ బతుకమ్మ ప్రపంచం లో ఎక్కడా లేని విధంగా, పువ్వులను పూజిస్తూ బతుకమ్మ రూపంలో బతుకునిచ్చే తల్లిగా కొలిచే, బతుకమ్మ రూపాన్ని మార్చేయడం హేయమైన చర్య గా భావిస్తున్నాము. భారత మాతకు, తెలుగు తల్లికి కిరీటం ఉన్నప్పుడు భారత మాతబిడ్డ అయిన తెలంగాణ తల్లి కీ కిరీటం ఎందుకు ఉండ కూడదని ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి అనాలోచిత పనులు పక్కకు పెట్టీ, మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీల మీద దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యమానికి కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, మాజీ సర్పంచులు బాణోత్ సుగుణ కిషన్ నాయక్, పుల్సం నారాయణ, అజ్మీరా రజిత రమేష్ నాయక్, మాజీ ఎంపిటిసి మోకాళ్ల సంతోష, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహంకు పాలాభిషేకం.



ఏటూరునాగారం డిసెంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి గ నూతి కృష్ణమూర్తి మాట్లాడుతూరేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆంక్షలు విరుద్ధంగా ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు 2007 లో తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ కెసిఆర్ ఈ రాష్ట్ర మేధావులతో అందరితో చర్చించి రూపకల్పన చేసినటువంటి తల్లి తెలంగాణ తల్లి ఆ విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం తో కూడిన తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసి దీనినే తెలంగాణ తల్లి అని అనాలని లేదంటే ప్రజలను జైలుకు పంపిస్తానని తుగ్లక్ మాటలు మాట్లాడుతున్నాడు ఇలాంటి వ్యక్తి వల్ల ఈ రాష్ట్రానికి కాదు చివరికి కాంగ్రెస్ పార్టీకి కూడా నష్టం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా గురవుతున్నారని రేవంత్ రెడ్డి తన పద్ధతులుమార్చుకోకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని వారు హెచ్చరించారు. ఎన్నికల హామీలలో మీరు చెప్పినటువంటి హామీలు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పేదలకు ఇస్తానని చెప్పిన ఇల్లు,మహిళలకు గృహలక్ష్మి కింద ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు, మరియు స్కూటీలు, రైతు భరోసా,పెన్షన్లు డబుల్,చేస్తాం అని చెప్పిన వాగ్దానాలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటూ నీవు చెప్పనటువంటి ఎన్నికల హామీలలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తానని, గాని మూసి ప్రక్షాళన చేస్తానని గాని,పేదల ఇల్లు కూలుస్తానని గాని, ఏ ఎన్నికల సభలోనైనా చెప్పారా హామీలకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి అని నిలదీశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సప్పిడి రామ్ నరసయ్య, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నరసయ్య,కాళ్ల రామకృష్ణ,ఖలీల్ ,ఈసం స్వరూప, లొట్టా పెట్టెల రాజేష్, కాత యాదగిరి,వావిలాల రాంబాబు, వావిలాల ముత్తయ్య, బట్టు రమేష్,చిప్ప నాగరాజు,మందపల్లి చంద్రం,వావిలాల కిషోర్, దడిగల లక్ష్మణ్ ,నార ప్రశాంత్, మాదరి రాంబాబు,పాలకుర్తి విజయ్,తాళ్ల పెల్లి మోహన్, మెరుగు రఘు, గడ్డం ప్రసాద్, తాళ్ల పెల్లి కుమార్, ఎండి షఫీ, జాడి హరిబాబు, మామిడి కొమరయ్య, సైరాని బాబా, నరేష్,జూపాక నవీన్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వరాష్ట్ర ఏర్పాటులో బెహన్ జీ ది కీలక పాత్ర...

### -కాంగ్రెస్, బీఆర్ఎస్ లవి అబ్బదపు ప్రచారాలు.
### -బీఎస్పీ అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులు శశి వర్మ తేజ



డిసెంబర్, 10గద్వాల్/గట్టు తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల్ జిల్లా,ఐజ మండలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంలో బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ బెహెన్ మాయావతి, కీలక పాత్ర పోషించిందని ఆ పార్టీ అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు శశి వర్మ తేజ అన్నారు.30మందికి పైగా బీఎస్పీ పార్లమెంటు సభ్యులతో తీర్మానం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంటులో మద్దతు ఇచ్చిన బెహెన్ జీ . ఇవ్వకపోతే మీ అంత చూస్తానని నాటి ప్రభుత్వాన్ని హెచ్చరించడంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావడం జరిగిందని ఆయన అన్నారు. నేడు కాంగ్రెస్, బీఆర్ఎస్ లు మేమే రాష్ట్రంను సాధించామని చెప్పుకోవడం విడ్డురంగా ఉందని అన్నారు.మంగళవారం ఆయన ఐజ మండల పరిధిలోని పులికల్ గ్రామంలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నేతలు అబద్ధపు ప్రచారాలకు తెరలేపారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్ర ఏర్పాటును పక్కన దోవ పట్టించే పనిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఉన్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటుంటే.. కెసిఆర్ ఒక్కరే రాష్ట్రాన్ని సాధించారని బిఆర్ఎస్ నేతలు అంటూ ప్రజలకు తప్పుడు సంకేతాలను అందజేస్తున్నారని ఆయన అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని మూడవ ఆర్టికల్ అనుసరించి చిన్న రాష్ట్రాలతో అభివృద్ధి సాధ్యమని భావించిన బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ అధినేత్రి బెహెన్ మాయావతి అన్నీ రాజకీయ పార్టీల కంటే ముందుగానే పార్లమెంటు సభ్యులతో మద్దతు తెలిపిందని అన్నారు. నేడు అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిని మించి మరొకరు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బెహన్ మాయావతి,లా నాటి కేంద్ర ప్రభుత్వం ఆలోచించింటే మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో 1200 మంది బలిదానాలు జరిగేవి కావని అన్నారు.1200 మంది బలిదానాలు, బెహన్ జీ పార్లమెంట్ లో ఇచ్చిన మద్దతుతోనే వల్లే స్వరాష్ట్రము సిద్ధించడం జరిగిందని పేర్కొన్నారు.బెహెన్ మాయావతి హెచ్చరికలతో నాటి కేంద్ర ప్రభుత్వం భయపడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అడుగులు వేసే దిశగా వ్యవహరించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో నూటికి నూరుపాళ్ళు బెహన్ మాయావతి కీలక పాత్ర పోషించడం జరిగిందని స్పష్టం చేశారు.కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు దాచి పెట్టాలని చూస్తున్నారని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్,భాను ప్రకాష్ లు ఉన్నారు.

# గౌరవనీయులు పెద్దలు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి

కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నవంబర్ 29 దీక్షా దివాస్ ద్వారా తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 10అనే నినాదంతో ఆమరణ నిరహార దీక్ష ప్రారంభించి సకల జనులను ఒక్కటి చేసి దేశములో కేంద్రప్రభుత్వం దిగి వచ్చేలా చేసి డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటింపజేసి తెలంగాణ సాధించి ఆమరణ దీక్ష విరమణ చేసిన రోజు కావునవిజయ్ దివాస్ సందర్భంగా గౌరవ టిఆర్ఎ సుపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మకల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ఈరోజు మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో. సీనియర్ నాయకులు అందరు కలిసి ఎల్లారెడ్డిపేట మండలంలోనిహరిదాసు నగర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి మరియు తెలంగాణ తల్లి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.

# సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం..

### -గ్రామీణ క్రీడాకారులలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు సీఎం క పోటీలు . ఎంపీడీవో జయరాం నాయక్

తెలంగాణ పత్రిక ప్రతినిధి 11 మహబూబ్నగర్ జిల్లా. నవాబుపేట మండల కేంద్రంలోఅట్టహాసంగా సీఎం కప్ 2024 క్రీడలను నిర్వహించిన మండల అధికారులు. గ్రామీణ క్రీడాకారులలోని నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పోటీలుఉపయోగపడతాయని నవాబుపేట ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ప్రభుత్వ బాలికల కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రాంగణంలో సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయాలని ఉద్దేశంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కప్ పోటీలు గ్రామీణ జిల్లా రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే 7 ,8 తేదీలలో గ్రామస్థాయి క్రీడాకారుల కు పోటీలని,ర్వహించి నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి ప్రస్తుతం మండల స్థాయిలో క్రీడలలో ఆడించడం జరుగుతుందని 10, 11, 12 తేదీలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలు జరుగుతాయని ఇందులో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయి సీఎం క పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.ఆటలలో గెలుపు ఓటములు సహజమని ఓడినంతమాత్రాన బాధపడకూడదని ఓటమితోనే పాఠాలు నేర్చుకొని గెలుపుకు సోపానాలుగా చేసుకోవాలని రాయిని సుత్తితో కొడుతూ ఉలితో చెక్కినప్పుడు ఎన్నో దెబ్బలకు ఓర్చి చివరగా మంచి శిల్పంగా తయారవుతుంది అలానే క్రీడాకారులు కూడా గెలుపు ఓటములను తమ విజయంగా మలుచుకోవాలని అన్నారు. మండల విద్యాధికారి,నాగ్య నాయక్ మాట్లాడుతూ 150 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఒలంపిక్స్ లో పథకాలు చాలా తక్కువగా వచ్చాయని ఆ లోటును తొలగించడానికి గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ క్రీడలు ఏర్పాటు చేశారని ఈ క్రీడలను ఉపయోగించుకొని తమ నైపుణ్యాలను క్రీడాకారులు వెలికి తీసి విజయాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక ఆరోగ్యాన్ని ఇస్తాయని క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి కూడా వేదికగా క్రీడా పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. మండల తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో సీఎం క పోటీలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పంచాయతీరాజ్ పోలీస్ విద్యాశాఖ అధికారులు సిబ్బంది మండలంలోని ప్రభుత్వ పాఠశాలల క్రీడాకారులు విద్యార్థులు పీఈటీలు పీడీలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ 23వ వార్షికోత్సవం..





### -మహా అన్నదాన కార్యక్రమం.

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ 23వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ అనగా లక్ష్మీదేవిదర్శన కార్యక్రమము మరియు పాదుక,తులసి కోట దర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి అన్నదాతలుగా కామారెడ్డి పట్టణానికి చెందిన చిలువేరి మారుతి శ్రీదేవి దంపతులు ముందుకు రావడం జరిగింది. వారికి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కి సన్మానాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో శ్రీ అనగా లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్టాపన జరగడం చాలా సంతోషదాయకమని దేశంలోనే రెండో దేవాలయం గా కామారెడ్డి ప్రతిష్ట చెందిందని,ఆదిలాబాద్ కరీంనగర్ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి భక్తులు పెద్ద సంఖ్యలో రావడం ఆలయ విశిష్టతను తెలియజేస్తుందని,ప్రతి మంగళవారం పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి సేవా సంఘం ఎంతో ఆదర్శంగా నిలిచిందని సేవకులు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలను తనవంతుగా అందజేస్తాననిఅన్నారు.అన్నదానకార్యక్రమంలోపాల్గొనిఅమ్మభగవాన్ల ఆశీస్సులను పొందడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన కామారెడ్డి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పప్పుల రాజేంద్రప్రసాద్ శ్రావణి దంపతులు,కొమిరిశెట్టి దిగంబర పావన,పబ్బ వెంకటేష్ అరుణ,పబ్బ వెంకటేష్ జ్యోతి,డాక్టర్ మధుకర్నిజామాబాద్,ఓంకార స్వరూపిణి ఆర్మూర్,గంజి శ్రీనివాస్ శ్రీదేవి, పసునూరి జగదీశ్వరి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మ భగవానుల ఆశీస్సులను అందజేయడం జరిగింది.నేటి కార్యక్రమంలో సుమారు 1000 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సుగుణమ్మ, ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్ చంద్రకళ,ఎర్రం విజయ్ కుమార్ ప్రసన్న,సిద్ధంశెట్టి శ్రీనివాస్ లావణ్య,డాక్టర్ బాలు రజిని, ఎర్రం వినోద్ శిల్ప ఆలయ సేవ పాల్గొనడం జరిగింది.

# పొంచి ఉన్న ప్రమాదం...





### -ఇల్లు కట్టడానికి పిల్లర్స్ గుంతలు తిసి వదిలిపెట్టారు

డిసెంబర్, 10గద్వాల్ తెలంగాణ పత్రికజోగులంబ గద్వాల జిల్లా లోగతంలో ఒకసారి ప్రమాదంమరోసారి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టాలి అనంత హాస్పిటల్ ఆపోజిట్ పార్క్ ప్రక్కన ఆరు నెలల క్రితం ఇల్లు కట్టుకోవడానికి పిల్లర్స్ గుంతలు తియడం జరిగింది. ఆ స్థలంలో ఇల్లు నిర్మాణం చేపట్టకపోవడంతో ఇప్పటివరకు ఆ గుంతలు అలాగే ఉండి ఆ గుంతలో నీరు నిండిపోవడం జరిగినది పది రోజుల కిందట 5 సంవత్సరాల బాబు ఆడుకుంటూ ఆ నీరు నిండి ఉన్న గుంతలో పడిపోవడం జరిగింది. సమయానికి బాబు తండ్రి అక్కడే ఉండి గమనించడంతో ప్రమాదవశాత్తు ఏమి జరగలేదు. పిల్లర్స్ గుంతల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు దీనికి బాధ్యులు అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. దయచేసి ఆ వార్డు కౌన్సిలర్ గాని లేదా మున్సిపాలిటీ అధికారులు కానీ స్పందించి అట్టి గుంతలను పూర్చివేయాలని ఆ వార్డు ప్రజలు సోషల్ మీడియాకు తెలిపారు. ఏలాంటి ప్రమాదం జరగకుండ అధికారులు స్పందించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# నిర్మల్ నిజాంబాద్ కు చెందిన ఆశా వర్కర్లను తూప్రాన్ లో అరెస్టు చేసి వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించారు

### -సిఐటియు ప్రభుత్వ ముందస్తు అరెస్టును ఖండిస్తున్నాం



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్10 తెలంగాణ పత్రిక ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చలో కమిషనరేట్ కార్యాలయం ముట్టడికి వెళుతున్న నిర్మల్, నిజామాబాద్ ఆశ వర్కర్లను పోలీసులు తూప్రాన్ టోల్గేట్ వద్ద అరెస్టు చేసి వెల్దుర్తి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 18 వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రభుత్వం తమపై దాడులు చేస్తున్నారని, అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ 110 డివిజన్ నూతన అధ్యక్షుడిగా మధు కుమార్ ఉప్పుటూరి గెలుపు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక)ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ 110 డివిజన్ నుండి మధు కుమార్ ఉప్పుటూరి, గెలిచిన సందర్భంగా మధు కుమార్, మాట్లాడుతూ,శేరిలింగంపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో చందానగర్ 110 డివిజన్ ప్రెసిడెంటాగానామీద అన్నివర్గాలయువతియువకులుకృతజ్ఞుడనైఉంటాననిమీరుఇచ్చి నవిజయోత్సాహంతోమరింతబాధ్యతాయుక్తంగా నడుచుకుంటాననితెలియజేస్తూనన్నుప్రోత్సహించిగెలిపించినయ వతియువకులకుమరోసారికృతజ్ఞతలుతెలుపుతూ.మీమధుకు మార్ఉప్పుటూరి,చందానగర్110డివిజన్నూతన అధ్యక్షుడు..

## మాచర్ల బలిగేర గ్రామాలను మున్సిపాలిటీగా చేయండి రెండు గ్రామాల ప్రజలు డిమాండ్



డిసెంబర్, 10గద్వాల/గట్టుతెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని మాచర్ల బలిగెర ఆ రెండు గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటిస్తే బాగుంటుందని ఆ రెండు గ్రామాల ప్రజలు అంటున్నారు గట్టు మండలంలోని ఈ రెండు గ్రామాలు దిన దినమున అభివృద్ధి చెందుతున్న మాచర్ల బలిగెర గ్రామాలు అభివృద్ధి పరంగా దూసుకుపోతున్నాయి అన్నారు ఈ గ్రామాలకు ప్రత్యేకమైన అభివృద్ధి ఇక్కడ కనిపిస్తుంది అని అంటున్నారు మాచర్ల గ్రామం సంత ఇక్కడ వెండి బంగారం దుకాణాలు పట్టు చీరలు మగ్గాలు నేస్తారు అలాగే పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా వాసులు వచ్చి ఇక్కడ పట్టుచీరలు కొనుగోలు చేస్తారు అలాగే పక్కన ఉన్న బలిగెర స్టేజి తిన్న దిన దినమున అభివృద్ధి చెందుతుంది ఈ చుట్టుపక్కల ఉన్న గ్రామాలు బలిగెరా స్టేజి నుండి పల్లెప్రజలు రాయచూరుకు పోవాలన్నా అయిజ పట్టణానికి పోవాలన్నా పక్కన ఉన్న రాయలసీమ జిల్లా కర్నూలుకి హాస్పిటల్ పనిమీద పోవాలన్న ఈ గ్రామం స్టేజి నుండి వెళ్లాల్సి ఉంటుంది



ఇక్కడ అభివృద్ధి పరంగా ముమ్మారంగా వ్యాపారాలు ఇతరత్రా పనులు ఇక్కడ ప్రజలు చేస్తున్నారని తెలుస్తుంది అలాగే ఈ రెండు గ్రామాలు మునిసిపాలిటీగా చేస్తే గద్వాల నియోజకవర్గంలో ప్రత్యేకమైన స్థానం ఉంటుందని ఇక్కడ ప్రజలు చెప్తున్నారు గతంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గొంగళ్ళ రంజిత్ కుమార్ కూడా ఈ రెండు గ్రామాలను మున్సిపాలిటీ చేస్తే బాగుంటుందని డిమాండ్ చేశారు ఇక్కడున్న ఈ గ్రామాల వాసులు కూడావెంటనే ప్రభుత్వం మున్సిపాలిటీగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

## చరిత్రను మార్చాలనుకునేది మూరులే...

**-తలరాత మారుస్తనని.. తల్లిని మారుస్తవా?.**
**-ప్రభుత్వాలు మారితే తల్లులు మారుతరా?.**
**-ఇది ఈ నేల ఆస్తిత్వం, ఆత్మగౌరవంపై దాడి.**
**-రాజసం ఉట్టిపడే తల్లి రూపాన్ని మార్చేశారు.**
**-దివాలాకు ప్రతిరూపంగా 'కాంగ్రెస్ తల్లి.**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక)రాజసం ఉట్టిపడే తెలంగాణతల్లి రూపాన్ని మార్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలరాసేలా అతిపెద్ద అపచారం చేసిందని, పరిహారంగా యావత్ తెలంగాణతల్లికి మంగళవారం నుంచి పాలతో అభిషేకాలు చేయాలని పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, పిలుపునివ్వడంతో గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి తన కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాట్లాడుతూ అధికారం ఎవరికీ శాశ్వతం కాదని తెలంగాణ తల్లి విగ్రహానికి బతుకమ్మను మాయం చేయడం తెలంగాణ ఆస్తిత్వంపై జరుగుతున్న దాడికి పరాకాష్ట. ఆలిని మార్చిన దుర్మార్గులు ఉంటారు కానీ, తల్లిని మార్చిన మూరు?లు ప్రపంచంలో ఎక్కడా లేరు. ఉద్యమ సమయంలో వేల కొద్ది తెలంగాణ తల్లి విగ్రహాలను ఊరురా ఏర్పాటు చేశారు, ఎవరు అభ్యంతరం చెప్పారని తెలంగాణ తల్లి





రూపాన్ని మార్చారు ప్రభుత్వాలు మారినప్పుడల్లా,తలరాతలు మారాలే తప్ప,తల్లులను మార్చడం అతి పెద్ద తప్పు. ప్రభుత్వం మారితే తెలుగు తల్లి మారిందా కాంగ్రెస్ నుంచి బీజేపీ వస్తే భరతమాత మారిందా అని ప్రభుత్వాపై విమర్శల వర్షం కురిపించారు, ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, సతీష్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, జగదీశ్, నారాయణ,శామ్లెట్ శ్రీనివాస్, మధు,ఖాదర్ ఖాన్,అలీం,తాహెర్, బురాన్, మొహమ్మద్ అజీమ్, సయ్యద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు..

## 14 న,జాతీయ లోక్ అదాలత్సద్వినియోగం చేసుకోవాలి- ఎస్సై.

తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 10: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14న,అన్ని కోర్టు ప్రాంగణాల్లోజాతీయలోక్అదాలత్నిర్వహించబడుతుందనిఎస్ఐచిర్ర మేష్బుబుమంగళవారంతెలిపారువీటిలోరాజీతోసమస్యనుపరిష్కరించు కోవచ్చున్నారు.భూవివాదాలు,వాహన,ప్రమాదపరిహారకేసులు,చిట్ఫం డ్,వైవాహిక,ఆస్తి తగాదాలు,అన్ని రకాల ట్రాఫిక్,అన్ని రకాల రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులు ఇరు వర్గాల కక్షిదారులు



అంగీకారరోగ్యమైన సత్వర పరిష్కారం జాతీయ లోక్ అదాలత్ లో వరిష్కారమవుతాయని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**-ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు అమానుషం**
**-ప్రభుత్వానికి ఆశ వర్కర్ల డిమాండ్**

వెల్దుర్తి మండలం డిసెంబర్ 10తెలంగాణ పత్రిక
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన ఆశ వర్కర్లను పోలీసులు దాడి చేయడం పట్ల తీవ్రంగా ఖండించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 18 వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు కమీషనరేట్



కార్యాలయానికి వెళ్తున్న ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు

## ప్రమాదం అంచున ప్రయాణం..

వేములవాడ, డిసెంబర్ 10తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రమాదమంచున దర్శనమిస్తున్నారు. సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ నుంచి కోరుట్ల వెళ్తున్న ఆర్టీసీ బస్సు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదమంచున ప్రయాణిస్తోంది. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరంటూ.. సంబంధిత అధికారులను ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచిత బస్సులు అధిక మొత్తంలో వినియోగించుకుంటున్నారు.



## ఆర్థిక సహాయం అందించిన ఆపద్బాంధవుడు పరంజ్యోతి

సెంబర్ 10 తెలంగాణ పత్రికచేగుంట.చేగుంట మండల కేంద్రానికి చెందిన గొల్ల రామవ్వ మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబాన్ని పరామర్శించి గొల్ల సిద్ధిరాములు కు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరంజ్యోతి తో పాటు పులమైన పెద్ద ముత్యాలు, వేణు, పులబోయిన వెంకటేష్, సోమరాజు,సామ్సంగ్, గొల్ల స్వామి,గొల్ల సాధు



తదితరులు పాల్గొన్నారు.

## జీవశాస్త్రం టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

వెల్దుర్తి మండలం డిసెంబర్ 10 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం బహుమతులు ప్రధానం చేశారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో జగ్గా శ్రీ చరణ్, హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్, తెలుగు మీడియం విభాగంలో వై శ్రీజ, పి దుర్గా ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వారికి ఎంఈఓ యాదగిరి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకుమార్, కోశాధికారి శైలజ, మండలంలోని వివిధ పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ.వీ.ఎం.గోదాం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**-ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10.
మంగళవారం స్థానిక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాం ను పరిశీలించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, వివిధ రాజకీయ



## జిజెసి లో వసతులు కల్పించాలి-సిపిఎం.

తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 10: నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్యలపై మంగళవారం సిపిఎం విజిట్ చేసింది.వాటర్ ప్లాంట్, మూత్రశాలలు మరమ్మతులకు నోచుకోలేదని,ల్యాబ్ రూమ్, సరైన తరగతి గదుల వసతి సైదులు లేదన్నారు.ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వసతి లేక విద్యార్థులు తొర్రూర్ లో ఉంటూ అప్ అండ్ డౌన్ చేస్తున్నారన్నారు.సంబంధిత వసతులు ప్రభుత్వం కల్పించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.తొర్రూర్ నుంచి నెల్లికుదురు మీదుగా కేసముద్రం బస్సు వసతి కల్పించాలన్నారు.ఈసర్వే లో హెచ్చు అశోక్ రాజేష్



రాము అనిల్ రంజిత్ అన్వేష్ నవీన్ నరేందరు బిక్షం గణేష్ సొమన్న చరణ్ గణేష్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-10 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు మార్చుతూ రూ. 51 కోట్లను మంజూరు చేసిననందుకు గాను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి ధన్యవాదాలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.



## రాజసం ఉట్టి పడే తల్లి రూపాన్ని మార్చేశారు.

**- తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్.**

శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10,తెలంగాణ పత్రిక..తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో తెలంగాణ తల్లికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్,మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి డిసిసిబి డైరెక్టర్ కంచర్ల మోహన్ రావు, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు, రాజేందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, చరణ్,బీసీ సెల్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, కోఆప్షన్ సభ్యులకు గౌస్ పాషా,



యూత్ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, రాచమల్ల రమేష్, బిక్షపతి, రొడ్డ క్రాంతి, మురళి,కుమార్,శ్రీశైలం, జంగయ్య, గిరి గౌడ్,మాణిక్ రెడ్డి,బాలయ్య,మూర్తి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల స్వైర విహారంతో రాజన్న భక్తుల ఇక్కట్లు

వేములవాడ, డిసెంబర్ 10తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో కుక్కల స్వైర విహారంతో రాజన్న భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వేములవాడ పట్టణంలోని శాస్త్రి నగర్లో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ వసతి గదుల సమీపంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో స్థానిక ప్రజలు, రాజన్న



ఆలయానికి వచ్చే భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో పలుమార్లు కుక్కలు దాడులు జరిగాయి. కుక్కల బెడద తగ్గించాలని పట్టణవాసులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభమైన శ్రీ గీతా జయంతి ఉత్సవాలు

వేములవాడ,డిసెంబర్ 10తెలంగాణ దినపత్రిరాజన్న సిరిసిల్ల జిల్లా దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గీతా జయంతి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. గీత జయంతి ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మూడు రోజులు ఉ.7:30 నిమిషాల నుంచి స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అర్చనలు గీత హోమం, గీత ప్రవచనం నాగిరెడ్డి మండపంలో నిర్వహించబడునని అలాగే అనుబంధ ఆలయాల్లో అర్చనలు నిర్వహిస్తామన్నారు



# మొదట్లో బాధపడ్డా.. ఇప్పుడు అలవాటు పడ్డా..: ప్రియమణి



దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ గుర్తింపు సాధించింది అందాల భామ ప్రియమణి. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రా మ్స్‌తో బిజీ బిజీగా ఉన్నది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్‌వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడింది. 'నేను మతాంతర వివాహం చేసుకున్నాను. దాంతో నాపై వచ్చినన్ని ట్రోల్స్ ఎవరి మీదా రాలేదు. నేనేదో దేశద్రోహం చేసినట్టు రెచ్చిపోయి మరీ కామెంట్లు పెట్టేవారు. మనసులు కలవడా నికి కులమ తాలు అడ్డుకావు. ముస్తాఫా రాజ్ నాకెంతోకాలంగా తెలుసు. మా అభిప్రాయాలు, అభిమతాలు కలిశాయి. పెద్దల అంగీ కారం లభిం చింది. ఎనిమిదేండ్ల క్రితం ఇద్దరం పెళ్లితో ఒకటయ్యాం. ఈ రోజుకు కూడా మా పెళ్లి విషయంలో ట్రోల్స్ వస్తూనే ఉన్నాయంటే నమ్ముతారా!? మొదట్లో ఈ ట్రోల్స్ వల్ల బాధపడేదాన్ని. ఇప్పుడు అలవాటు పడిపోయా.' అంటూ చెప్పుకొచ్చింది ప్రియమణి. 'జవాన్'తో గత ఏడాది ప్రేక్షకుల్ని పలకరించింది ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మైదాన్, ఆర్టికల్ 370 చిత్రాలు పెద్దగా ఆడలేదు. ఓటీటీలో విడుదలైన 'భామాకలాపం 2'కు మాత్రం మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు.

# రొమాంటిక్ సినిమాలు చేయాలనుంది: అనన్య పాండే



'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2', 'లైగర్', 'డ్రీమ్‌గర్ల్ 2'లాంటి చిత్రాలతో ప్రేక్షకు లకు దగ్గర య్యారు అనన్య పాండే ప్రస్తుత ం వరుస సినిమాల్లో నటిస్తూ అలరి స్తున్నారు. తాజాగా 'కంట్రో ల్'తో మరోసారి పల కరిం చారు. ఈ సినిమా ప్రమో షన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడు తూ.. తనకు బాలీవుడ్‌లో కొంతమ ంది దర్శకుల సినిమా ల్లో నటించా లనుందని మన సులో కోరికను బయ టపెట్టారు. ''కరణ్ జోహార్ సినిమాలో హీరో యిన్‌గా నటించా లనేది నా కోరిక. ఆయన దర్శకత్వం లో వచ్చిన 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ'లో చిన్న పాత్ర పోషించే అవ కాశం వచ్చిం ది. కానీ, ఆయన సినిమాలో హీరో యి న్‌గా నటించే అవకా శం కోసం ఎదురుచూ స్తున్నా. అలాగే సంజయ్ లీలా భన్సాలీ నాకెంతో ఇష్టమైన దర్శకుడు.సం జయ్ సినిమాలో ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో జా నర్ సినిమాల్లో నటించాను. రొమాం టిక్, హారర్, బయోపిక్‌లలో ఎక్కువ గా నటించాలనుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నాను. తొలి సినిమా ను ంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చెప్పారు. ఇక తన సోష ల్ మీడియా అకౌంట్ గురించి మాట్లాడుతూ.. 'చిన్నప్పుడు ఓ ఫేస్‌బుక్ అకౌ ంట్ ఓపెన్ చేశాను. అది మా అమ్మకు తెలిసి దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18 ఏళ్లు నిండిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలోకి వచ్చాను.

# భోజనం చేసాక ఇవి తినండి..

## పొట్టలో రాళ్లు అయినా సరీ అరిగిపోవాల్సిందే



భోజనం చేసిన తర్వాత పొట్ట ఉబ్బినట్లు, అసౌకర్యంగా,కడుపు నొప్పి వంటి సమస్యలు కొందరిలో వస్తుంటాయి. ఇవి సాధారణమే అయినప్పటికీ వాటిని భరించడం ఒక్కోసారి కష్టంగా ఉంటుంది. ప్రతిసారీ మందులు, ఈనో, సిరప్స్ వేసుకోవడం కూడా ఆరోగ్యానికి అంత మంచిది కాదు. మీరు ఏంతిన్నా కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అరిగిపోవాలటే జీర్ణక్రియ సవ్యంగా సాగాలంటే కొన్ని ఫుడ్స్ తినడం అలవాటు చేసుకోవాలి. భోజనం చేసిన తర్వాత వీటిని తింటే మీ పొట్టలో ఉన్న ఆహారాన్ని అరిగించేస్తుంది. జీర్ణ ఎంజైమ్స్, సమ్మేళనాలను విడుదలయ్యేలా చేసి జీవక్రియను మెరుగుపరిచేలా చేస్తాయి. ఆహారఅణువులను విచ్చిన్నం చేయడంలో పోషకాలను శరీరం గ్రహించేలా చేయడంలో కొన్ని రకాల ఆహారాలు చాలాబెస్ట్‌గా పనిచేస్తాయి. అవేంటో చూద్దాం. నూనెతో తయారు చేసిన ఆహారాలు, స్పైసీ ఫుడ్స్ తింటే పొట్టలో వికారంగా ఉంటుంది. ఒక్కోసారి పొట్టలో నొప్పి, వాంతి వచ్చినట్లు అనిపిస్తుంది. అలాంటప్పుడుచిన్నఅల్లం ముక్క తింటేసరిపోతుంది. అల్లం కషాయం అయినా తాగొచ్చని నిపుణులు చెబుతున్నారు. బొప్పాయిలో జీర్ణ ఎంజైమ్స్ ఉత్పత్తి చేసే లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలో పపైన్ అని సమ్మేళనం ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచంతోపాటు పేగుల ఆరోగ్యాన్నికాపా డుతుంది. తాజా బొప్పాయి తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. పొట్ట నిండుగా ఆహారాన్నితిన్నాక ఇబ్బంది అనిపించినట్లయితే బొప్పాయి తినండి. పైనాపిల్‌చాలా మంది ఇష్టంగా తింటుంటారు. దానివాసన తినాలన్న కోరికను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత పైనాపిల్ ముక్కను తింటే ఎంతో మంచిది. ఇందులోని బ్రోమెలైన్ జీర్ణక్రి యకు సహాయపడుతుంది. భోజనం చేసిన తర్వాత పైనాపిల్ ముక్కలు తింటేశరీరం పోషకాల శోషణ కూడా మెరుగుపరుస్తుంది. భోజనం చేసిన తర్వాత చివరలో ఒక కప్పు పెరుగు తింటే పొట్ట సౌకర్యంగా ఉంటుంది. పెరుగులో ప్రోబయెటిక్ పుష్కలంగా ఉంటుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. మంచి బ్యాక్టీరియాతో నిండిన పెరుగు బోజనం తర్వాత తింటే గ్యాస్ట్రిక్ సమస్యలు రావు.

# మటన్ ఎక్కువగా తింటారా..?

## డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందట.. జాగ్రత్త

చాలా మంది ఇళ్లలో వీకెండ్ వచ్చిందంటే చాలు నాన్ వెజ్ తినాల్సిందే. ఏదైనా ఫంక్షన్, పార్టీ జరిగినా అక్కడ కూడా ఎక్కువ మంది నాన్ వెజ్ తినేందుకు ఇష్టపడుతుంటారు. అందులో ముఖ్యంగా మెజార్టీ ప్రజలు మటన్ తింటారు. మీరు కూడా మటన్ ఎక్కువగా తిన్నట్లయితే మిమ్మల్ని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ మధ్యే జరిగిన ఓ పరిశోధనలో మటన్ ఎక్కువగా తినేవారికి షుగర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని గుర్తించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. మటన్ తినడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు అందుతాయి. ఇతర పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. ఫలితంగా ఎన్నో



ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చన్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ మటన్ పలు అనారోగ్య సమస్యలకు కూడా కారణం అవుతుందన్న సంగతి మీకు తెలసా. ముఖ్యంగా చాలా మంది తరచుగా మటన్ తింటుంటారు. వారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు నిర్వహించిన ఓ పరిశోధనలో ఈ విషయం బయటకు వచ్చింది. ఈ పరిశోధనలో భాగంగా మటన్ తినే అలవాటు ఉన్న వారిని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు 10ఏండ్లుగా పరిశీలించారు. ఈ అధ్యయనం ద్వారా వారంలో రెండు మూడుసార్లు ఏదొక రూపంలో మటన్ తినేవారిలో టైప్ 2 డయాబెటిస్ రావడానికి 15శాతం అవకాశం ఉందని తేలింది. ప్రధానంగా మటన్ లో హానికారిక శాచురేటెడ్ కొవ్వులు సహజ ఇన్సులిన్ విడుదలను అడ్డుకుంటాయని శాస్త్రవేత్తలు తెలిపారు. అంతేకాదు ఇళ్లలోనే తయారు చేసేవాటితో పోలిస్తే పలు కంపెనీలు ప్రాసెస్ చేసి నిల్వ ఉంచిన ప్యాకేజ్డ్ మటన్ తినేవారిలో డయాబెటిస్ ముప్పు ఎక్కువగా ఉంటుందని తేల్చి చెప్పారు.

# బాలకృష్ణ 109వ సినిమా అప్‌డేట్



టాలీవుడ్ సీనియర్ హీరో బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఎన్‌బీకే 109. వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జైపూర్‌లో జరుపుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా జైపూర్‌కు సంబంధించిన షెడ్యూల్ అయిపోయిందని త్వరలోనే టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు దర్శకుడు బాబీ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశాడు. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌తో పాటు కన్నడ నటుడు రిషి విలన్ పాత్రల్లో నటించబోతున్నారు. మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీలో బాలకృష్ణ గూడ్స్ రైలు నుంచి రెండు బ్యాగులు పట్టుకుని పొగమంచు మధ్యలో నుంచి నడుచుకుంటూ వస్తున్న లుక్, ఇప్పటికే లాంచ్ చేసిన ఎన్‌బీకే 109 ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఊర్వశి రౌటేలా పోలీసాఫీసర్‌గా కనిపించబోతుంది. చాందినీ చౌదరి కీలక పాత్ర పోషిస్తోంది.

# 'కన్నప్ప' నుంచి మరో పాత్రను రివీల్ చేసిన మేకర్స్..



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపురూ.100 కోట్లబడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్‌బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయ కుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్,కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఈమూవీని డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీ సుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అయితేఈసినిమాకు సంబం ధించి ఒక్కొక్క క్యారెక్టర్‌ను చిత్రయూనిట్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తమిళ నటుడు శరత్ కుమార్ నాథనాధుడుఅనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించిన కన్నప్ప టీంఆతర్వాత సినీయర్ నటి మధుబాల 'పన్నగ' (అనే చెంచుల దొరసాని పాత్రలో కనిపించబో తుందని.. తెలుగు సినీయర్ నటుడు దేవరాజ్ 'ముండడు'అనే ఎరుకల దొరపాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరో పాత్రను విడుదల చేసింది కన్నప్ప టీం.ఈ సినిమాలో నటుడు సంపత్ రామ్ భిల్లు జాతి దొర చండుడు అనే పాత్రలో నటిస్తు న్నట్లు ప్రకటిం చింది. అడవినే భయభ్రాంతుల్ని చేసే భీకర జాతి. నల్ల కనుమ నేల లో పుట్టారు. మొసళ్ళ మడుగు నీరు తాగి పెరిగారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024

## -నర్సంపేట నియోజకవర్గ స్థాయి కార్యశాల



**నర్సంపేట డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి):** నర్సంపేట పట్టణం వాసవి కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 జిల్లా కో-రిటర్నింగ్ ఆఫీసర్ గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నియోజకవర్గ స్థాయి కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సంస్థానత ఎన్నికల పర్వం జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ వేముల నరేందర్ రావు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఇప్పటివరకు నర్సంపేటలో నియోజకవర్గంలో 27 వేల పైచిలుకు సభ్యత్వాలు జరిగాయని ఇందుకోసం కష్టపడ్డ ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అదే ఉత్సాహంతో ఈనెల 15వ తేదీ వరకు బూత్ కమిటీలను 100% పూర్తిచేసి మండల ఎన్నికల పర్వం కు అర్హత సాధించాలని తెలియజేశారు. అలాగే క్రియాశీల సభ్యత్వం పొందాలనుకునే వారు కనిసం 25 మందిని పార్టీ సభ్యత్వాన్ని ఇప్పించి క్రియాశీల సభ్యత్వం పొందాలని తెలియజేశారు. అనంతరం వారు బూత్ కమిటీల అర్హత మరియు క్రియాశీల సభ్యత్వ దరఖాస్తులను పరిశీలించి తదుపరి చేయవలసిన కార్యాచరణను మండల అధ్యక్షులకు మండల ఎన్నికల అధికారులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు , నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,జిల్లా క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి ఎరుకల రఘునా రెడ్డి , జిల్లా సంస్థగత ఎన్నికల కో-రిటర్నింగ్ ఆఫీసర్ గడ్డల కుమార్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు , దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ట రామచంద్ర రెడ్డి , ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బానోతు వీరన్న , జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ , నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్ , బోడ గొల్య నాయక్ , రూరల్ మండలం అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి , దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ , చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్ , నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ , నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపల్లి రాజు , గూడూరు సందీప్ , నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్ , రూరల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి రాము , దుగ్గొండి మండలం ప్రధాన కార్యదర్శి చల్వారి రాజు , ఖానాపూర్ మండలం నాయకులు రాధారపు అశోక్ , యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు , అలాగే వారితోపాటు మండల ఎన్నికల ఇన్చార్జీలు, సహా ఇంచార్జీలు, జిల్లా నాయకులు, నియోజకవర్గస్థాయి నాయకులు, మండల నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు పూలమాలు వేసి నివాళులర్పించి

## తెలంగాణ తల్లి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో తెలంగాణ ఉద్యమంలో జెండా పట్టుకుని ఏ రోజు కూడా పాల్గొని వ్యక్తి అయిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి గత బారాస అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,పోచారం శ్రీనివాస్ రెడ్డి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం నుంచి బారస పార్టీలోకి వచ్చినప్పటికీ ఆయన కు కెసిఆర్,ఒకసారి వ్యవసాయ శాఖ మంత్రిగా,మరోసారి అత్యున్నతమైన శాసన సభాపతిగా పదవులు ఇస్తే, 2023 లో జరిగిన ఎన్నికల్లో భార స ప్రభుత్వం ఓడిపోయి,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, కష్టకాలంలో ఉన్న భార స నేత కేసిఆర్ కు అండగా ఉండాల్సింది పోయి,ఆయనకు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డి నీతులు మాట్లాడుతున్నారని బారస నిజామాబాద్ గ్రామీణ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒక్కసారి సహాయం చేస్తే చచ్చేంత వరకు ఆయన వెంట ఉండాల్సింది పోయి, నీ స్వార్ధం కోసం,నీ అధికారం కోసం,మీ కుటుంబ సభ్యులు చేస్తున్న అరాచకాల కోసం బారస పార్టీని వదిలి కాంగ్రెస్లో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి రానున్న స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలంటూ బాజిరెడ్డి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలు తిరగకుండానే,రాజకీయ భవిష్యత్తు కల్పించిన కెసిఆర్ కు అండగా ఉండాల్సింది పోయి కాంగ్రెస్లో చేరినపోచారం,నీ నీతులు మానేసి రాజకీయ సన్యాసం తీసుకో అంటూ బాజిరెడ్డి గోవర్ధన్ మీడియా సమావేశంలో తీవ్రంగా మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం చేసిన పనులు కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువగా చేస్తుందని ఓటర్లు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని.ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ గుర్తు చేశారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 420 హామీలు ఎన్ని హామీలు నెరవేర్చావు అంటూ సీఎం రేవంత్ రెడ్డిని,బాజిరెడ్డి గోవర్ధన్ ప్రశ్నించారు.రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి 50% కూడా రుణమాఫీ చేయలేదంటూ బాజరెడ్డి గోవర్ధన్ విమర్శించారు.ఏడాది పాలన గడిచిపోయినప్పటికీ ఇప్పటివరకు అన్నదాతలకు రైతు భరోసా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బాజిరెడ్డి గోవర్ధన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వృద్ధులకు4000 పింఛను,కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలు,తుల బంగారంఏమైంది అని సీఎం రేవంత్ రెడ్డిని, బాజిరెడ్డి గోవర్ధన్ ప్రశ్నించారు. యువతకు నిరుద్యోగ భృతి ఏమైంది? అంటూ ప్రశ్నించారు. తప్పుడువాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పట్ల ఏడాది కాలంలోనే ప్రజల్లో అసహనం పెరిగిపోయిందని.ఈ సందర్భంగా బడ్జెట్గోవర్ధన్ వెల్లడించారు.ఇప్పుడు ఎన్నికలు పెట్టిన బారసకు 100 సీట్లకు పైగా సీట్లు సాధిస్తామని బాజరెడ్డి గోవర్ధన్,కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ చేశారు.రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీకి మద్దతు ఇస్తారు.తేల్చుకుందాం అంటూ గోవర్ధన్ ఆయన వెంట జుబేర్,గణేష్,పెద్ద ఎత్తునభారసకార్యకర్తలు,నాయకులు ఉన్నారు.మధు,ప్రశాంత్ రెడ్డి,మాధవ రెడ్డి,ప్రవీణ్ యాదవ్,చాకలి మహేష్, సాయిబాబా,ఉస్మాన్.నర్సింలు,నాగరాజు,సద్దాం తదితరులు పాల్గొన్నారు.



# ఏ.ఐ.పి.ఎస్.యు బాన్సువాడ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

## - తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి ఏ.ఐ.పి.ఎస్.యు
## - రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలి.
## - విద్య రంగ సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ కొరకు నూతన కమిటీ ఎన్నిక
## - జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్,బోడ అనిల్ వెల్లడి..




**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ నూతన కమిటీ పట్టణంలోని భారతరత్న కళాశాలలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్,బోడ అనిల్.మాట్లాడుతూ...విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏ.ఐ.పి.ఎస్.యు విద్యార్థి సంఘం నిరంతరం అలుపెరగని పోరాటాలు చేస్తుందని,ఆ పోరాటాలకు ఆకర్షితులై బాన్సువాడ డివిజన్ కమిటీ కి సంబంధించి విద్యార్థి నాయకులు చేరిక అయ్యారని, తదనంతరం భవిష్యత్తు కార్యచరణ దృష్టిలో ఉంచుకొని ఏ.ఐ.పి.ఎస్.యు నూతన కమిటీ వేసుకోవడం బాన్సువాడ డివిజన్ కమిటీ మొత్తం 13 మందితో ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు.బాన్సువాడ డివిజన్ కార్యదర్శిగా మూడ్ వినోద్, బాన్సువాడ డివిజన్ అధ్యక్షులుగా బి.శశి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు.గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని పలు సమస్యలపై భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని రానున్న రోజుల్లో,విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నూతన కమిటీ ఉద్యమిస్తుందని విద్యార్థుల మన్ననలు పొందుతూ,విద్య రంగ సమస్యల పరిష్కారంకై పోరాటాలు చేస్తూ వస్తుందని అన్నారు.ఆ పోరాటాలు అనేక మంది యువత, విద్యార్థులు ఏ.ఐ.పి.ఎస్.యు విద్యార్థి సంఘాన్ని ఆదరిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు.సంక్షేమ హాస్టల్లో,గురుకులాలకు పెంచిన మెస్ చార్జీలు,కాస్మోటిక్ చార్జీలను తక్షణమే అమలు చేయాలన్నారు. గత రెండు మూడు నెలల్లో రాష్ట్రంలో కేజీబీవీ,గురుకులలో 51 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అవ్వడంతో చనిపోవడం జరిగిందని,అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల సవతి ప్రేమ చూపించడం సరికాదని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తుందని దానికి సంబంధించి కూడా పాఠశాల మధ్యాహ్నం భోజన మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్లకు పక్క భవనాలను నిర్మించాలని,ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
లేనియెడల రానున్న రోజుల్లో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు సంబంధించి అసెంబ్లీ లో స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గొంతు ఎత్తాలి.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.పి.ఎస్.యు నాయకులు మోహన్ సాయి,నితీష్,గణేష్, అనిల్,విద్యార్థులు కృష్ణ, అరవింద్,మౌనిక, జోష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు పరిశీలన

## - కలెక్టర్ ఇలా త్రిపాఠి






**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 10:**రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి జూనియర్ కళాశాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.కాగా జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థల సేకరణ విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో పర్యటించి పలు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.ముందుగా సర్వేనెంబర్ 515, 516 లో మోడల్ స్కూల్ పక్కన ఉన్న 3 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి తనిఖీ చేశారు. అనంతరం 827 సర్వేనెంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఆ తర్వాత రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 555 556, 560 సర్వే నెంబర్లలో ఉన్న స్థలాలను ఆమె పరిశీలించి రెవెన్యూ అధికారులకు సూచనలు చేశారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు అనువైన స్థలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేయాల్సి ఉందని, గుర్తించిన స్థలాలకు సంబంధించి పూర్తి వివరాలను సమర్పించాలని తహసిల్దార్ పుష్పను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మండల స్పెషల్ ఆఫీసర్,మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.

# మా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి సారూ...

## - మండల కేంద్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ను విజ్ఞప్తి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):** మండల కేంద్రంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికై కృషి చేయాలంటూ లోకేశ్వరం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ ను బుధవారం భైంసా లోని ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ వద్ద గల స్మశాన వాటికకు బర్నింగ్ పాయింట్, పెద్దమ్మ తల్లి ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం, మరియు మల్లన్న దేవాలయ నిర్మాణంతో పాటు మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం నుంచి నిధుల మంజూరుకు కృషి చేయాలని ఆయనను విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, లోకేశ్వరం తాజా మాజీ సర్పంచ్ కపిల్ సౌజన్య,నాయకులు లక్ష్మణ్ రావు, రసూల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఇనుగుర్తిలో రైతు రుణమాఫీ చేయాలని ధర్నా..

## -అర్హులందరికీ మాఫీ చేయాల్సిందే-బిఆర్ఎస్
## తహసిల్ ఆఫీస్ ఎదుట బైఠాయింపు- వినతి..





**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 10:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్(ఐఒబి) తో పాటు వివిధ బ్యాంకులలో రుణం పొందిన రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక ప్రధాన రహదారి కూ డలిపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగాఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య తదితరులు మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఐఒబి నుంచి సుమారు 1800 మంది రుణం పొందారని కేవలం 600 మందికి రుణమాఫీ కావడం దారుణమన్నారు.రుణమాఫీ కాకపోవడంతో రైతులు మనోవేదనకు గురి చెందుతున్నారని తక్షణమే బ్యాంకు అధికారులు, ప్రభుత్వం అర్హులందరికీ రుణమాఫీ చేయాలన్నారు.అనంతరం తహసిల్దార్ ఆఫీస్ ఎదుట బైఠాయించి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.ధర్నామూలంగా ప్రయాణికులకు, వాహనాలకు కొంతసేపు అంతరాయం కలిగింది.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్, నాయకులు దార్ల రామ్మూర్తి గాయపు జయపాల్ రెడ్డి,పింగిలి శ్రీనివాస్,బైరు పటేల్ కొమురయ్య గౌడ్,గండు నాగయ్య గౌడ్,మద్దెల సుధాకర్ గౌడ్,గుండ్ల వెంకన్న పటేల్,పప్పుల వెంకన్న,వడపల్లి కొండయ్య గౌడ్, భూక్య బాలాజీ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సీఎం పోటీలు





**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని మినీ స్టేడియంలో మండల స్థాయి మరియు మున్సిపాలిటీ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ గంగాధర్లు కలిసి సీఎం క పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎటువంటి పోటీలు చాలా ఉపయోగపడతాయని అన్నారు గ్రామ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం రేవంత్ రెడ్డి తనవంతు కృషి చేస్తున్నారని అన్నారు బాన్సువాడ నియోజకవర్గంలో ఎటువంటి క్రీడలను ప్రోత్సహించడానికి శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి మరియు తాను ఎల్లప్పుడూ ముందుంటానని బాలరాజు అన్నారు అంతకు ముందు ఆయన వివిధ గ్రామాల నుంచి మరియు మున్సిపాలిటీ పరిధిలోని క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలికి

# తీసేందుకే సీఎం కప్ పోటీలు



**తెలంగాణ పత్రిక ఖమ్మం:** ఏన్కూరు (డిసెంబర్ 10)మండల కేంద్రంలో గురుకుల పాఠశాల సీఎం కప్, క్రీడ మంగళవారం ఎంపీడీవో రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు మైదానంలో మండల స్థాయి బాలుర సీఎం క్రీడా పోటీలు ఉల్లాసంగా ఉత్సాహంగా పోటీలు జరిగాయి. ఎస్ఐ రఫీ క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడి క్రీడా కారులను ఉత్సాహ పరిచారు.ఉదయం నుండి సాయంత్రం వరకు పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, తహసిల్దార్ శేషగిరిరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం కూరాకుల సైదయ్య, ఎంపీ ఓ జి వి ఎస్ నారాయణ, గుడ్ల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులువీర, నరసయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పుణ్యక్షేత్రాల వేదికల వద్ద ఇందూరు చిన్నారుల నృత్య ప్రదర్శన....

## - ఆహుతులను ఆకట్టుకుంది
## నాట్య గురువు పేరణి సతీష్...



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 10**ఇందూరు పట్టణానికి చెందిన ధనిత్ డాన్స్ అకాడమి నాట్య గురువులు పేరిణి సతీష్ శిష్య బృందం 20 మంది చిన్నారులు అయోధ్య,వారణాసి, అస్సిగాట్లైన పుణ్యక్షేత్రాల వేదికల వద్ద నృత్య ప్రదర్శన చేసి అక్కడి ఆహుతులను అలరించారు.ఈ కార్యక్రమ నిర్వహకులు చిన్నారులను అభినందించి జ్ఞాపికలు మరియు ప్రశంస పత్రాలను అందించారు.అనంతరం నాట్య గురువు పేరణి సతీష్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్య పడిపూజ పుష్పం సుఖి మహోత్సవం

## -చైర్మన్ 31వ వివాహ దినోత్సవ



**నర్సంపేట డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సపేట పట్టణం యందు ఈరోజు 9 డిసెంబర్ 2024 రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం నందు ఆలయ సేవ చాటం ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయంలో దివ్య పడిపూజ పుష్పవిషేకం ఏర్పాటులో దాతలు తొగరు శ్రీలత నరేందర్ రెడ్డి కోట సత్యవతి శ్రీనివాస్ మస్కట్ దేశ నివాసితులు శానగొండ సాయి సాకేత్, పద్మజా కర్ణాకర్, నర్సంపేట పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మరియు వాసవి ఫ్రెండ్స్ అసోసియేషన్ నర్సంపేట, ఆలయ గురుస్వామి గందె సుజాత సంజీవరావు దంపతుల కుమారుడు రాకేష్ రమేష్ వెంకటేష్, మండల మమతా గౌరీ శంకర్ రెడ్డి చిందం కళావతి వీరన్న కుమారులు ప్రశాంత్ శ్రావ్య దక్షిత శ్రీయాన్స్ అర్చన్ లు ఆలయ అధ్యక్షులు కమిటీ చేతులమీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి 108 పుష్ప గంపలతో గర్భగుడి యందు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి మూలవిరాట్ కు పుష్పాభిషేకం చేయగా పడిపూజ దాతలు శిరస్సుపై స్వామివారి విగ్రహాన్ని పదునెట్టాంబడి పై ఆసంగం చేయగా పూజ నిర్వాహకులు శ్రీమాన్ శ్రీ బ్రహ్మశ్రీ శ్రీ వెంకటేశ్ శర్మ 18 కలుశాలపై పుష్పాలు దివ్య జ్యోతిలతో అభిషేకాలు చేయగా దాతలు నైవేద్యం శిరస్సుపై ధరించి స్వామివారికి సమర్పించగా మాలదొర స్వాములకు భక్తులకి మహానదుల ప్రసాదం ఇతర చేయడం జరిగింది. తదుపరి మంగళవారం ఆలయంలో 27వ మహా అన్నదాన ప్రసాద వితరణలో దాతలుగా పెరుమండ్ల మానస శ్రీధర్ రెడ్డి కంది పద్మావతి కొమురారెడ్డి దంపతుల కుమారుడు శివశంకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కొంచెం లావణ్య కృష్ణ మూర్తులు అన్నదాన ప్రసాద వితరణ చేరిన జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పూజారి వెంకటేష్ శర్మ మాట్లాడుతూ పల్లి వేట పంబ రట్టు నర్సంపేటలో అతిపెద్ద వైభవంగా జరిగింది కేరళలో చేస్తున్న పూజ విధానం ఇక్కడ భక్తుల సహకారంతో జరగడం చాలా ఆనందకరం గా భావిస్తూ ఆలయంలో అభివృద్ధి కోసం ప్రతి భక్తుడు తమ వంతు సహాయంగా ప్రతి నెలకు భక్తితో ఆర్థిక సహాయం చేస్తూ దీప దీప నైవేద్యం లకి ఖర్చు చేయాలని కోరుతూ రైతు బాగుంటే ప్రపంచం బాగుంటుంది ప్రతి భక్తుడు మాల ధరించాలి అయ్యప్ప దీక్షలో కోరుకోవాలి అనే వివరిస్తూ శబరిమలై యాత్రలో ప్రతి భక్తుడికి భద్రత ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉన్నాయని చెప్పారు. ఆలయ చైర్మన్ దంపతులకు



ఘనంగా శాలువా పుష్పాలతో సన్మానం చేస్తూ 31 వ వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ చైర్మన్ సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య వంగేటి గోవర్ధన్ గుప్తా చేకిలం కృష్ణమూర్తి పిన్నా రామనాథం శింగిరికొండ వేణుగోపాల్ శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ దొడ్డ వేణు మల్లెల రాజు ఆకుల ప్రభాకర్ ఆలయ గురుస్వాములు ఆలయ కమిటీ బృందం గుమస్తా దేశి రాము శ్రీధర్ మద్రి రాజు దాతల బంధుమిత్రులు కుటుంబ సభ్యులు ఇతర గ్రామాల మాలదర స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు (లోకేష్ రెడ్డి)



**తెలంగాణ పత్రిక ఉజ్జగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 10** హుజూర్ నగర్ లోని క్రాస్ రోడ్ లో ఉన్న కూరగాయల మార్కెట్ సైదిరెడ్డి కుమారుడు లోకేష్ రెడ్డి 8వ తరగతి సోమవారం సాయంత్రం 6 గంటలకు హుజూర్ నగర్ లోని కొత్త బస్టాండ్ లో బస్ ఎక్కి ఎక్కడికో వెళ్ళాడని ఎవరికైనా కనిపిస్తే ఈ క్రింద ఉన్న నంబర్స్ కు కాల్ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సెల్,96765 46388,99637 763889 848581888

## అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 10హుజూర్ నగర్ పట్టణంలోని దర్గా చెరువు కాలనీకి చెందిన షేక్ అశ్రఫ్ కి సోమవారం మొదటి వార్డు ఇంచార్జ్ ఆరిఫ్ షాదీ ముబారక్ చెక్కు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, కుల మత బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరకాలం అయిందని ప్రజా ప్రభుత్వంలో ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం మొదలుకుని 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ మరియు ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతు భీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# సమ్మె బాట పట్టిన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి 11 మహబూబ్నగర్ జిల్లా** .సమగ్ర శిక్ష అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిన రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 19000 మంది ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లినట్టు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు తెలియజేశారు గత 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నామని గత సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పుడు సమ్మె చేస్తున్న సమయంలో అప్పటి పిసిసి రాష్ట్ర అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలో హనుమకొండ ఏకశిలలో జరుగుతున్న మా సమ్మెలో పాల్గొని మీకందరికీ మా ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే తప్పనిసరిగా మినిమం టైమ్స్ ఇస్తామని మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని%ఆ చాయ్ తాగే లోపు జీవో ఇస్తానని హామీ ఇచ్చి ఒక సంవత్సరం పూర్తి అవుతున్న ఇప్పటివరకు స్పందన లేదని అదేవిధంగా ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు ఇప్పటివరకు ఎన్నో విన్నతులు ఇచ్చిన స్పందన రాకపోవడంతో గత నెల 18వ తేదీ రాష్ట్ర ఎస్పీడి గారికి సమ్మె నోటీస్ ఇచ్చి18 రోజులు అవుతున్న కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఈరోజు నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు మహబూబ్నగర్ జిల్లాలో కేజీబీవీలు పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది లో 400 పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు 115 సిఆర్పిలు 43 ఐఆర్పిలు 20 మంది మెసెంజర్ 12 మంది కంప్యూటర్ ఆపరేటర్లు 11 మంది ఎంఐఎస్ కోఆర్డినేటర్లు 8మంది మరియు డిపిఓ స్టాఫ్ 6 మంది మొత్తం దరిదాపుగా జిల్లాలో 600 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మా హక్కులను మరియు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లేదా మినిమం బేసిక్ పే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమహిళలకు వేతనంతో కూడిన 108 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని,హెల్త్ కార్డులు ,మంజూరుచేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఉద్యమంలో మరణించిన ఉద్యోగి10లక్షలుప్రకటించాలని డీఎస్సీలో 30% వెయిటేజ్ కల్పించాలని పదవి విరమణ తర్వాత పది లక్షలు బెనిఫిట్ కింద ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు కే శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి యాదగిరి జిల్లా కోశాధికారి ఎండి విక్రమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖజమైనది మహేష్ ప్రెసిడెంట్ ఇంటియాజ్ ఐఆర్పిల ప్రెసిడెంట్ శ్రీనివాసులు టాటా ఇంటీరియల్ ప్రెసిడెంట్ మెసెంజర్ లో ప్రెసిడెంట్ గంగమ్మ కేజీబీవీ ప్రెసిడెంట్ శంకరమ్మ పీఈటీల ప్రధాన కార్యదర్శి సుజాత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


# సమ్మె బాట పట్టిన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 11 మహబూబ్నగర్ జిల్లా** .సమగ్ర శిక్ష అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిన రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 19000 మంది ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లినట్టు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు తెలియజేశారు గత 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నామని గత సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పుడు సమ్మె చేస్తున్న సమయంలో అప్పటి పిసిసి రాష్ట్ర అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలో హనుమకొండ ఏకశిలలో జరుగుతున్న మా సమ్మెలో పాల్గొని మీకందరికీ మా ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే తప్పనిసరిగా మినిమం టైమ్స్ ఇస్తామని మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని%ఆ చాయ్ తాగే లోపు జీవో ఇస్తానని హామీ ఇచ్చి ఒక సంవత్సరం పూర్తి అవుతున్న ఇప్పటివరకు స్పందన లేదని అదేవిధంగా ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు ఇప్పటివరకు ఎన్నో విన్నతులు ఇచ్చిన స్పందన రాకపోవడంతో గత నెల 18వ తేదీ రాష్ట్ర ఎస్పీడి గారికి సమ్మె నోటీస్ ఇచ్చి18 రోజులు అవుతున్న కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఈరోజు నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు మహబూబ్నగర్ జిల్లాలో కేజీబీవీలు పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది లో 400 పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు 115 సిఆర్పిలు 43 ఐఆర్పిలు 20 మంది మెసెంజర్ 12 మంది కంప్యూటర్ ఆపరేటర్లు 11 మంది ఎంఐఎస్ కోఆర్డినేటర్లు 8మంది మరియు డిపిఓ స్టాఫ్ 6 మంది మొత్తం దరిదాపుగా జిల్లాలో 600 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించిమా హక్కులను మరియు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లేదా మినిమం బేసిక్ పే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమహిళలకు వేతనంతో కూడిన 108 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని,హెల్త్ కార్డులు ,మంజూరుచేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఉద్యమంలో మరణించిన ఉద్యోగి10లక్షలుప్రకటించాలని డీఎస్సీలో 30% వెయిటేజ్ కల్పించాలని పదవి విరమణ తర్వాత పది లక్షలు బెనిఫిట్ కింద ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు కే శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి యాదగిరి జిల్లా కోశాధికారి ఎండి విక్రమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖజమైనది మహేష్ ప్రెసిడెంట్ ఇంటియాజ్ ఐఆర్పిల ప్రెసిడెంట్ శ్రీనివాసులు టాటా ఇంటీరియల్ ప్రెసిడెంట్ మెసెంజర్ లో ప్రెసిడెంట్ గంగమ్మ కేజీబీవీ ప్రెసిడెంట్ శంకరమ్మ పీఈటీల ప్రధాన కార్యదర్శి సుజాత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


# భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

## - సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి
## - ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయండి ఫోన్లో ఎమ్మార్వో తో మాట్లాడిన కలెక్టర్ మనుచౌదరి



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపోచమ్మ సాగర్ భూనిర్వాసితులకు అండగా ఉంటామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులైన మామిడ్యాల గ్రామస్తులు ప్రజావాణిలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసి తమకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్లాట్లు, ఇల్లు రాలేదని జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి నిర్వాసితులతో మాట్లాడుతూ మీకు రావాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు ఇప్పిస్తామని అన్నారు. ఫోన్లో ములుగు ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డికి మాట్లాడి మామిడాల గ్రామస్తులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. గ్రామస్తుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఫోన్లో ఎమ్మార్వోతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రెండు రోజులలో లిస్టు వెరిఫై చేయించి ఇస్తామని ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మామిడాల గ్రామస్తులు జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసిన అనంతరం ములుగు ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డిని కలిసిన అనంతరం వారితో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారితో ఫోన్లో మాట్లాడారని గ్రామంలో ఎంత మందికి ఫుల్ ప్యాకేజీలు, 18 సంవత్సరాలు నిండిన వారికి ప్లాట్లు, ఒంటరి మహిళలకు ఎంతమందికి రావాలో లిస్టు వెరిఫై చేయించి రెండు రోజులలో ఇస్తామని ఆయన అన్నారు.జిల్లా కలెక్టర్ కు రుణపడి ఉంటాం కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మనుచౌదరికి రుణపడి ఉంటామని అన్నారు. ఏడు సంవత్సరాల నుండి తిరుగుతున్నా కూడా మమ్మల్ని ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదని మా భూములు మా తాతలు సంపాదించిన ఆస్తిని ప్రభుత్వానికి ధారపోశామని అయినా కూడా మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదని వారన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాతో మాట్లాడి మా సమస్యలు పరిష్కరించి మాకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు ఇప్పించినందుకు ధన్యవాదాలు తెలుపు కుంటున్నామని వారు సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ నిండు నూరేళ్లు సంతోషాలతో ఉండాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## -కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్-10-తెలంగాణ పత్రిక:-** మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సవరించిన ఓటరు జాబితా ప్రకారము నాలుగు కొత్త గ్రామ పంచాయతీలు కలుపుకొని మొత్తం 400 గ్రామపంచాయతీలో 3368 వార్డుల్లో 3368 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పెరిగిన కొత్త గ్రామ పంచాయతీలలో భానాపూర్ మండలంలోని రంగపేట, కడెం మండలం న్యూ ధర్మాజీపేట, తానూర్ మండలం కళ్యాణి, కుబీర్ మండలం రాంసింగ్ తాండ గ్రామాలు ఉన్నట్లుతెలిపారు. జిల్లాలో మొత్తం2,33,687 మహిళా ఓటర్లు, 2,12,517 పురుష ఓటర్లు, 15 మంది ఇతర ఓటర్లతో కలుపుకొని మొత్తం 4,46,219 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ ఓటరు జాబితా పై ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు ఉన్నట్లయితే మండల స్థాయిలో జరగబోవు సమావేశంలో రాత పూర్వకంగా అధికారులకు వివరిస్తే, వాటిని విచారించి తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డిఎల్పిఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, గంగ్రత్ రమేష్, సిరికొండ రమేష్, గాజుల రవి, ముజార్, నరేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత విలువ

## - ఎస్ఆర్ ఫౌండేషన్ మహమ్మద్ సుల్తాన ఉమర్



**దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్10(తెలంగాణ పత్రిక):**చదువు ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతామని ఉన్నత చదువులతోనే సమాజంలో గుర్తింపు విలువ లభిస్తుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. మంగళవారం దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో వారి కుమారుడు ఇమ్రాన్ జన్మదినం సందర్భంగా మూడు అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు పలకలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మదిన వేడుకలు అంటేనే అంగరంగ వైభవంగా విందులు వినోదాలతో ఎంతో ఆడంబరంగా జరుపుకుని నేటి రోజులలో తమ కుమారుడు ఇమ్రాన్ పుట్టినరోజు సందర్భంగా మూడు అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పలకలు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అలాంటి బాలలకు క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యాబుద్ధులు, నేర్పించి ఉన్నత శిఖరాలకు చేర్చడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.డా. బాబాసాహెబ్ అంబేద్కర్ కడుపేదరికం కుటుంబంలో జన్మించిన ప్రపంచంలోనే ఉన్నత చదువులు చదివి ప్రపంచ జ్ఞానివేత్తగా ఎదిగిన దేశానికి రాజ్యాంగాన్ని అందించారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని పిల్లలకు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, వినయం, సాంస్కృతి సంప్రదాయాలతో పాటు నైతికవిలువలతో కూడిన విద్యాభ్యాసం అందేటట్లు చూడాలన్నారు.రాబోయే తరాలకు ఆస్తులు సంపాదించే కాకుండా విద్యను అందిస్తే అదర్శంగా జీవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల, సువర్ణ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల మహిళలపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గం

## - సిఐటియు జిల్లా ఎండి ఖలీల్ నాయకులు కలిసి మాట్లాడుతూ




**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఆశ వర్కర్ల హైదరాబాద్ చలో కార్యక్రమం ఉండగా ముందస్తుగా సిఐటియు నాయకులు ఆశ వర్కర్ల అరెస్ట్ చేయడం అర్ధరాత్రి నుంచి అరెస్ట్ చేయడం చాలా సిగ్గుచేటు శాంతియుతంగా కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించాలని ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని కమిషనర్ కార్యాలయం ముందు శాంతి యుతంగా ధర్నా చేస్తున్న ఆశ వర్కర్ల పైన పోలీసులు దౌర్జన్యంగా లాఠీచార్జ్ చేయడం చాలా సిగ్గుచేటు 2023లో ఎన్నికల్లో హామీ అమలు చేయకుండా వచ్చినట్టు మహిళలను చూడకుండా కొట్టడం ఎంతవరకు సమంజసం ఒక సంవత్సరం పాలనలో మహిళలందరిని కోటీశ్వరులు చేస్తామని ఒక పక్క మంత్రులు మమ్మల్ని కొట్టుతున్నారు ఇంకోపక్క పోలీసులను పెట్టి దౌర్జన్యంగా కొట్టడం చేస్తున్నారు ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాము అరెస్ట్ అయిన వారిలో సిఐటి జిల్లా నాయకులు ఎండి ఖలీల్ కవిత రమా సుచిత్ర తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**కొండపాక, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):**ముఖ్యమంత్రి సహాయనిధి నిస్సహాయ స్థితిలో వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతో తోడ్పాటును అందిస్తుందని ఖమ్మంపల్లి గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ, అక్షయిత్ పెద్దసాయన్నగారి యాదగిరి అన్నారు. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి పరుశురాములుకు మంజూరైన రూ. 60000 సిఎంఆర్ఎఫ్ చెక్ ను మంగళవారం ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. నిధుల మంజూరుకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంద శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2కే రన్ పోస్టర్ ని ఆవిష్కరించిన బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్




**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 10**తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21న నెక్లెస్ రోడ్డు నందు నిర్వహించనున్న 2కే రన్ పోస్టర్ ని బీసీ సంక్షేమ మరియురవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మత్తులో యువత పెడ దోవ పట్టటం సమాజానికి హానికరం ఇలాంటి విషయాల పట్ల తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని తెలంగాణ విద్యా సమితి కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తారక్ గౌడ్, కేతిరి వెంకట్ ,న్యూ స్టార్ వెంకట్, జద్దు సంతోష్ నాయుడు, శ్యామ్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి,డిసెంబర్10(తెలంగాణ పత్రిక):తెలంగాణ అస్తిత్వ చిహ్నాలను,విగ్రహాలను ప్రజాభియిష్టం లేకుండా మారుస్తూ అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ బిఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో చిన్న ముల్కనూరు గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిది గా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక చేతిలో బతుకమ్మ,ఒక చేతిలో పంట సిరి,శిరమున కిరీట ధారణ,మోమున చిరునవ్వు,రాజసమొలకే నిలకడ,దైవత్వం ఉట్టిపడే కాంతివంతమైన మోము, కరుణ కురిసే నయనాలు, తెలంగాణ ప్రజల దర్పం కనపర్చే ఠీవి,అన్నీ కలగలిసిన అపరంజి తల్లి విగ్రహం ఇదేనని అన్నారు.ఈ రూపాన్ని ప్రజల హృదయాలనుండి పెరికేసే ప్రయత్నం చేస్తున్న ఈ ప్రభుత్వం చరిత్రలో అత్యంత దరిద్రమైన ప్రభుత్వంగా మిగిలిపోనున్నదని అన్నారు.చేతిలో బతుకమ్మ లేని తెలంగాణ తల్లి ఏకంగా తెలంగాణ చరిత్ర సంస్కృతి నుండి బతుకమ్మను తొలగించడమే.తెలంగాణ ఆత్మగౌరవం,అస్తిత్వంలో భవిష్యత్ లో బతుకమ్మ ఉండదు అని చెప్పడమే అని అన్నారు.నిన్న కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరించిన తెలంగాణ తల్లి రూపం కేవలం కాంగ్రెస్ పార్టీ తల్లి వలె ఉందని గతంలో ఉన్నటువంటి తెలంగాణ తల్లి రూపాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే కాంగ్రెస్ ఏడాది పాలన అని విజయోత్సవాలు చేస్తున్నారు నిజానికి ఏడాది పాలనలో ప్రజలు కోరుకున్న మార్పు జరుగలేదు.ప్రజలకు ఇచ్చిన హామీలను



నేరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని,నమ్మించి గొంతుకోసిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు తప్ప చేసిందేమి లేదని అన్నారు.చరిత్ర నిర్మాణంలో పాల్గొనని వారు మొదట చేయాలనుకునే పని చరిత్రను చెరిపివేయాలనుకోవడం.అది కుదరని పక్షంలో దానిని వక్రీకరించడం.ఇప్పుడు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పనులివే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య,సింగిల్ విండో చైర్మన్ జంగా రమణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ మాజీ మెంబెర్ సాంబారి కొమురయ్య,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,పార్టీ ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, పెసరి రాజేశం,నాయకులు నాగేల్లి రాజిరెడ్డి,మండల నాయకులు దుడ్డెల లక్ష్మీనారాయణ,గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి,ఆకవరం మఠం శివప్రసాద్,గీట్ల తిరుపతి రెడ్డి, శ్రీనివాస్,బోయిని రమేష్, నారాయణ,మాజీ సర్పంచ్లు సన్నీళ్ల వెంకటేశం,ముప్పిడి నర్సింహా రెడ్డి,బోయిని శ్రీనివాస్ నాయకులు ముప్పిడి రాజిరెడ్డి,సదానందం, సారంపాగణి,నారాయణ, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో మంచి వరవడి, క్రమశిక్షణ పెంపొందించుకోవాలి...

## - సందేశమిచ్చినఎం.పీ.డీ.వో జె క్రాంతి

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక)మండల స్థాయి సీఎం కప్ క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ నందు మంగళవారం ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతు విద్యార్థులు శారీరక అభ్యాసం వదిలేసి సెల్ ఫోన్ లకు అలవాటై చెడు ధోరణిలకు లోన్ అవుతున్నారని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ఆటలతో మంచి వరవడి క్రమశిక్షణ పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. తద్వారా సోదర భావం మంచి స్వభావం కలిగి ఉండవచ్చని సందేశానిచ్చారు. చదువు ఆటలు రెండు కూడా ఎడ్ల బండి నడవడానికి రెండు ఎద్దులు ఏ విధంగా దోహదపడతాయో ఆటలు చదువులు కూడా విద్యార్థికి ఉపయోగపడతాయని సందేశ ఇచ్చారు. స్కూలు వాతావరణం మంచిగా ఉండాలి. ఒక పద్ధతిని విద్యార్థులు అలవాటు చేసుకోవాలి. పోరాడే పటిమ తపన విద్యార్థుల్లో పెంపొందించుకోవాలి. సంస్కారం, సభ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, అభివృద్ధి చేసుకోవాలి. విద్యార్థులను ఉ



ద్దేశించి క్రీడల సందర్భంగా ఎంపీడీవో జె క్రాంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.ఓ జి.హరి ప్రసాద్ మరియు ఎం.ఈ.ఓ కాలేరు యాదగిరి , పాఠశాల హెచ్.ఎం సి.హెచ్ వెంకటరమణార్యయ, పోలేపాక వెంకటరెడ్డి, పీడీలు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, డి. విజయ్ చందర్, పద్మ, ప్రణయ్ ప్రభ, పి ఈ టి లు రవి, మధు, లలిత, తారక ప్రవంతి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

## -ఎంపీడీవో దివ్యదర్శనరావు

## -ఎంఈఓ రాజయ్య

సుల్తానాబాద్,డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఎంఈఓ రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు నుండి కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని



సీఎం కప్పును విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, సంధ్య, మధుకర్, శ్రీవాణి, వెంకటేష్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత క్రీడలలో రాణించాలి

## మండల ఎంఈఓ వెంకటాచారి





తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 10 సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల స్థాయి సిఎం కప్ గేమ్స్ ను మఠంపల్లి ఎంఈఓ వెంకటాచారి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలలో రాణించాలని సిఎం కప్ మండలంలో మంచి ప్రతిభ కనబరచి, జిల్లాలో మరియు రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి మఠంపల్లి మండలంకు మంచి పేరు తీసుకు రావాలని పిలువు నిచ్చారు. ఈ కార్య క్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వరరావు ఎం వీరస్వామి ఉ పేందర్ రెడ్డి నరేష్ ఎస్ నాగరాజు శివ నాగరాజు వై ముక్కంటి సతీష్,సునీత, కాశీ లక్ష్మి మరియు విద్యార్థిని, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# చిరగ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట రాయుళ్ళ అరెస్టు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక (ప్రతినిధి(నవంబర్ 10)జహీరాబాద్ నియోజకవర్గం చిరాగ్పల్లి లో 10.12.2024 రాత్రి సమయంలో గోవిందాపూర్ గ్రామ శివారులో అడివి ప్రాంతం లో పేకాట ఆడుతున్న 10 మంది పేకాట రాయుళ్ళ పై జహీరాబాద్ టౌన్ సి. ఐ శ్రీ. శివలింగం గారు, చిరగ్పల్లి యస్ ఐ శ్రీ రాజేందర్ రెడ్డి గారు వారి సిబ్బంది తో రైడ్ చేసి వారి వద్ద నుండి రూపాయలు %=0%. 142000/-, 10 సెల్ ఫోన్లు మరియు మూడు కార్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు శ్రీ రాజేందర్ రెడ్డి, యస్ ఐ, చిరగ్పల్లి గారు తెలిపినారు. గ్రామాలలో ఎవరైనా పేకాట కానీ, జూదం, మట్కా మరియు ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమ్ము



పాల్పడితే వారిపై కఠినమైన తీసుకోబడును అని శ్రీ. శివలింగం, సి. ఐ, జహీరాబాద్ టౌన్ గారు హెచ్చరించినైది

# మర్పడగలో తెలంగాణ తల్లి విగ్రహానికి పలాభిషేకం

కొండపాక, డిసెంబర్ 10,(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు ఆమడ దూరంలో ఉందని బిఆర్ఎస్ రైతు విభాగం సీనియర్ నాయకుడు ఏమల రాజిరెడ్డి అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మర్పడగలో పూర్వ తెలంగాణ తల్లి విగ్రహానికి పలువురు మహిళలు , నాయకులతో కలిసి ఆయన మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బేపోని కాంగ్రెస్ పార్టీ బలవంతపు అభిరుచులను ప్రజలపై రుద్దుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో దెబ్బెట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 10జేవీసీ నేత సోమగాని నరేందర్ గౌడ్,సర్వజన హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం లభిస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ జేవీసీ నేత సోమగాని నరేందర్ గౌడ్, హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజీ నాయక్ లు అన్నారు. డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హుజూర్ నగర్ లో ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధారా మనోహర్ అధ్యక్షతన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమగాని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం కానీ అవి అనేక సందర్భాలలో ఉల్లంఘనలకు గురవుతున్నాయని కులం ఆధారంగా మనుషులపై వివక్షత చూపడం భారతదేశంలో అనేక దశాబ్దాలుగా కొనసాగించిదన్నారు. బాలికలు, స్త్రీలు మరియు వృద్ధులపై హింస పెరుగుతుందని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో పేర్కొనడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటీవల జైల్లో కూడా షెడ్యూల్ కులాలకు సంబంధించిన వారిని మరుగుదొడ్లు శుభ్రం చేయించడం మరియు నీటి ట్యాంకులను కడిగించడం వంటి విషయాలను భారత సర్వోన్నత న్యాయస్థానం కూడా తప్పు పట్టిందన్నారు. కాలం చెల్లిన చీకటి చట్టాలను, సెక్షన్లను రద్దు చేయాలని, భారత్ లో మానవ హక్కుల కమిషన్ ను మరింత బలోపేతం చేయాలని అంతేకాకుండా అన్ని విషయాలలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి ప్రజాస్వామిక వాతావరణాన్ని ఏర్పరచినప్పుడే మానవ హక్కులు రక్షించబడతాయని





అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం మండల అధ్యక్షుడు పందిరి యల్లారెడ్డి, సామాజిక కార్యకర్త లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర టౌన్ డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించి ందని,గ్రామస్థాయి నుండి ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తోంది అని 2032 లో జరిగే ఒలంపిక్స్ లో పథకమే లక్ష్యంగా క్రీడాకారులను తయారు చేయడానికి సీఎం కప్ ఉపయోగపడుతోంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది అని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల పై కూడా దృష్టి సారించాలని చెప్పారు.చొప్పదండి నియోజకవర్గం లో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తామని చెప్పారు. విద్యార్థులు సీఎం కప్పును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, గంగాధర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో





రామ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య ,సత్తు కనుకయ్య, పడాల రాజన్న, బుర్గు గంగన్న, జాగిరపు శ్రీనివాసరెడ్డి , రోమాల రమేష్ ,గునుకొండ బాబు, గుజ్జుల బాపురెడ్డి , దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపక మూడవ వార్షికోత్సవ మహోత్సవం





కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక)కేసముద్రం గ్రామంలో గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్టాపన మూడవ వార్షికోత్సవం కార్యక్రమం మొదటిరోజు అంగరంగా వైభవంగా దిగ్విజయంగా కొనసాగింది బుధవారం ముత్యాలమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించడంతో ఈ వార్షికోత్సవ కార్యక్రమం ముగియనుంది, జలాభిషేకం కార్యక్రమానికి కేసముద్రం గ్రామ ప్రజలు మహిళలు గ్రామ ఆడపడుచులు కుల మత అనే భేదభావం లేకుండా భక్తిశ్రద్ధలతో జలాభిషేకం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని భక్తి శ్రద్దలను చాటుకుని విజయవంతం చేయడం జరిగినది, అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మహా హోమం కార్యక్రమం జరగగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది,

# సంవత్సరిక కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక (ప్రతినిధి)నర్సంపేట మాజీ ఎంపీపీ %ం% బిఆర్ఎస్ పార్టీ నాయకులు,13వ వార్డు కౌన్సిలర్ రుద్రవరం ఓం ప్రకాష్ %ం% మల్లేశ్వరి కుమారుడు రుద్ర వంశీకృష్ణ సతీమణి రుద్ర లావణ్య గత సంవత్సరం కింద మరణించినారు . శ్రీశ్రీ రుద్ర లావణ్య సంవత్సరిక కార్యక్రమానికి హాజరై లావణ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి , నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ , మున్సిపల్ కౌన్సిలర్స్,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..



# రోడ్డుపై పడిపోయిన నిత్యావసరాల సంచిని బాధితుడికి అప్పగించిన ట్రాఫిక్ పోలీస్...

నిజామాబాద్ (తెలంగాణ) పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10.తేది 07.12.2024 నాడు మధ్యాహ్నం 1200 గంటల సమయంలో కోర్టు చౌరస్తాలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పైన వెళ్తూ సుమారు 2,000/- రూపాయల విలువ గల నిత్యావసర సరుకులు సంచి మోటార్ సైకిల్ పైన నుండి పడిపోగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాటిని కమాండ్ అండ్ కంట్రోల్ %జ.జ% కెమెరాల ద్వారా మోటార్ సైకిల్ నీ పరిశీలించగా కొత్త మోటార్ సైకిల్ వుండి రిజిస్ట్రేషన్ కాకపోవడం వలన తదుపరి సంచిలో వెతుగగా అందులో పాత బిల్ చిట్టి వుండగా






అట్టి బిల్ చిట్టి ద్వారా అతని అడ్రస్ తెలుసుకొని బాధితుడికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ మరియు సిబ్బంది ద్వారా నిత్యావసరాల సంచిని ఇవ్వడం జరిగినది.

# మెరుగైన పనితీరుతో లక్ష్యాన్ని చేరుకోవడం సులువు





**మందమర్రి, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):**–సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం తోపాటు తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ చైర్మన్, ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా మంగళవారం ఏరియాలోని కేకే 5గనిపై మూడు బదిలీల్లో మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం, ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, కంపెనీకి ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలు, సాధించాల్సిన పనులను సైతం చర్చించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులందరు కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఈ అండ్ ఎం డిజిఎం వై వెంకటరమణ,
ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్వీఎస్కే ప్రసాద్, డిజిఎం రాజన్న, డివైపిఎం ఎండి ఆసిఫ్, కేకే 5గని మేనేజర్ ప్రవీణ్ వి ఫాటింగ్, గని సేఫ్టీ అధికారి రమేష్, సంక్షేమ అధికారి కార్తీక్, గని అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లిని అవమానపరిచిన కాంగ్రెస్

**- పాలాభిషేకం చేసి నిరసన తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు**

**- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పా టు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ రాజకీయానికి నిరసనగా**



**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, డిసెంబర్ 10**ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుస కృష్ణ హరి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి బొప్పాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు అందే సుభాష్ గుల్లపల్లి నరసింహారెడ్డి ఎలెసాని మోహన్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ నారాయణపురం ఎంపీటీసీ మజీద్ కే డి సి సి డైరెక్టర్ గోగురి ప్రభాకర్ రెడ్డి సింగారం దేవరాజ్ ఎల్లారెడ్డిపేట టౌన్ అధ్యక్షులు ఎడ్ల సందీప్ యూత్ అధ్యక్షులు చందనం శివరామకృష్ణ నారాయణపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి కోకో పోటీలో కూచూరు విద్యార్థుల ప్రతిభ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి 11** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు మండల అధికారుల సమక్షంలో నిర్వహించారు. కోకో మండల స్థాయి క్రీడా పోటీలలో కూచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.
అధికారుల చేత ద్వితీయ బహుమతి షీల్డ్ తో పాటు మెడల్స్ మరియు సర్టిఫికెట్ లు తీసుకున్నారు. గతంలో కూడా మండల స్థాయిలో క్రీడా పోటీలలో కూచూరు విద్యార్థులు ప్రతిభ ఘనపరుస్తూ వస్తున్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ అభినందించారు.

# వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకు అఖిలపక్ష సమావేశం

**-అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి**

**అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ**





**తెలంగాణ పత్రిక.వేములవాడ డిసెంబర్ 10.**వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకు సమావేశాన్ని నిర్వహించుకున్న ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కొరకు రూపొందించిన డిజైన్ను మార్చాలని, అంబేద్కర్ విగ్రహ అభివృద్ధికి పై ఉన్న వివిధ అభిప్రాయాలను తొలగించాలని అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించుకున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహ చౌరస్తా సుందరీ కరణ డిజైన్ కొరకు ప్రజా సంఘాల అభిప్రాయాన్ని వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సేకరించాలని వారు కోరుకున్నారు, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని 1995లో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతులమీదుగా ఆవిష్కరించబడిన విగ్రహాన్ని గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమని, ఇప్పుడు చేస్తున్న అంబేద్కర్ గార్డెన్ సెంటర్ పాయింట్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిలపక్ష సమావేశంలో ఒక నిర్ణయాన్ని తీసుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, సిరిగిరి రామచందు, గోలి మహేష్, దుమ్మ ఆనంద్, సంటి అంజిబాబు, గుండా థామస్, మూలే కిషోర్, బొడ్డు రాములు, జక్కల యాదగిరి, జింక శ్రీధర్, సిరిగిరి శ్రీకాంత్, పిట్టల సతీష్, లింగంపల్లి కిరణ్, గుడిసె మనోజ్ కుమార్, వంకయాల మహేశ్వర్, తాళ్లపల్లి నాగరాజ్, బొజ్జ చంద్రమోహన్, చర్ల రమేష్, చర్ల బాలు, ఆర్ ఎం వేణుగోపాల్, గుడిసె అరుణ్, కొల్లురి అమర్, జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యువ సంఘం ఆధ్వర్యంలో పాఠశాలలో సందర్శించడం జరిగింది



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బోర్లాం గ్రామంలో అంబేద్కర్ యువ సంఘం ఆధ్వర్యంలో హై స్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల చదువుపై మరియు ఉపాధ్యాయులు హాజరు పై అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నల్లోల సాయిలు ప్రధాన కార్యదర్శి మన్నె అనిల్ కుమార్ మరియు అంబేద్కర్ వాదులు ముమ్మ యి లక్ష్మణ్ రమేష్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాచరచన పోటీల్లో ఐపీఎస్ విద్యార్థులు ప్రతిభ




**సుల్తానాబాద్, డిసెంబర్-10 (తెలంగాణ పత్రిక) :** టాటా కంపెనీ వారు నిర్వహించిన టాటా బిల్డింగ్ ఇండియా స్కూల్ ఎస్సే కాంపిటీషన్ వ్యాచరచన పోటీల్లో స్థానిక స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆరుగురు విద్యార్థులు ఎర్ర శ్రీ నిత్య, రిషి వరుణ్, అన్విత, ప్రీతం రావు, విషిత శ్రీ, సాహిత్య అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి, రెండో బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షునిగా యంగల నరేష్ మాదిగ**



**తెలంగాణ పత్రిక ఖమ్మం ఏన్కూర్ (డిసెంబర్ 10)** మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును వచ్చి వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తున్న విధానంపై ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మరో ఉద్యమానికి సంసిద్ధం చేయడానికి నూతన నిర్మాణ మండల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగ పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒక సామాజిక న్యాయమైన ఉద్యమం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీం తీర్పును తక్షణమే తెలంగాణలో అమలు చేయాలని లేకుంటే మాదిగల నుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఏన్కూరు మండల అధ్యక్షునిగా యంగల నరేష్ మాదిగను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మంతెన ప్రవీణ్ మాదిగ, భాగం బెంజిమెన్ మాదిగ, గొడ్ల రామకృష్ణ మాదిగ,చిన్నపల్లి నరసింహారావు మాదిగను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇసనపల్లి కృష్ణ మాదిగ, కొరకుప్పల సీతారాములు మాదిగ,మంగళపూడి రాజ్ కుమార్, నాని,నాగరాజు, రమేష్ పాల్గొన్నారు

# జీవశాస్త్రం విద్యార్థుల పురోగతికి తోడ్పాటు







కుకునూరుపల్లి, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):జీవశాస్త్రంతో విద్యార్థుల నైపుణ్యాలు మెరుగవుతాయని కుకునూరుపల్లి మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య అన్నారు.
మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్న తిప్పారం హైస్కూల్ విద్యార్థులు బుర్ర జోష్ణవి, గురజకుంట దివ్యలను ఆయన మంగళవారం సన్మానించారు. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడానికి సహకరించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

# ఎస్సై ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణి



**తుంగతుర్తి: ప్రతినిధి(తెలంగాణ పత్రిక)డిసెంబర్10**తుంగతుర్తి మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ బండ రామారం పాఠశాలలో మంగళ వారం నాడు పదవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కడపర్తి శ్రీనివాస్ నాయుడు తన సొంత ఖర్చుతో వార్షిక పరీక్షల సన్నద్ధత కొరకు భౌతిక శాస్త్ర మెటీరియల్ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి మండల ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ హాజరై 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేసి వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా జీవితంలో ఉన్నత ఆశయాలు ఏర్పరచుకొని వాటి లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకన్న, పి కోటయ్య, గీత ,సుజాత, హాకిం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పైనుంచి కిందపడి వ్యక్తి ఆత్మహత్య...



ప్రభుత్వ నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 ఆసుపత్రి పైనుంచి కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు నాగారం చెందిన వడ్ల లక్ష్మణ్ అనారోగ్యంతో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు దీంతో ప్రభుత్వ ఆసుపత్రి అంతస్తుపై నుంచి కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నగరంలోని రెండో టౌన్ ఆవరణలో బ్లేడుతో కోసుకున్న యువకుడు...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 నగరంలోని రెండో టౌన్ ఆవరణలో ఓ యువకుడు బ్లేడుతో కోసుకున్న సంఘటన కలకలం రేపింది సోమవారం సాయంత్రం ఒక వ్యక్తి కుటుంబ కాలహాలతో రెండవ పోలీస్ స్టేషన్ కు వెళ్లాడు. దాంతో క్షణికావేశంలో టౌన్ ఆవరణలో బ్లేడుతో కట్ చేసుకున్నాడు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వెంటనే స్పందించి సదరు యువకుడిని జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు అక్కడ సైతం సర్జికల్ నైఫ్లతో కోసుకున్నాడు.

# గూడ్స్ ఆటో యూనియన్ అధ్యక్షుడు గా రెడ్డి పర్శరాములు



**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 10**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గూడ్స్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రెడ్డి పర్శరాములు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యక్షులుగా కందికట్ల సాయి, క్యాషియర్ బొద్దుల గణేష్, ప్రధాన కార్యదర్శిగా రంగు బాల రాజు, సహాయ కార్యదర్శిగా గౌరవేణి రాజు లను ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మధుకర్ రెడ్డి, శివాజీ, బాలకృష్ణ, పర్శ రాములు, రాజలింగం, విజయ్ ప్రశాంత్, అంజయ్య, దాస్, సందీప్, బాలు, నరసింహులు, అంజయ్య, వినయ్, విష్ణుప్రసాద్, ఎలుక పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# కళావతి మేడం.. మీ సేవలు అపూర్వం..

**ఐసిడిఎస్ సిడిపిఒ-శిరీష-అంగన్వాడీ టీచర్ పదవీ విరమణ-ఘన సన్మానం**



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 10: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలకేంద్రంకు చెందిన వనపర్తి కళావతి సుమారు 33 సంవత్సరాలు అంగన్వాడి టీచర్ గా ఇనుగుర్తిలో సేవలందించారు. మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం మహబూబాబాద్ ఐసిడిఎస్ కార్యాలయంలో కళావతిని సిడిపిఓ కె.శిరీష ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు ఉద్యోగులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సిడిపిఓ మాట్లాడుతూ..మూడు దశాబ్దాలకు పైగా గర్భిణిలకు బాలింతలకు కిషోర్ బాలికలకు చిన్నారులకు సేవలం దిస్తూనే ప్రభుత్వం నిర్దేశించిన పనులలో పాల్గొన్నారని మీ సేవలపూర్వమని అభినందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉద్యోగులు కళావతి కుమారులు రాము రవి కూతురు రజిత బంధువులు పాల్గొన్నారు.

# అండగా నిలిచినా కాంగ్రెస్ పార్టీ నాయకులు



మేడిపల్లి, భీమారం డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామానికి చెందిన రుచిత వివాహానికి కొంత ఆసరాగా నిలవాలని భావించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, భీమారం మండల అధ్యక్షులు దోసిలి పౌండేషన్ వ్యవస్థపాకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి (10,000/–), మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి (5000/–), ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు (5000/–), వెల్మ నవీన్ రెడ్డి (10,000/–), మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాధం వినోద్ (3000/–),సాయిని గంగారెడ్డి (2008/–), వల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సభ్యులు (5000/–), మొత్తం రూపాయలు 40,008/– తమ వంతుగా సహాయంగా రుచిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒడ్డె రాంరెడ్డి, గౌరీ దశరథం, చేటిపెల్లి రాజేశ్వర్, కొప్పుల కృష్ణ రెడ్డి, దర్శనాల లక్ష్మినర్సయ్య, వెల్మ రాజారెడ్డి, సందేలా తిరుపతి, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత రేషన్ బియ్యం తరలిస్తున్న కూలీలు



వైరా ,తెలంగాణ పత్రిక (డిసెంబర్ 10) వైరా మున్సిపాలిటీలోని పాత కూరగాయల మార్కెట్ రోడ్డు రేచర్ల వెంకట్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 5 క్వింటాల రేషన్ బియ్యాన్ని వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ ఆదేశాల మేరకు మంగళవారం తన సిబ్బంది పట్టుకున్నారు. పట్టుబడిన రేషన్ బియ్యం పంచనామా చేసి ఎంఎల్ఎస్, ఆర్ ఐ గురుమూర్తికి అప్పగించినట్లు తెలిపారు.

## నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ప్రెస్ క్లబ్ కు ఇవ్వండి



ఎల్లారెడ్డిపేట ,తెలంగాణ, పత్రిక ,డిసెంబర్ 10,మండల కేంద్రంలోని గల ప్రభుత్వ కార్యాలయములకు ఎదురుగా నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనంను గత 15 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంది. దానిని ప్రెస్ క్లబ్ కు కేటాయించాలని మంగళవారం రోజున స్థానిక గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి గుండోజు సత్తయ్య కు ఎల్లారెడ్డిపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికే బృందం ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పై అధికారుల అనుమతి మేరకు డి ఆర్ డి ఓ శేషాద్రి కి తెలిపి ఆయన ఆదేశాల మేరకు అప్పగిస్తామని పాత్రికేయుల కు హామీ ఇచ్చారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ ద్వారా ప్రెస్ క్లబ్ కు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనానికి సంబంధించి తీర్మానం ఇప్పించాలని ఎల్లారెడ్డిపేట బృందం పాల్గొన్నారు. కార్యక్రమంలో దిశ పత్రిక విలేకరి ఒగ్గు బాలరాజు యాదవ్ ప్రజాపక్షం జాతీయ దినపత్రిక విలేకరి జగదీశ్వర్, సూర్య దినపత్రిక సయ్యద్ షరీఫ్,జ్యోతి దినపత్రిక రవికాంత్ గౌడ్,సూర్య దిశ పత్రిక కులేరి కిషోర్ కుమార్,న్యూస్ తెలంగాణ విలేఖరి నెత్తట్ల సురేష్,భారత్ వార్త శ్రీరామోజు ప్రవీణ్ కుమార్, ప్రజాతీర్పు శ్రీరామోజు శేఖర్, ప్రతిపక్షం విలేఖరి ఒగ్గు మహేష్ చంద్ర యాదవ్ శాతవాహన ఎక్స్ప్రెస్ బీపేట మనోజ్ కుమార్, శేణార్థి తెలంగాణ రిపోర్టర్ బెస్త నరేష్ , తెలంగాణ పత్రిక విలేకరి అందె కృష్ణ పాత్రికేయ బృందం వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

## జువారి సిమెంట్ యాజమాన్యం సహకారంతో రేవూరు గ్రామానికి సిసి రోడ్డు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 10 :సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రేవురు గ్రామంలో జువారి సిమెంట్ యాజమాన్యం సహకారంతో రేవూరు గ్రామంలో విప్లకుంట్ల లక్ష్మారెడ్డి బజారు లో సీసీ రోడ్ సి యస్ ర్ ఫండ్ జువారి సిమెంట్ యాజమాన్యం ల్ యస్ ఓ పిల్లే ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి జువారి సిమెంట్ యాజమాన్యం సహకారం ఎప్పుడూ ఉంటుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు గ్రామ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక): సమన్వయం తో సిఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో క్రీడాశాఖ మరియు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి సిఎం కప్ క్రీడల నిర్వహణ పై చర్చించి తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఈ నెల 7 మరియు 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని, నేటి నుండి 12 వతేది వరకు మండల స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే 17, 18, 19 తేదీలలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళా శాల గ్రౌండ్ మరియు స్పోర్ట్స్ స్టేడియంలో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ క్రీడల జిల్లా స్థాయి పోటీలతో పాటు జిల్లా ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, యోగ, భాక్సింగ్, సైక్లింగ్, జూడో, చెస్, కిక్ భాక్సింగ్, బేస్ బాల్, రేజ్లింగ్, నెట్ బాల్, వుషో, బ్రిలియడ్స్ క్రీడాల సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతయిందని, జిల్లా స్థాయి క్రీడాలలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు నిర్దేశించిన విధులను సమన్వయముతో



నిర్వహించలన్నారు. క్రీడాప్రాంగణం తయారీ, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు, క్రీడాకారుల భోజన,వసతి, గ్రౌండ్ ను శుభ్రపరచడం, పీఈటి లను, క్రీడా సామాగ్రిని సమకుర్చడం, మెడికల్ క్యాంపు ఏర్పాటు, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి లోటు రాకుండా సమన్వయము తో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డీఓ మరియు జిల్లా క్రీడల అధికారి జయదేవ్ ఆర్యా, డిపీఓ దేవకీదేవి, జెడ్పి సిఇఓ రమేష్, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, డిఎం&హెచ్ఓ పల్వాన్ కుమార్, డిఎస్సీడిఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్ష అన్ని ఏర్పాట్లు చెయ్యాలి

### – జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–2 పరీక్ష అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో రాసేలా అన్ని ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–2 పరీక్ష నిర్వహణకు సంభందించి చిఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆపిసర్, రూట్ ఆపిసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలిస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా రిజినల్ కో ఆర్డినేటర్ విపి. రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిజిపిఎస్ సి గ్రూప్–2 పరీక్ష నిర్వహణ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 37 సెంటర్లలో 13,714 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్ష రాయనున్నారని, ఆయా సబ్జెక్ట్ ల వారీగా 4 పేపర్లు – ఆదివారం డిసెంబర్ 15వ తేది ఉదయం 10 గంటల నుండి 12:30వరకు జనరల్ స్టడీస్%డ% జనరల్ అబిలిటి (పేపర్–1), మద్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5:30గంటల వరకు హిస్టరీ–పోలిటి–సోసైటి (పేపర్–2), సోమవారం డిసెంబర్ 16 వతేది ఉదయం 10గంటల నుండి 12:30 గంటల వరకు ఎకానమీ డెవలప్మెంట్ (పేపర్–3), మద్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5:30గంటల వరకు తెలంగాణ మువెంట్ మరియు స్టేట్ ఫార్మేషన్ (పేపర్–4), పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అధికారులకు తెలిపారు. జిల్లా కేంద్రంలో 4 రూట్ లుగా విభజన చేశాక రూట్ అధికారులు మీకు కేటాయించిన పరీక్ష కేంద్రాలను ఒక రోజు ముందే చూసుకోని పరిక్ష రోజు స్ట్రాంగ్ రూం నుండి పరిక్ష పత్రాలను సెంటర్లకు చేర్చడం, తీసుకెళ్ళడం విత్ పోలిస్ ఎస్కార్ట్ సహయంతో పూర్తి బాధ్యత మీదే. పరిక్ష సమయానికి అరగంట ముందే గేటు ముసెస్తారు. పరిక్ష కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు ఓన్లీ సాధారణ చేతి గడియారం మాత్రమే అనుమతి ఇవ్వబడుతుంది. పరిక్ష కేంద్రం వద్ద రెండు ప్రదేశాల్లో చెక్ చెస్తారు. ఏ సెంటర్లో అయున కొంత మంది అభ్యర్థులు పరీక్ష రాయకుండా ఏదైన సమస్య తలెత్తిన, మాల్ ప్రాక్టీస్ కి పాల్పడిన వెంటనే ఆయా ఫ్లైయింగ్ స్క్వాడ్ మిగితా వారికి పరీక్ష రాయడంలో ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలి వినని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. కంటి చుపు లేని వారికి అవసరం అయున వారికి టిజీపీఎస్సి మార్గదర్శకాలు ప్రకారం స్క్రైబ్ లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 15,16 రెండు రోజులు ఎలాంటి కరెంట్ కోతలు లేకుండా చూసుకోవాల విద్యుత్ శాఖ అధికారులకు, ప్రతి సెంటర్ వద్ద ఒక ఆశా ఎఎన్ఎం తో కూడి హెల్త్ సంబంధిత సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, ఆర్టీసి అధికారులు స్పెషల్ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పోలిస్ అధికారులు పరిక్ష కేంద్రం చుట్టూ 144సెక్షన్ అమలు మరియు చుట్టు ప్రక్కన ఎలాంటి వాహనాలు పార్కింగ్ అలాగే పరిక్ష కేంద్రం చుట్టూ గట్టి బందోబస్తు, ప్రిస్కింగ్ ప్రక్రియ, పోలిస్ ఎస్కార్ట్ అందించాలని పోలిస్ నోఢల్ ఆపిసర్ అడిషనల్ డీసీపీ(ఏఆర్) సుభాష్ చంద్రబోస్ కి తెలిపారు. అందరు అధికారులు సమన్వయంతో టిజిపిఎస్ సి గ్రూప్–2 పరీక్ష నిర్వహణను విజయవంతం చేసేలా సమన్వయంతో పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న

### -ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంట బిక్షపతి,ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహ్మా- ఇబ్రహీంపట్నంలో ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):–బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న అని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంట బిక్షపతి,ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహ్మా అన్నారు.పండుగ సాయన్న ముదిరాజ్ 134 వ వర్ధంతి సందర్బంగా మంగళవారం రోజు ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంట బిక్షపతి ముదిరాజు,ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహ్మా ముదిరాజు ఆధ్వర్యములో ఘనంగా నివాలులు అర్పించారు.ఈ సందర్భంగా సంఘం అద్యక్షులు గంట బిక్షపతి మాట్లాడతూ పెత్తందార్ల దౌర్జన్యములో నలిగిపోతున్న భడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచిన మహానుబావుడు పెత్తందార్ల ఆగడాలను అణచివేసిన ఘనుడు నిరు పేదలకు అండగా నిలిచిన పండుగ సాయన్న ముదిరాజ్ ముదిరాజ్ జాతికి ఆదర్శ పాయుడుగా ఉన్నారు అని కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం అందరు కలిసి రావాలని ముదిరాజ్ ల ఉనికి ప్రభుత్వ ప్రతిపక్ష పార్టీలకు తెలియ రావాలని,ప్రభుత్వం ను ముదిరాజులు చిరకాలం నుండి కోరుతున్న %దీ.జ–ణ% గ్రూపు నుండి %దీ.జ–ూ% గ్రూపులకు మార్చాలని డిమాండ్ చేశారు.ఇట్టి విషయంపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యతీసుకొని



ముదిరాజులకు న్యాయం చేయాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమములో మంచాల మండల అధ్యక్షులు జిలమోని సత్తయ్య,ఇబ్రాహీంపట్నం నియోజకవర్గం సభ్యులు చింతక్రింది చక్రపాణి,పిట్టల సీతయ్య,ఈసరి మహెందర్,కావలి ధనంజయ్య,ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షులు కాకి చక్రపాణి,ముదిరాజు సంఘం నాయకులు పూజేరి కుమార్,ఎలమోని రమేష్,పిడుగు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్

చింతపల్లి డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):–ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు.మంగళవారం రోజు గోడుకొండ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో మాల్ వెంకటేశ్వర్ నగర్ కు చెందిన పద్మావతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.సుమారు 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు.ఉచిత వైద్య శిబిరంలో చూసిన వ్యక్తులకు వారు ఇచ్చిన చిట్టి తీసుకొస్తే మూడు నెలల వరకు ఉచితంగా ఓపి చూస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మట్లాడుతూ ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన పద్మావతి హాస్పిటల్ సిబ్బందిని



అభినందించారు.పద్మావతి హాస్పిటల్ ఛైర్మెన్ వై రాజవర్ధన్ రెడ్డి మట్లాడుతూ పేద ప్రజలకొరకు ముందు ముందు మరిన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.వైద్య శిబిరానికి సహకరించిన గ్రామ పంచాయతి కార్యాలయ నిర్వాహకులకు,పెద్దలకు ఆయన ప్రత్యేక కృత్షతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్,కాంగ్రెస్పార్టీ జిల్లా నాయకులు,మాజీ జెడ్పీటీసీ మాస భాస్కర్,గ్యార పోశయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మ,డాక్టర్ రమేష్,డాక్టర్ గణేష్, డాక్టర్ హుస్సేన్,ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్, ఓంకార్,రాజు,కృష్ణ,శివ ,శ్రీనివాస్,హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోతంగల్ లో నూతన బస్టాండ్ నిర్మించాలి




పొతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 10. పోతంగల్ మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ నిర్మించాలని సిపిఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ... బస్టాండ్ పరిసరాల ప్రాంతంలో కబ్జాకు గురైన స్థలాలను ఆర్టీసీ అధికారులకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు.మహిళ ప్రయాణికుల కొరకు నూతన మరుగుదొడ్లను టాయిలెట్స్ గదులను నిర్మించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గంగాధరప్ప పుప్పల లక్ష్మణ్ రాములు శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలోని ఓటర్ లిస్ట్ అవకతవకలపై ఫిర్యాదు



శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10,తెలంగాణ పత్రిక.. ఓటర్ లిస్టులో ఉన్న అవకతవకలను సరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను మంగళవారం నాడు నర్కుడ సీనియర్ నాయకులు విశ్వనాథం ఫిర్యాదు చేయగా. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సమగ్ర దర్యాప్తు చేయిస్తానని తెలియజేయడం జరిగింది

## సీఎం కప్ మండల స్థాయి పోటీలు ప్రారంభం




ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 10:

ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను మండల స్పెషల్ బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆఫీసర్ అఫ్జల్ బేగం ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని పల్లె ప్రకృతి వనంలో మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేరా బేగం ప్రారంభించారు. కోకో విభాగం నుండి 10 టీంలు పురషులు,మహిళలు 3 టీంలు, వాలీబాల్ విభాగం నుండి14 టీంలు పురుషులు, మహిళలు 3, కబడ్డీ విభాగం నుండి 9 టీంలు పురుషులు, 3 టీంలు మహిళలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్తయ్య, తహసిల్దార్ రాంచంద్రం, ఎంఈఓ కృష్ణహరి, జీపీ సెకరెట్రిలు ప్రవీణ్, మహేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిదర్శనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు:మాజీ ఎమ్మెల్యే వనమా

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక :కొత్తగూడెం : తెలంగాణ ప్రజల కాంగ్రెస్ పార్టీపై తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి మాజీ మంత్రి వనమా అన్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న అసలైన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి వనమా జై కేసీఆర్, జై కేటీఆర్, జై వనమా అంటూ నినాదాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ గారు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల కమిటీల నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మానవ జీవితంలో భాగం..
# మరుగుదొడ్ల వినియోగం

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక): ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించాలని.. మానవ జీవితంలో మరుగుదొడ్ల వినియోగం భాగమని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి మంగళవారం అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాలనుసారం, జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ %-% స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ ) ద్వార నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజల సహకారంతో క్షేత్రస్థాయి మరియు మండల అధికారుల ద్వారా ప్రజల్లో పారిశుధ్యం పైన అవగాహన కల్పించడం, ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం తోపాటుగా ఈ క్యాంపెయిన్ లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లను అలంకరించుకున్న వారిని గ్రామ, మండల స్థాయిలో గుర్తించి వారికి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రభుత్వాలు, త్రాగునీరు మరియు పారిశుధ్యం మానవ హక్కులగా గుర్తించడం జరిగిందని, ఇందుకుగాను ప్రభుత్వాలు, ప్రజలం దరికీ సౌకర్యంగా ఉండేలా పారిశుధ్య ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఈ సౌకర్యాలు గృహాలతో పాటుగా అన్ని ప్రజా స్థలాలు, పాఠశాలలు, అంగన్వాడీల్లో కచ్చితంగా ఉండాలని.., వినియోగించుకోవాలని సూచించారు. త్రాగు నీరు మరియు మరుగుదొడ్లు అవసరమైన చోట గుర్తించి వెంటనే అందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రపంచ మరుగుదొడ్ల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో నిర్వహించిన అధికారులను ఇందుకు సహకరించిన ప్రజలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.. ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహనా కల్పన- "ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లను, ప్రజా స్థలాలో మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచడం", మరుగుదొడ్డి అనేది కేవలం ఒక అవసరమే కాకుండా అది మన జీవితాల్లో ఒక భాగం మన ఇంటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటాము మన వ్యక్తిగత మరుగుదొడ్డిలను కూడా అంత పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మనకు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవడమే కాకుండా ఎలాంటి వ్యాధులు కూడా దరిచేరకుండా ఉంటాయి, మరుగుదొడ్డి వాడిన ప్రతిసారి సబ్బుతో చేతి చేతులు కడుక్కోవడం మరియు మరుగుదొడ్డిని పరిశుభ్రంగా చేసుకోవడం ద్వారా, ఎలాంటి అనారోగ్యాలకు, వ్యాధులు గురికాకుండా ఉండడం జరుగుతుంది, ఇ సందేశాన్ని క్షేత్రస్థాయి అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎం, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు గ్రామాల్లో మరియు పాటశాలల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్డిని శుభ్రంగా ఉంచుకొని అలంకరించుకున్న వారికి గ్రామస్థాయిలో, మండల స్థాయిలో సన్మానం చేశారు. అలాగే మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు మరియు వ్యక్తిగత మరుగుదొడ్డి అలంకరించుకున్న వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా రెవిన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి జయదేవ్ ఆర్య, పంచాయతీ అధికారి దేవకీ దేవి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలలో భాగంగా
# పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో అభ్యంతరాలు తెలుపండి

## జిల్లా ఎన్నికల అధికారి,
## కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):- పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో గుర్తించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతిలతో కలిసి ఎన్నికల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని 311 గ్రామపంచాయతీలలో 2 వేల 730 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 4 లక్షల 57 వేల 157 మంది జనాభా ఉండగా, 3 లక్షల 84 వేల 746 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 650 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలలో 2 వేల 574 పోలింగ్ కేంద్రా లు, 141 తాత్కాలిక, 15 ప్రైవేట్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ నెల 12వ తేదీ లోగా ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే స్వీకరించాలని, 13న అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, 16వ తేదీన తుది జాబితా ప్రచురణ కొరకు ఆమోదం పొంది
17వ తేదీన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రచురించడం జరిగిందని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన బ్యాలెట్ బాక్స్ లు సరిపడా అందుబాటులో ఉన్నాయని, బ్యాలెట్ పేపర్ల ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ ను గుర్తించడం జరిగిందని, డివిజనల్, జిల్లా స్థాయిలో ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తెలిపారు.సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థితిగతులను
# అధ్యయనం చేసిన వ్యవసాయ విద్యార్థులు



సూర్యాపేట,డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక ):గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా లయోలా అకాడమీ సికింద్రాబాద్ కి చెందిన బిఎస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ(పిఆర్ఎ) ద్వారా అధ్యయనం చేసినట్లు కెవికె గడ్డిపల్లి ప్రోగ్రామ్ అసిస్టెంట్,రావే ఇన్చార్జి ఆకుల నరేష్ తెలిపారు.మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు కుసుమవారి గూడెంలో మంగళవారం నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.వ్యవసాయ విద్యార్థులు గ్రామ పటం ద్వారా గ్రామంలోని మౌలిక సదుపాయాలు,సాగు భూమి విస్తీర్ణం,నీటి పారుదల, నేల రకాలు,వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఈ సదస్సులో వివరించారు.ఈ సంధర్భంగా విద్యార్థులు గ్రామంలో రైతులు ఎక్కువగా వరి పంటనే పండిస్తున్నారని, ఓకే పంట పండించడం వలన చీడపీడలు ఎక్కువ అవుతున్నాయని రైతులకు తెలిపారు.అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్నటువంటి గురించి నరేష్ వివరించారు.రైతులు సరైన అవగాహన లేక రసాయన ఎరువులు వాడుతున్నారని తెలిపారు.సమగ్ర ఎరువుల యాజమా న్యం,ఇతర పంట సాగు గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సామాజికవేత్త గంగా లింగారెడ్డి,రైతులు జిన్న చంద్రారెడ్డి,ఇరగదిండ్ల సైదులు,వెన్న మధుసూదన్ రెడ్డి,జూలకంటి నాగేందర్ రెడ్డి,కుర్రి నాగయ్య,కుర్రి శేఖర్,పోతురాజు సాగర్,జిన్న ప్రభాకర్ రెడ్డి,వల్ల పట్ల నాగయ్య,వల్లపట్ల ఉపేందర్,ఇరగదిండ్ల యాదగిరి తదితర పాల్గొన్నారు

# పాత పాల్వంచలోని చింతలచెర్వు నుండి
# యాసంగి పంటకు నీరు విడుదల చేయాలి

## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,
## డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక: పాల్వంచ : పాత పాల్వంచలోని చింతలచెర్వు క్రింద పంటలు పండిస్తున్న ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు నీరు విడుదల చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధికారులను కోరారు. మంగళవారం చింతలచెర్వు కట్ట వద్ద జరిగిన ఆయకట్టు రైతుల సమావేశంలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల ఇరిగేషన్ ఈఈ అర్జున్ తో ఫోన్లో మాట్లాడారు. యాసంగి పంటకు నీటిని విడుదల చేయాలనీ కోరారు. స్పందించిన ఇరిగేషన్ ఈఈ అర్జున్ పంటకు నీరివ్వ డానికిఎలాంటి అభ్యంతరం లేదని, రైతులు యాసంగి పంటను వేసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల కు, అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కాల్వ ప్రకాశరావు, వనమా సత్యనారాయణ, ధర్మరాజుల వెంకటేశ్వర్లు, లోగాని సురేష్, బొడ్డు రాములు, యాదయ్య, నర్సింహారావు, పిడుగు వెంకన్న, వెంకట్రావు, దామెర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలు 2024
## ..క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తేవడమే ప్రభుత్వ లక్ష్యం

### ..ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10,తెలంగాణ పత్రిక.. శంషాబాద్ మండల స్థాయి క్రీడల పోటీలను మంగళవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలు 2024 గ్రామస్థాయి లో మున్సిపల్ పరిధిలో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయి లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇన్ఫాంట్ జీసస్ పాఠశాలలో ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి యువ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తేవడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మంగళవారం నాడు అథ్లెటిక్స్ కబడ్డీ,కోకో, వాలీబాల్,యోగ, ఫుట్బాల్ క్రీడల అంశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామ స్థాయిలలో, మున్సిపల్ పరిధిలో నిర్వహించిన గ్రామస్థాయి పోటీల విజేతలుగా నిలిచిన క్రీడాకారులు మండల స్థాయి పోటీలలో పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన క్రీడాకారులను నేడు ముగింపు కార్యక్రమం లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా బహుమతులు అందజేయ్యబడతాయి అని శంషాబాద్ మండల అభివృద్ధి అధికారి జీ.మున్నీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్, మండల వైస్ ఎంపీపీ నీలా మోహన్, స్థానిక కౌన్సిలర్ జహంగీర్ ఖాన్, గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్, స్థానిక ఎంపీడీవో అధికారిని జి మున్ని , స్థానిక మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, స్థానిక మండల తహసిల్దార్ రవీందర్ దత్, శంషాబాద్ మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి ,పుష్పలత,తిరుపతయ్య,రామకృష్ణ,యాదయ్య పాల్గొన్నారు.

# సింగరేణి విద్యాసంస్థల్లోని విద్యార్థులకు పుస్తకాలను బహుకరించిన.
# సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 10 తెలంగాణ పత్రిక :కొత్తగూడెం : సింగరేణి విద్యసంస్థల్లోని విద్యార్థులకు పుస్తకాలను బహుకరించిన సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ ఇతరులు కూడా తమ వద్ద ఉన్న పుస్తకాలను బహుకరించాలని పిలుపు. సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ అనేక పుస్తకాలను సింగరేణి విద్య సంస్థల లైబ్రరీలకు, పేద విద్యార్థులకు బహుకరించారు. తన వద్ద గల పుస్తకాలను ఎస్ఎస్సి వరకు ఒక కేటగిరీగా విభజించి అనేక ఒలంపియాడ్ పుస్తకాలు, అట్లాసు, నిఘంటువులు, తెలుగు పుస్తకాలను సింగరేణి హై స్కూల్ హెడ్మాస్టర్ ఏ. సాయి సుజాత, మాథ్స్ మరియు ఒలంపియాడ్ సమన్వయకర్త డి.పుల్ సింగ్, తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి ఎస్. ప్రసన్న గార్లకు పాఠశాల లైబ్రరీ నిమిత్తం అందజేశారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, తెలుగు, కంప్యూటర్ సైన్స్, వాణిజ్యం వ్యాపార నిర్వహణ, వత్తి నిర్వహణ పుస్తకాలను సింగరేణి మహిళా డిగ్ర కళాశాల ప్రధాన అధ్యాపకురాలు డాక్టర్ చింత. శారద, డాక్టర్ ఏ. దేవకి, డాక్టర్ జి. శైలజ కు అందజేశారు. జేఈఈ(JEE) మెయిన్స్ అడ్వాన్స్ కు సంబంధించిన అనేక పుస్తకాలు బిట్ సాట్ (BITSAT) పుస్తకాలు, చరిత్ర, తెలుగు, ఆత్మవిశ్వాసం కు సంబంధించిన మరియు అర్థశాస్త్రం పుస్తకాలను సింగరేణి బాలికల జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకురాలు జే. శ్రీలత, శ్రీమతి వి. రమాదేవి, కెమిస్ట్రీ లెక్చరర్, శ్రీమతి టీ. శ్రవణి, ఫిజిక్స్ లెక్చరర్ గార్లకు అందజేశారు. సింగరేణిలోని అధికారులు, కార్మికులు తమ వద్ద ఉన్నపుస్తకాలను సింగరేణి విద్యాసం స్థలలో చదువుతున్న పేద విద్యార్థులకు బహుకరించి ఆదర్శంగా నిలవా లని పిలుపునిచ్చారు. కార్యదర్శి శ్రీనివాస్ ఉదారతను సింగరేణి విద్యాసంస్థల బోధన సిబ్బంది కొనియాడారు.

# విద్యా, వైద్య అవకాశాలు సమానంగా
# లభించకపోవడం మానవ హక్కుల ఉల్లంఘనే

## - మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పనిచేయాలి-- సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ రాజలింగు మోతే



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):-విద్యా, వైద్య అవకాశాలు అందరికీ సమానంగా లభించకపోవడం కూడా మానవ హక్కుల ఉల్లంఘనే అని, ప్రజల హక్కుల పరిరక్షణకు మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ రాజలింగు మోతే అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని రామకృష్ణపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యంత అవసరమని, కానీ భారతదేశంలో శతాబ్దాలుగా కులం ఆధారంగా మనుషులపై వివక్ష కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికి కూడా జైల్లో కూడా కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఇటీవల ఈ విషయాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. ఖైదీల చేతనే మరుగుదొడ్లు కడిగించడం, ట్యాంకులు శుభ్రం చేయించడం వంటి పనులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు.
దీన్ని బట్టి భారతదేశంలో కులం పేరుతో మానవహక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. స్త్రీలు,బాలి కలు, వృద్ధులపై హింస పెరుగుతున్నాయని తెలిపారు. విద్యా, వైద్య అవకాశాలు అందరికీ సమానంగా లభించక, దేశ సంపద కొందరి చేతుల్లోనే ఉండడం కూడా మానవ హక్కుల ఉల్లంఘనే అని అన్నారు. ప్రభుత్వాలు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ప్రజాస్వామిక వాతా వరణాన్ని ప్రోత్సహించాలని అన్నారు. అప్పుడే హక్కులు కాపాడబడి ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులు అడెపు సురేందర్, కాగితపు సునీల్, నడిపెల్లి సునీల్ రావు, హనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమారం మండల స్థాయి
# సీ.యం కప్ 2024 పోటీలు ప్రారంభం



మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) భీమారం హై స్కూల్ లో సీఎం కప్ 2024 మండల స్థాయి పోటీలను ఎమ్.ఆర్.ఒ రవికిరణ్, ఎమ్.ఈ.ఒ మధుసుదన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గుండోజీ వెంకటరమణ, జవ్వాజి అశోక్ లు ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకోని, అనంతరం మాట్లాడుతూ క్రీడల వలన మనిషికి ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపి, బాలికల క్రీడలను ప్రారంభించారు. బుధవారం బాలుర క్రీడా పోటీలు జరుగునున్నాయని తెలిపారు. క్రీడాకారులు భీమారం, కమ్మరిపేట, దేశాయిపేట, వెంకట్రావుపేట, రాగోజిపేట్, ఒడ్యాడ్, గోవిందారం, మోత్కరావుపేట, పసునూర్, రాజలింగంపేట్ గ్రామాల నుండి పాల్గొన్నారు. విజేతలుగా ఖోఖో విన్నర్ గోవిందారం-రన్నర్ భీమారం, కబడ్డీ విన్నర్ వెంకట్రావుపేట - రన్నర్ గోవిందారం, వాలీబాల్ విన్నర్ వెంకట్రావుపేట-రన్నర్ భీమారం,100 మీటర్ల పరుగు పందెం విన్నర్ సి.హెస్ నాగమణి (గోవిందారం) - రన్నర్ పి.రచన (భీమారం), 200 మీటర్ల పరుగు పందెం విన్నర్ జే.హన్సిక (రాగోజీపేట) - రన్నర్ టి.అక్షిత (కమ్మరిపేట), 400 మీటర్ల పరుగు పందెం విన్నర్ యం.అరుణ (పసుమార్) - రన్నర్ హన్సిక (కమ్మరిపేట), 800 మీటర్ల పరుగు పందెం విన్నర్ సి.హెస్ రుచిత (గోవిందారం) - రన్నర్ జే.హన్నిక (రాగోజీపేట్). ఈ కార్యకమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పెసరి తిరుమలేశ్, కండ్లపల్లి కిషోర్, ముత్యాల ప్రశాంత్, శ్రీజా పోటీలు నిర్వహించారు.

# 15,16 తేదీలలో గ్రూప్-2 పరీక్షలు

- గ్రూప్-2 పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి
- పరీక్షాకేంద్రాల పరిధిలో 144వ సెక్షన్
- జిల్లాలో 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు -అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 10: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్- 2 పరీక్ష లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్ లో గ్రూప్-2 పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత శాఖల అధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించారు. నల్గొండ జిల్లాలో గ్రూప్-2 పరీక్షలకు 29118 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఇందుకుగాను నల్గొండ లో 59, మిర్యాలగూడ పట్టణంలో 28, మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ నుండి 21,777 మంది అభ్యర్థులు, మిర్యాలగూడ నుండి 7941 మంది మొత్తం 29118 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు. గ్రూప్ -2 పరీక్షలను జిల్లాలో సవ్యంగా నిర్వహించేందుకుగాను 3 రీజనల్ కో-ఆర్డినేటర్లను, 99 మంది డిపార్ట్మెంటల్ అధికారులను, 31 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను, 17 మంది జాయింట్ రూట్ ఆఫీసర్లను, 244 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించినట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా తగినంత బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులతో కోరారు.ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన తనిఖీ ఏర్పాట్లు చేయాలని, అభ్యర్థులు ఎవరు పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుండా మహిళ,పురుష అభ్యర్థులకు వేరు వేరుగా తనిఖీలు నిర్వహించాలని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్లకు చెప్పారు. పరీక్ష నిర్వహిస్తున్న 15 ,16 తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ట్రాన్స్కో అధికారులను, తగినన్ని బస్సులు పెంచాలని ఆర్టీసీ అధికారులను, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైనంత మెడికల్ సిబ్బందితోపాటు, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల పరిధిలో పరిశుభ్రత ఉండేలా చూసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నియమించబడిన ఆర్సివోలు పరీక్ష కేంద్రాలలో అవస రమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. గ్రూప్- 2 పరీక్షలు నిర్వహిస్తున్న అన్ని ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 15, 16న స్థానిక సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు పరీక్షాకేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ విధించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పరీక్షలు నిర్వహించే సమయంలో చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆయన అన్నారు. గ్రూప్-2పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్ లలో నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గ్రూప్ -2 పరీక్షలు రాసే అభ్యర్థులకు ఈ క్రింది సూచనలు చేశారు. అభ్యర్థులకు సూచనలు:అభ్యర్థులు హాల్ టికెట్లను ఈ నెల 9 వ తేదీ నుండి డౌన్ లోడ్ చేసుకోవటానికి వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం పరీక్షకు 08:30 గంటల నుండి, మధ్యాహ్నం పరీక్షకు 1.30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు . ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుందని, గేట్లు మూసివేసిన తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించడం జరుగదని తెలిపారు. అభ్యర్థులు నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు, ఫోటో అతికించిన హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డ్ని మాత్రమే పరీక్ష హాల్లోకి తీసుకు రావాలని అన్నారు అభ్యర్థి ఫోటోగ్రాఫ్, సంతకం ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్నప్పుడు మాత్రమే హాల్ టిక్కెట్ చెల్లుబాటు అవుతుందని, దీన్ని నిర్ధారించుకోవడానికి లేజర్ ప్రింటర్, ప్రాధాన్యంగా



కలర్ ప్రింటర్తో ఎ ఫోర్ సైజు కాగితంపై ముద్రించిన హాల్ టికెట్ని తీసుకు రావాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ముద్రించిన హాల్టికెట్లోని నిర్దేశిత స్థలంలోఇటీవలి పాస్పోర్టు సైజు ఫోటోను గమ్తో అతికించాలని, లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని తెలిపారు.డౌన్లోడ్ చేసిన హాల్ టిక్కెట్లో అస్పష్టమైన/తగు విధంగా లేని ఫోటో గ్రాఫ్ ఉంటే, అభ్యర్థి మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను సక్రమంగా అండర్ టేకింగ్తో పాటు (www.tspsc.gov) వెబ్సైట్లో అందుబాటులో ఉన్న ఫార్మాట్తో పాటుగా చివరిగా విద్యను అభ్యసించిన సంస్థ గెజిటెడ్ అధికారి/ప్రిన్సిపాల్ చేత ధృవీకరించి తీసుకురావాలని, పరీక్ష హాల్లోని ఇన్విజిలేటర్కు అప్పగించాలని లేనట్లయితే పరీక్ష హాల్ లోకి అనుమతించడం జరగదని తెలిపారు.అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలని తెలిపారు.అభ్యర్థులు కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, వాలెట్, హ్యాండ్బ్యాగ్లు, పౌచ్లు, రైటింగ్ ప్యాడ్లు, నోట్స్, చార్ట్లు, లూజ్ షీట్లు, ఆభరణాలు ,ఏదైనా ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు లేదా రికార్డింగ్ సాధనాలు పరీక్ష కేంద్రం లోకి తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.అభ్యర్థి చెప్పులు ధరించాలని,బూట్లు ధరించ రాదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లాక్ రూమ్/స్టోరేజీ సౌకర్యాన్ని కల్పించదని చెప్పారు.అభ్యర్థి ఆన్లైన్ అప్లికేషన్లో స్క్రైబ్ / కాంపెన్సేటరీ సమయం క్లెయిమ్ చేసిన పిడబ్ల్యుడి అభ్యర్థులకు, వారు స్క్రైబ్ లేదా పరిహార సమయానికి అర్హులని వారి హాల్ టిక్కెట్పై ముద్రించడం జరిగిందని, వారు తప్పనిసరిగా సదరమ్ సర్టిఫికేట్/అప్రెండెక్స్ 3 ని చీఫ్ సూపరింటెండెంట్కు చూపించాలని తెలిపారు.స్క్రైబ్ లేదా పరిహార సమయాన్ని క్లెయిమ్ చేయడానికి పరీక్ష రోజున హాల్ టికెట్ స్క్రైబ్ అనుమతించబడిన అభ్యర్థులకు మాత్రమే %u+ూజ% ద్వారా స్క్రైబ్ నియమించడం జరుగుతుందని తెలిపారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్ ,నల్గొండ, మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు,డి.ఎస్.పిలు, మున్సిపల్ కమిషనర్లు,ఇతర అధికారులు హాజరయ్యారు.

## పరీక్షలను పండుగలా చూడండి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10(తెలంగాణ పత్రిక ):పండుగ వస్తే ఎంత ఆనందంగా ఉంటామో పరీక్షలను సైతం అదే పండుగలా చదివి పరీక్షల్లో రాణించాలని కవి,రచయిత,గాయకుడు ,భవిష్య విద్యాసంస్థల అకాడమిక్ డీన్ కొంపల్లి దశరథ అన్నారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పబ్లిక్ స్కూల్ నందు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు అంటే భయపడొద్దని భయపడితే చదివింది మర్చిపోతారని తెలి పారు. ఇష్టంగా చదివి పరీక్షలు రాసేటప్పుడు ప్రశాంతమైన మనసుతో ఉండాలని పండుగ సమయాల్లో ఏ విధంగా ఉత్సాహంగా ఉంటామో పరీక్షల సమయంలో అదే విధంగా ఉంటే ఎప్పుడో చదివిన విషయాలు సైతం గుర్తుకు వస్తాయన్నారు. కావున పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పబ్లి క్ స్కూల్ శేష గాని నరేష్, నామాల గురుమూర్తి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నిజాయితీకి సన్మానం - పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-10 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 4న చందపల్లి కి చెందిన గజరంగి పోశెట్టి తన భార్య పిల్లలతో బైక్ పై చంధపల్లి నుండి బందంపల్లి కి వెళ్తుండగా బైక్ పై నుండి వారి హ్యాండ్ బ్యాగ్ ఎక్కోడో పడిపోయినదని, అట్టి బ్యాగులో అందాదా తులం బరువు గల జత చెవి కమ్మలు, జత మాటీలు ఉన్నాయని పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు కు ఫిర్యాదు చేయగా, పెద్దపల్లి పట్టణంలోని సీసీ-కెమెరాల ద్వారా పెద్దపల్లి బస్ స్టాండ్ సిగ్నల్ పాయింట్ నుండి బంధంపల్లి ఫ్లై ఓవర్ మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయినట్లుగా గుర్తించి అట్టి ఏరియా లో విచారిస్తుండగా, శాంతి నగర్ పెట్రోల్ బంక్ దగ్గర్లో పంక్చర్ షాప్ నడుపుకునే ఎండీ. అఫ్జల్ మోమిన్ పుర అను అతను స్వయంగా పోలీస్ లను సంప్రదించి, తనకు హ్యాండ్ బ్యాగ్ దొరికిందని పోలీస్ లకు ఇవ్వగా,పెద్దపల్లి ఏసీపీ సమక్షంలో అట్టి బ్యాగ్ లో గల జత చెవి కమ్మలు, జత మాటీలను వారికి అందుచేయడం జరిగింది. నిజాయితీని చాటుకున్న ఎండీ.అఫ్జల్ ను ఏసీపీ జీ. కృష్ణ సన్మానించారు.

## జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా జాదవ్ మాధవ్




మద్దూరు, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి, అనునిత్యం గ్రామ పరిశుభ్రత కొరకు పాటుపడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన మద్దూరు మండలం రేబర్తి పంచాయతీ కార్యదర్శి జాదవ్ మాధవ్ సిద్ధిపేట జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవిలు కార్యదర్శికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి జాదవ్ మాదవ్ ను పలువురు అభినందించారు.

## దుబ్బాకలో నిర్వహించబోయే సీఎం కప్ క్రీడా పోటీలు

దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్10(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సీఎం కప్ 2024ను మండలంలో పకడ్బందీగా లోటు లేకుండా నిర్వహించాలని దుబ్బాక మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ అన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో బుధవారం నిర్వహించే క్రీడా పోటీల పనులను ప్రిన్సిపాల్ బుచ్చిబాబుతో కలిసి పరిశీలించి, క్రీడల నిర్వహణ గూర్చి వ్యాయామ ఉపాధ్యాయులకు సూచనలు దిశా నిర్దేశం చేశారు.



## ఆశ వర్కర్ల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కరించాలి

### - లేకుంటే పోరాటం మరింత ఉధృతం- ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్.

దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్10(తెలంగాణ పత్రిక):ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా ప్రభుత్వాన్ని కోరినా పరిష్కరించకపోగా నిరసన వ్యక్తం చేసినందుకు మహిళలను చూడకుండా దాడి చేయడం దారుణమన్నారు.మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికిపిలుపునివ్వడంతో ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయపోల్, దౌల్తాబాద్ మండలాల ఆశా వర్కర్లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 ఏండ్ల నుంచి ఆశా వర్కర్లుగా పని చేస్తున్న కనీస వేతనం లేదన్నారు.సర్వేల పేరుతో అనేక రకాలుగా పనులు చేయిస్తున్నారు.గత రెండేళ్ల నుంచి లెప్రసీ, పల్స్, పోలియో సర్వేల డబ్బులుచెల్లించకుండా మళ్లీ సర్వే చేయమనడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఎన్నో హామీలను ఇచ్చిందని అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన హామీల ఊసే ఎత్తడం లేదన్నారు.ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని, ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని,ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశాలలో



ఆశా వర్కర్ల వేతనాలపై చర్చించి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఆశ వర్కర్లు యాదమ్మ,రజిత,భాగ్యలక్ష్మి,కవిత, జ్యోతి,బాలమణి, కౌసల్య, సుకన్య, రజిత లావణ్య,సుల్తాన, షాహిదా బేగం, కనక లక్ష్మి, రేణుక,కనకలక్ష్మి, లక్ష్మి, మంజుల,సౌజన్య, లక్ష్మీ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలపాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక): గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలపాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించి.. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని 491 గ్రామ పంచాయతీలలోని వార్డులలో 4350 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తూ పోలింగ్ కేంద్రాల జాబితాను గ్రామ పంచాయతీలలో ప్రధర్శించడం జరిగిందని అన్నారు. నేడు జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లుగానే ఈ నెల 12 వతేదీన గురువారం మండల కేంద్రాలలో ఎంపిడిఓలు మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తారని ఓటర్ల సౌకర్యం కోసం గ్రామపంచాయతీ వార్డులలో




ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేస్తే అవుసరమైన మార్పులు, చేర్పులు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, జెడ్పి సిఇఓ రమేష్, డిఎల్పిఓ మల్లికార్జున్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ ఇమాముద్దీన్, గియాశుద్దీన్, బిఆర్ఎస్ మోహన్ లాల్, బీజేపీ విభీషన్ రెడ్డి, బిఎస్పీ వెంకట్, తిరుపతి, రాజు, ఏఐఎంఐఎం ఎండి మునీర్, సిపీఐ రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ సతీష్ కుమార్, పున్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

వేములవాడ డిసెంబర్ 10 తెలంగాణ దినపత్రిక: అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీలిఏకగ్రీవ తీర్మానం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు మంగళవారం సమావేశం నిర్వహించారు. వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కొరకు రూపొందించిన డిజైన్ను మార్చాలని, అంబేద్కర్ విగ్రహ అభివృద్ధికి పై ఉన్న వివిధ అభిప్రాయాలను తొలగించాలని అఖిలపక్షం ఏకగ్రీవంగా తీర్మానించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అంబేద్కర్ విగ్రహ చౌరస్తా సుందరీ కరణ డిజైన్ కొరకు ప్రజా సంఘాల అభిప్రాయాన్ని వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సేకరించాలని వారు కోరుకున్నారు, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని 1995లో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతులమీదుగా ఆవిష్కరించబడిన విగ్రహాన్ని గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమని, ఇప్పుడు చేస్తున్న అంబేద్కర్ గార్డెన్ సెంటర్ పాయింట్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిలపక్ష సమావేశంలో ఒక నిర్ణయాన్ని



తీసుకున్నట్టు వారు తెలిపారు.మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్,సిరిగిరిరామచందు, గోలి మహేష్,దుమ్మ ఆనంద్, సంటి అంజి బాబు, గుండా థామస్, మూలే కిషోర్, బొడ్డు రాములు, జక్కల యాదగిరి, జింక శ్రీధర్, సిరిగిరి శ్రీకాంత్, పిట్టల సతీష్, లింగంపల్లి కిరణ్, గుడిసె మనోజ్ కుమార్, వంకయాల మహేశ్వర్, తాళ్లపల్లి నాగరాజ్, బొజ్జ చంద్రమోహన్, చర్ల రమేష్, చర్ల బాలు, ఆర్ ఎం వేణుగోపాల్, గుడిసె అరుణ్, కొల్లురి అమర్, జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బర్డే సెలెబ్రేషన్స్ లో పాల్గొన్న ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం అలిరాజీపేటలో ఎస్విపి రాస్ ఉమెన్స్ కన్వెన్షన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన రాస్ వికాస చిల్డ్రన్స్ బర్డే సెలబ్రేషన్స్ లో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 10, (తెలంగాణ పత్రిక):గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కొత్త నిర్మల వారి కుటుంబసభ్యులను గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. వారి వెంట టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నాయకులు గోలి సంతోష్, అత్తెల్లి రవి తదితరులున్నారు.

## మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలంలోనిఅమీనపురం గ్రామంలో యువకుడు మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది, ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాలు అమీనాపురం గ్రామానికి చెందిన మహేశ్వరం కాళిదాసు తన తల్లి అయిన విజయలక్ష్మి నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోగా, అప్పటి నుండి కాళిదాసు మనోవేదనకు గురై నిన్న రాత్రి అతని ఇంటిలో ఉరి వేసుకుని చనిపోయినట్టు మృతుని తండ్రి మహేశ్వరం వేణుమాధవ్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు.కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

## - కమిషన్ల కోసం ఏలాంటి కక్కుర్తి పనులు చేయదు - రైతుల కోసం పని చేయాలి



నర్సంపేట డిసెంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మంగళవారం నల్లబెల్లి మండలంలోని నారక పేట నల్లబెల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లో సౌకర్యాలపై అసహనం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం క్లీనింగ్ మిషన్ ఎందుకు వాడడం లేదని కనీసం దానికి కరెంటు కనెక్షన్ కూడా ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్ నిర్వాహకులు ఎంతమంది ఉన్నారని ప్రశ్నించగా ఒకరితోనే నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు. ఒకరితో ఎలా సాధ్యమవుతుందని కమిషన్ల కోసం ఇలాంటి కక్కుర్తి పనులు చేయకూడదని ఆమె మందలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు మంచినీరు కరెంటు టార్పాలిన్ పరదాలు లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటర్ నిర్వహణ సరిగా లేదని ఏపీఎం సునీత పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికైనా రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు. సెంటర్ నిర్వహణ ఒకరితో సాధ్యం కాదని అన్నారు. ఐకెపి ఐకెపి వాళ్లకి సాధ్యం కాకపోతే వేరే వాళ్లతో సెంటర్ మూసివేసి వేరే సెంటర్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ%% ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకోవాలని అన్నారు. ప్రభుత్వం అందించే రూ.500 బోనస్ డబ్బులు తప్పకుండా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఈ విషయంలో ఎవరి మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఏ పి డి రేణుక, డిపిఎం భవాని, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఏ ఈ ఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక):-ఈ నెల 15,16 తేదీల్లో జరిగే గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రోజు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో పోలీస్ నోడల్ అధికారులు,అన్ని శాఖల అధికారులతో గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15న రెండు పేపర్లు ఉంటాయని,ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని,రెండోవ రోజు 16న రెండు పేపర్లు ఉంటాయని,ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు మొదటి పేపర్ ఉంటుందని మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించడం జరుగుతుందని మొత్తంగా రెండూ రోజుల పాటు నాలుగు పేపర్లు ఉంటుందని తెలిపారు.అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8.30 గంటల నుండి 9:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లో అనుమతిస్తారని,9.30 గంటల తర్వాత గేట్లు మూసి వేయబడుతాయని,ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలియజేస్తారు.పోలీస్ నోడల్ అధికారులు,చీఫ్ సూపరింటెంట్లు,డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు.ఈ గ్రూప్- 2 పరీక్షకు జిల్లాలో 90 పరీక్షా కేంద్రాల్లో 56883 మంది అభ్యర్థులు రాస్తున్నారని తెలిపారు.ఫ్లయింగ్ స్క్వాడ్స్,ఐడెంటిఫికేషన్ అధికారులు,శాఖాపరమైన అధికారులు,నోడల్ అధికారులు చేయాల్సిన పనులపై అదనపు కలెక్టర్ వివరించారు.పరీక్ష కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని,మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని,పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144,సెక్షన్ విధించి,రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు,పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని,టాయిలెట్స్,త్రాగునీరు,అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు.పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని,పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని టీజీ ఆర్టీసీ అధికారులకు సూచించారు.పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని,పోలీస్ నోడల్ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,నోడల్ అధికారులు,రీజినల్ కోఆర్డినేటర్లు,రూట్ ఆఫీసర్లు,ఇతర నోడల్ అధికారులు,డిపార్ట్మెంట్ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో సమావేశ మందిరంలో జరిగిన బ్యాంకర్స్ మీటింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 10 (తెలంగాణ పత్రిక) :హనుమకొండ జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశము కలెక్టరేట్ సమావేశ మందిరములో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. హనుమకొండ జిల్లా 33 బ్యాంకులు 169 శాఖల ద్వారా 2024 - 25 సంవత్సరమునకు నిర్దేశించుకున్న వార్షిక రుణ ప్రణాళిక రూ.7413 .22 కోట్లకు గాను రెండవ త్రైమాసికానికి రూ.3773 .14 కోట్లు రుణ మంజూరు జరిగినది. ప్రాధాన్యత రంగములో వ్యవసాయ రంగమునకు రూ.2305 .71 కోట్లు, పరిశ్రమల రంగానికి రూ.1400 .70 కోట్లు, విద్యారుణాలు రూ.16 .03 కోట్లు, గృహ నిర్మాణ రంగమునకు రూ.22 .00 కోట్లు మరియు ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ. 87 .58 కోట్లు రుణ మంజూరీ జరిగినది.

ఇతర రంగములకు రూ.5081.27 కోట్లు మంజూరు జరిగినది. ఖాతాదారునకు చేరువ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థిక కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన కల్పించటం జరి గినది. జీవన జ్యోతి భీమా యోజన కింద 110439 సురక్ష భీమా యోజన ద్వారా 331587 ఖాతాదారులకు బీమా సౌకర్యము కల్పించ టం జరిగినది. అటల్ పెన్షన్ యోజన ద్వారా సుమారు 54523 మంది ఖాతాదారులకు పెన్షన్ సౌకర్యము కల్పించటం జరిగినది. అదిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని బ్యాంకులు పంట రుణాలు ఇవ్వటం లో వెనుకబడి ఉన్నారనివారు ఈసంవత్సరంలో లక్ష్యాలను పూర్తి చేయాలనీ అన్నారు. అగ్రి ఇన్ఫ్రా ఫండ్, పి ఎం ఎఫ్ ఎం ఈ , ఏ ఐ ఎఫ్, పాడువు సంఘాలకు సోలార్ యూనిట్స్ కొరకు రుణాలు విరివిగా ఇవ్వాలని సూచి చారు. పరిశ్రమలకు రుణాలని మంజూరు చేయని బ్యాంకులను మందలించారు. పి ఎం ఈ జి పి , స్టాండ్ అప్ ఇండియా, తదితర పథకాల మంజూరులో బ్యాంకులు అలసత్వం వహించరాద న్నారు. సమావేశములో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ ఏ.జి.ఎం చంద్రశేఖర్, ఆర్.బి.ఐ అధికారి పల్లవి , డి.ఆర్.డి.ఓ. అధికారి శ్రీను , ఏపీజీవీ ఆర్ .ఎం. చైతన్య బ్యాంకు అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి వై. శ్రీనివాస్



ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, డిసెంబర్ 10: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి వై శ్రీనివాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చూడాలని అధ్యాపకులను ఆదేశించారు. వార్షిక పరీక్షల సమీపిస్తుం డడంతో సైన్స్ విద్యార్థులకు ప్రయోగాలు చేయించాలని అన్నారు. ఇంటర్మీడి యట్ బోర్డ్ సూచించిన విధంగా యాక్షన్ ప్లాన్ ప్రకారం విద్యార్థులకు తరగతులు, స్లిప్ టెస్టులు, రోజువారి హోంవర్క్ ఇవ్వాలని అధ్యాపకులను ఆదేశించడం జరిగింది. విద్యార్థులు చక్కగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ వాసరవేణి పరశురాములు ,క్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చేరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటివిష్ణు ప్రసాద్, ప్రవళిక, గౌతమి, గీత ,సాగర్ తదితరులు పాల్గొన్నారు

# శాంతియుతంగా 5వ రోజు టీ కప్పులతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 10) : తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొత్త కలెక్టరేట్ ధర్నా చౌక్ నందు సీఎం రేవంత్ రెడ్డి గత సంవత్సరం హనుమకొండ లో నిరాహార దీక్ష చేసినప్పుడు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని శాంతియుతంగా ఐదోవ రోజు టీ కప్పులతో మంగళవారం రిలేదీక్షను చేపట్టారు . తమను పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్షా ఉద్యోగుల రెగ్యులర్ %% తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు . రీ ఎంగేజ్ విధానం తొలగించాలి , ప్రభుత్వ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలి , పి టి ఐ ల లకు మిగతా ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల వలే 12 నెలల వేతనం ఇవ్వాలి , జీవిత భీమా, ఆరోగ్య భీమా రూ? 10 లక్షలు , పదవీ విరమణ బెనిఫిట్స్ క్రింద 10 లక్షలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో కేజీబీవీ విజయలక్ష్మి , ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ కే.అనిల్ కుమార్ , సి ఆర్ పి లచ్చిరాం కృష్ణ ప్రసాద్ , మెసెంజర్ ఎస్ కే ఇస్మాయిల్ మరియు డిస్ట్రిక్ట్ లెవెల్ - ఏ పీ ఓ ఎస్ టెక్నికల్ పర్సన్ , కంప్యూటర్ ఆపరేటర్స్ , మెసెంజర్స్ , మండల్ లెవెల్ - ఎం ఐ ఎస్ కో - ఆర్డినేటర్ , కంప్యూటర్ ఆపరేటర్ , మెసెంజర్ , స్కూల్ లెవెల్ - సి ఆర్ పి ఎస్ , పి టి ఐ ఎస్ , ఎల్ ఈ ఆర్ పి లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . సంఘీభావంగా టీఎస్ టీటీఎఫ్ , టీఎస్ యుటిఎఫ్ , ఏఐఎస్ఎఫ్ , సిఐటియు టీచర్స్ , విద్యార్థి సంఘాలు మద్దతుగా సంఘీభావం తెలిపారు

# గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 10:- గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధి కారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలో 24 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 8080 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి నియమించిన ఇన్విజిలేటర్లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు శిక్షణలు అందించాలని సూచించారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు ఏర్పాట్లను చేసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు డిసెంబర్ 15 (ఆదివారం) ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30 వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, అలాగే 16న (సోమవారం) ఉదయం 10.00 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్లు, త్రాగునీరు, తదితర మౌలిక వసతులు కల్పించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం ఆయా రూట్లలో అవసరమైన బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పరీక్షలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఆర్డీఓ రత్నాకళ్యాణి, పబ్లిక్ సర్వీస్ రీజనల్ కోఆర్డినేటర్ పీజీ రెడ్డి, విద్యాశాఖ అధికారి పి. రామారావు, ఆర్అండ్బీ పరశురాం, మున్సిపల్ కమిషనర్ ఖమరోద్దిన్ అహ్మద్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్మోహన్, నిర్మల్ పట్టణ, గ్రామీణ తహసిల్దార్లు రాజు, సంతోష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే.!

- ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్
- కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్10 (తెలంగాణ పత్రిక): రాజీ మార్గం మే రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ తెలిపారు. సిద్దిపేటలో డిసెంబర్ 14న జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మంగ ళవారం సీపీ తెలిపారు. రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌం డబుల్ కేసులు, సివిల్ భూ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

### అపోహలు-అసత్య ప్రచారాలను నమ్మవద్దు-నిర్మల్ పోలీస్ మీ పోలీస్

# సంఘ విద్రోహశక్తుల పనే అని గుర్తించాం..

## -జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 10:- సమస్య పరిష్కారం కోసం జిల్లా నలుమూలల ఏ చోట ఉన్న నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే భాగంగా ఎప్పటికప్పుడు వెన్నంటే ఉంటూ ప్రజలను సొంత కుటుంబం లాగా చూసుకుంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరి ష్కరించే దిశగా అడుగులు వేస్తున్న పోలీసు వ్యవస్థపై గత రెండు రోజుల నుంచి సామాజిక ఇతరత్రా మాధ్యమాలలో ప్రచారమవుతున్నట్లు దిలావర్పూర్, గుండంపల్లి గ్రామాల రైతులపై తీవ్రమైన సెక్షన్ల రూపంలో కేసులు నమోదు చేశారని ప్రచారం చేస్తున్నారన్నారు. "కొత్తగా ఎలాంటి కేసులు పెట్టలేదన్నారు".ఆందోళనల నేపథ్యంలో చట్ట ప్రకారం అప్పుడు నమోదైన కేసులే ఉన్నాయి. వాటికి సంబంధించి అప్పుడే నోటీసులు ఇవ్వటం జరిగింది తప్పితే. తాజాగా ఆయా గ్రామస్తులపై ఎలాంటి కేసులను నమోదు చేయలేదన్నారు. అప్పుడు కూడా ఎవరి మీద 307 వంటి తీవ్రమైన సెక్షన్ల కేసులు పెట్టలేదు. కానీ ఈమధ్య కొంతమంది పనిగట్టుకొని సెక్షన్ నెంబర్ తో పాటు ప్రజల్లో భయాందోళన కలిగించే లాగా పోలీస్ వ్యవస్థ పై నమ్మకం లేకుండా చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అలాంటి సెక్షన్ల ద్వారా ఇప్పటివరకు ఎవరిపై కేసు నమోదు కాలేదని ప్రజలు తప్పకుండా నమ్మి తీరాల్సిందేనని అన్నారు. కానీ కొందరు కావాలనే 307 సెక్షన్ తో కేసులు నమోదు చేశారని అందుకు రాసున్న రోజుల్లో ప్రజలు రైతులు మహిళలు ఇబ్బందులు పడతారని పనిగట్టుకుని మరి తమకి అనుకూలంగా ఉన్న మీడియా సంస్థల ద్వారా ప్రసారం చేసేలా చేస్తున్నారని తమకు ఇదివరకే సమాచారం అందింది అన్నారు. అలా ఆయా గ్రామస్తుల రైతులను భయాందోళనలకు గురి చేసేలా పుకార్లు సృష్టిస్తున్నారు. ప్రజలు ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దు. రైతులు, యువకులు మహిళలు ఎవరు కూడా ఈ అసత్య ప్రచారాలను నమ్మవద్దు, అధైర్య పడొద్దన్నారు. కొన్ని సంఘ విద్రోహ శక్తులు కావాలనే ప్రజల్లో అశాంతి నెలకొల్పటం కోసం అసత్య ప్రచారాలను పత్రికల్లో కానీ, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోందని వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# తెలంగాణ తల్లికి నిరసన పాలాభిషేకం



తుంగతుర్తి : (ప్రతినిధి (తెలంగాణ పత్రిక)డిసెంబర్10:బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు తుంగతుర్తి మండలం వెలుగుపల్లి లో బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియచేస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ నాలుగు కోట్లమంది ఉద్యమాల వెల్లువలో రూపుదిద్దుకొన్న తెలంగాణ తల్లిరూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు చేయడం హేయమైన చర్య అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు రాములు, యాకూబ్,మండల నాయకులు గుడిపాటి వీరయ్య, గ్రామ నాయకులు చిట్టాల మల్లయ్య, శ్రీహరి,తుప్పతుర తెంకన్న, సోమేశ్, పరమేష్,లింగయ్య,తదితరులు పాల్గొని నిరసన తెలియచేసారు.